

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-10-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 246, పేజీలు : 12 వెల : 6.50


అమెరికా చరిత్రలో తొలిసారి స్పీకర్‌కు ఉద్వాసన 9లో

సిక్కింలో మెరుపు వరదలు: 23 మంది సైనికులు గల్లంతు

# పరిశ్రమలకు మరింత ప్రోత్సాహం




## ఆహారశుద్ధి, ఇథనాల్ తయారీ పరిశ్రమల పనులను వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం జగన్

### 6,705 మందికి ప్రత్యక్షంగా ఉపాధి, 9 0,700 మంది రైతులకు లబ్ధి

### ఆహారశుద్ధి, పరిశ్రమల రంగంలో మొత్తం 13 ప్రాజెక్ట్‌ల ద్వారా దాదాపు రూ.2,851 కోట్ల పెట్టుబడి

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అన్ని ప్రాధాన్యతారంగాలతో పాటుగా పరిశ్రమల ఏర్పాటుకు అండగా నిలబడతామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. పరిశ్రమల్లో ఉపాధి అవకాశాల్లో 75శాతం స్దానికులకే ఇవ్వాలనే లక్ష్యానికి కట్టుబడి ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికరంగాభివృద్ధిలో బుధవారం మరో కీలక అడుగు పడింది.ఏపీలో ఆహారశుద్ధి, ఇథనాల్ తయారీ పరిశ్రమలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన మజిలీ కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు.ఆహారశుద్ధి,పరిశ్రమల రంగంలో మొత్తం 13ప్రాజెక్ట్‌ల ద్వారా దాదాపు రూ.2,851 కోట్లు పెట్టుబడులు రానున్నాయి. పరిశ్రమల ఏర్పాటుతో 6,705 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కలుగనుంది.90,700మంది రైతులు లబ్ది పొందనున్నారు. మొత్తం 13 ప్రాజెక్టులను వర్చువల్‌గా సీఎం జగన్ ప్రారంభోత్స వం,శంకు స్దాపన చేసారు.ఇందులో 3 కంపెనీలు ప్రారం భించారు.9 ప్రాజెక్టులకు శంకుస్దాపన చేసారు.ఒక ప్రాజెక్టు ఎంవోయు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ ప్రాజెక్టుల ద్వారా 4,300మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది.అనంతపురం జిల్లా డి.హీరేహాళ్ళో రూ.544 కోట్లతో ఎకో స్టీల్ ఇం డియా, తిరుపతి నాయుడుపేటలో రూ.8000 కోట్లతో గ్రీన్లామ్ సౌత్ ప్రాజెక్ట్. బాపట్ల జిల్లా కొరిశపాడు వద్ద రూ..225 కోట్లుతో శ్రావణి బయో ఫ్యూయల్, శ్రీకాకుళం జిల్లా రణస్దలంలో రూ.200 కోట్లతో నాగార్జునా ఆగ్రో కెమికల్స్,తూర్పుగోదావరి జిల్లా ఖండవల్లి వద్ద రూ.150కోట్లుతో రవళిస్పి న్నర్స్, శ్రీసత్యసాయి జిల్లా గూడుపల్లి వద్ద రూ.125కోట్లుతో యునైటెడ్ ఇండస్ట్రీస్ ఆటో ప్లాస్టిక్, శ్రీసత్యసాయి జిల్లా మడకశిర వద్ద రూ. 250కోట్లుతో ఎవరెస్ స్టీల్ బిల్డింగ్ యూనిట్‌ల ఏర్పాటుకు సీఎం జగన్ కంప్యూటర్ బటన్ నొక్క డం ద్వారా పనులు ప్రారంభించారు.అనంతరం ఆయన కార్యాలయంలో రాష్ట్రంలో పారిశ్రామీ కరణ,పెట్టుబడులు,ఈ రోజు ప్రారంభించిన తాజా యూనిట్లుపై సమీక్షిస్తునే, ఆయా అంశాలపై వర్చువల్ వివిధ జిల్లాల మంత్రులు,ఇతర ప్రజాప్రతి నిధులు,జిల్లా కలెక్టర్లుకు దిశానిర్దేశం చేసారు.నూతన యూనిట్లు ఏర్పాటు చేసిన సంస్దల ప్రతినిధులు, స్దానికులు, ఆయా రంగాల నిపుణుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.పరిశ్రమల ఏర్పాటుకు విద్యుత్తు, స్దలసేకరణ తదితరాల విషయంలో పూర్తి సహకారం అందిస్తాం దన్నారు.ఆయా పరిశ్రమలకు నిర్దేశిత నిబంధనలను అనుసరించి రాయితీలు భారీగా ఇస్తున్నట్లు తెలిపారు.మన రాష్ట్రం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలకు జాతీయ,అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన సంస్దలు ప్రభావితమవుతున్నారు. ఆయా పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ఒప్పందాలు చేసుకుంటున్నాయన్నారు. జీడీఎస్‌డీపీలో రాష్ట్ర పారిశ్రామిక రంగం దాదాపు రూ.13లక్షల కోట్లు వాటా కలిగి వుందన్నారు.పారి శ్రామికరంగం వాటా 21శాతం నుంచి 23శాతానికి పెరిగింది. 2022 జనవరి-డిసెంబరు మధ్యకాలంలో రూ. 45,217కోట్లు పెట్టుబడులు వచ్చాయని అధికారులు ఈ సమావేశంలో సీఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు.2022-23లో రూ.1.6క్షల కోట్లు విలువైన ఉత్పత్తులు రాష్ట్రంనుంచి ఎగుమతి అయ్యాయని అధికారులు వివరించారు. 2021-22 లో ఎగుమతుల విలువ 1.43లక్షలు కోట్లుగాను, ముగిసిన ఆర్ధిక సంవత్సరంలో అది రూ.1.6లక్షలు కోట్లు పెరిగిందన్నారు.ఇది మంచి ప్రగతిని సూచిస్తోందన్నారు. ఏ.ఎంవోయులు అమలు ≫2



# రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

## క్వాంటమ్ డాట్‌లపై వినూత్న పరిశోధనలకు అత్యున్నత పురస్కారం

**స్టాక్‌హోం, అక్టోబరు 4:** వివిధ రంగాల్లో ఈ యేడాది నోబెల్ పురస్కారాలను ప్రకటిస్తున్న స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్స్ బుధవారం రసాయన శాస్త్రంలో నోబెల్ అవార్డును ప్రకటించింది. అయితే అధికారిక ప్రకటనకు ముందే వారు పేర్లు స్వీడన్ మీడియాలో రావడం కలకలం రేపింది. ఈ సంవత్సరం ముగ్గురు సైంటిస్టులను ఈ అవార్డు ≫2

## చంద్రబాబు అరెస్టుపై
# కేంద్రాన్ని కలుస్తాం

### జూ.ఎన్టీఆర్ స్పందించకపోయినా..ఐ డోంట్ కేర్

### తెలంగాణలో టిడిపి లేదన్న వారికి మేమేంటో చూపిస్తాం

### తెలంగాణ టిడిపి నేతలతో నందమూరి బాలకృష్ణ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్4:** తెలంగాణలో ఎన్నికలు వస్తున్నాయని కొందరు ఇప్పుడు తన తండ్రి ఎన్టీఆర్ జపం మొదలు పెట్టారని హిందూపురం టిడిపి ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యానించారు. బుధవారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో తెలంగాణ టిడిపి కార్యకర్తలతో బాలకృష్ణ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దగ్గరలో తెలంగాణలో ఎన్నికలు ఉన్నాయని, తెలంగాణ వాదంతో గతంలో ఒక ఎన్నిక జరిగింది. తెలంగాణ అభివృద్ధి చంద్రబాబు హయాంలో జరిగింది. బీసీలకు,ఎస్సీలకు తెలంగాణలో అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. ఎన్నికలు వస్తున్నాయనే బిఆర్‌ఎస్ నేతలు ఎన్టీఆర్ జపం మొదలు పెట్టారని, పటేల్,పట్వారీ వ్యవస్థను రద్దు చేసి బానిస సంకెళ్ల నుంచి ఎన్టీఆర్ విముక్తిని కల్పించారన్నారు. ఏపీ లాంటి పరిస్థితి తెలంగాణలోనూ ఉందన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుపై సినిమావాళ్లు స్పందించకపోవడాన్ని పట్టించుకోబోనని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ స్పందించకపోతే ఐ డోంట్ కేర్. రోజా లాంటి వారి స్పందనపై మౌనంగా ఉండటమే



మేలు అని, బురద మీద రాయి వేస్తే మన మీదే పడుతుందని బాలకృష్ణ వ్యాఖ్యానించారు. కేసులకు అరెస్టులకు భయపడమని, న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉందని, ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని పేర్కొన్నారు. ఐటీ ≫2

## చంద్రబాబు బెయిలు, కస్టడీ పిటిషన్లపై
# విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంటు స్కామ్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్..సీఐడీ కస్టడీ పిటిషన్లపై ఏసీబీ కోర్టులో బుధవారం విచారణ వాయిదా పడింది.ఈ కేసులో తనకు కొన్ని సందేహాలు ఉన్నందున విచారణను రేపటికి(ఈనెల5వ తేదికి) వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు.చంద్రబాబు తరపున సుప్రీం కోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే వాదనలు వినిపించారు.సీఐడీ తరపున ఏఏజీ పొన్నవేలు సుధాకర్‌రెడ్డి వాదనలు విన్పించారు.ఈ కేసులో నేరారోపణను ఎదుర్కొంటున్న చంద్రబాబు తరపు సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే వాదనలను వినిపించారు.చంద్రబాబుకు ఈ కేసుతో సంబంధం లేనందున ఆయనకు బెయిల్ మంజూరు చేయాలని దూబే వాదిం చారు.సీఐడీ సరైన ఆధారాలు లేకుండా. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా చంద్రబాబును అరెస్ట్ చేసిందని,ఈ కేసులో ఎటువంటి తప్పిదాలు లేవన్నారు.చంద్రబాబుకు బెయిల్ ఇవ్వాలని వాధించారు.చంద్రబాబుకె బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని సీఐడీ తరపున ఏఏజీ పొన్నవోలు వాదించారు.,ఈ కేసులో వాంగ్మూలం ఇచ్చిన పీవీ రమేష్ మాట మారా్చరన్నారు.ఆచనను కస్టడీకి అనుమతించాలని కోరారు.ఈ కేసులో చంద్రబాబుకు కీలకంగా సహకరించిన పెండ్యాల శ్రీనివాస్, మనోజ్ వాసుదేవ్ విదేశాలకు పరారయ్యారని ఏసీబీ కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.వీరిద్దరు ఐటి దర్యాప్తులో ఉన్నవాళ్ళేనా? అని ఏఏజీని న్యాయమూర్తి ప్రశ్నించారు.స్కిల్ కేసులో వాళ్ళు చంద్రబాబుతో ఆర్ధిక లావాదేవిలు జరపటంతోనే వాళ్ళిద్దరు విదే



శాలకు వెళ్ళారని పొన్నవోలు తెలిపారు.ఈ దశ లో చంద్రబాబు న్యాయవాది దూబే కలి ్పం చుకుని వాళ్ళు విదేశాలకు వెళ్ళడానికి, బాబుకు బెయిల్‌కు అభ్యంతరం చెప్పడమేమిటని,ఇది ఉద్దేశ పూరిత కుట్ర అన్పిస్తోందని ఏసీబీ కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఈ కేసులో చంద్ర బాబు ప్రమేయం లేదన్నారు.స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అప్పటి ఆర్ధికశాఖ ఉన్నతాధికారి సునీత గుజరాత్ వెళ్ళి అధ్యయనం చేసారు.ఆమె స్టడీ చేసిన తరువాత సీమెన్స్ ప్రాజెక్టుకు ఎలాం టి అభ్యంతరం తెలపలేదన్నారు.ఎటువంటి అభ్యంతరం లేకుండా ప్రాజెక్ట్ ఆమోదం పొం దిందనడానికి ఆధారాలున్నాయని దూబే కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.కేబినెట్ ఆమోదంతోనే స్కిల్ ప్రాజెక్ట్ అమలులోకి వచ్చింది.ఈ కేసులో చంద్రబాబు ఎందుకు బాధ్యుడవుతాడని దూబే వాదించారు. సీఐడీ తరపున పొన్నవోలు సుధా కర్‌రెడ్డి వాదిస్తూ ఈ కేసు మొత్తం చంద్రబాబు చుట్టూ తిరిగింది.ఈ కేసులో కీలక నిందితు లంతా నేరానికి పాల్పడిన వారే. 2018లో అప్పటి ప్రభుత్వం సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు నామమాత్రపు విచారణ జరిపిందన్నారు. కీలక నిందితునికి బెయిల్ ఇవ్వడం వలన చాలా అం శాలు వెల్లడి కావన్నారు.చంద్రబాబు రెండు రోజుల కస్టడీ సీఐడీకి సహకరించలేదన్నారు. ఉభయ పక్షాల వాదనల నేపథ్యంలో చంద్రబాబు న్యాయవాది దూబే తమ క్లయింట్‌కు బెయిల్ వెంటనే ఇవ్వాలని వాదించారు. దాంతో న్యాయ మూర్తి స్పందిస్తూ ఈ కేసులో తనకు సందే హాలున్నాయన్నారు.ఈ విషయంలో కొం త అధ్యయనం అవసరమన్నారు. విచార ≫2



# లోకేష్‌ను 12దాకా అరెస్ట్ చేయొద్దు

### సిఐడికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంటు కేసులో ఏపీ మాజీ ఐటి శాఖా మంత్రి నారా లోకేష్‌ను ఈ నెల 12వరకు అరెస్ట్ చేయవద్దని సీఐడీని ఏపీ హైకోర్టు ఆదేశించింది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో రూ. 340కోట్లుకుపైగా నిధులు డొల్ల కంపెనీలు దారి మళ్ళించారనే అభియోగాలున్నాయి.ఈ కేసుల్లో 2017లో అప్పటి ప్రభుత్వం భారీ అక్రమాలకు పాల్పడిందని సీఐడీ కేసు నమోదు చేసింది.ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు.ఈ కేసులో అప్పటి ప్రభుత్వ హయంలో ఐటి మంత్రిగా ఉన్న నారా లోకేష్ ప్రమేయం ఉందనే విషయాన్ని సీఐడీ వెల్లడించింది.ఈ క్రమంలో ఢిల్లీలో మకాం చేసిన లోకేష్ అక్కడ నుంచే తన న్యాయవాదుల ద్వారా హైకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్ వేసారు.ఈ కేసులో లోకేష్‌కు బెయిల్ ఇవ్వాలని లేకుండా రాజకీయ కారణాలతో ఆయనను అరెస్ట్ చేసి,వేధింపులకు గురిచేసే అవకాశం ఉందని ఆయన ≫2

# నేడు ఢిల్లీ నుండి విజయవాడకు లోకేష్

### రేపు చంద్రబాబుతో ములాఖత్

**అమరావతి, అక్టోబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం ఢిల్లీ నుంచి విజయవాడకు రానున్నారు. చంద్రబాబు అరెస్టు తదితర పరిణామాల తర్వాత లోకేష్ చాలా రోజులపాటు ఢిల్లీలో బిజీగా ఉన్నారు. కేసులకు సంబంధించి న్యాయ ప్రముఖులు,పార్టీముఖ్యనేతలతో ఆయన ≫2

## నేడు,రేపు ఢిల్లీలో
# సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ నెల 5,6 తేదిల్లో ఢిల్లీలో పర్యటించనున్నారు.ఈ విషయాన్ని సీఎంవో,ఏపీ సమాచార,పౌరసంబంధాల శాఖ బుధవారం సాయంత్రం అధికారికంగా ప్రకటించాయి.సీఎం జగన్ ఈ నెల 5వ తేది ఉదయం 10గంటలకు తాడేపల్లిలోని తన నివాస గృహం నుంచి బయలు దేరి విజయవాడ(గన్నవరం) విమానాశ్రయానికి చేరుకుంటారు.అక్కడ ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.రాత్రికి 1 జనపథ్‌లోని తన నివాసగృహానికి చేరుకుంటారు.6వ తేది ఉదయం 9.45 గంటలకు ఢిల్లీలోని తన నివాసగృహం నుంచి బయలు దేరి విజ్ఞాన్ భవన్‌కు చేరుకుంటారు.అక్కడ వామపక్ష తీవ్రవాదంపై కేంద్రం నిర్వహించే సమీక్షా సమావేశంలో పాల్గొంటారు.ఈ సమావేశంలోగాని,5వ తేదిగాని సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీ,హోంమంత్రి అమిత్‌షాను కలుసుకునే అవకాశం ఉంది. రాష్ట్రానికి సంబంధించి తాజా రాజకీయ పరిస్థితులు,రాష్ట్రానికి రావాల్సిన నిధులు,పోలవం ప్రాజెక్టుకు నిధుపై వారితో సీఎం జగన్‌చర్చించే అవకాశం ఉంది.సీఎం జగన్ తన పరిపాలనా వ్యవహారాలను విశాఖ నుంచి నిర్వహించే అంశాన్ని వారితో ప్రస్తావించడానికి వీలుంది.

# జనసేన, బిజెపి మధ్య పెరుగుతున్న దూరం?

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన,బీజేపీ నడుమ దూరం పెరుగుతుందా? అనే సందేహానికి వారాహి విజయయాత్ర కార్యక్రమంలో పవన్ చేస్తున్న వ్యాఖ్యలు తెరతీసాయి.జనసేన,టీడీపీ ప్రభుత్వం ఏర్పడుతుందని నాలుగు ≫2

# ఎపికి జగన్ ఒక విపత్తు

### మేం అధికారంలోకి వస్తాం

### వైఎస్సార్సీది రూపాయిపావలా ప్రభుత్వం

### పెడన వారాహియాత్రలో పవన్

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు సీఎం జగన్ ఒక విపత్తు అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. జగనన్న ఏపీకి బంగారు భవిష్యత్తు కాలేరన్నారు.జగన్‌ది రుపాయి పావలా ప్రభుత్వం అన్నారు.బుధవారం పెడన తోటమూలలో వారాహియాత్రలో భాగంగా జరిగిన బహిరంగ సభలో ఆయన ఉద్వేగంగా మాట్లాడుతూ అరాచకాలకు,బెదిరింపులతో జనసేన పోరాటాన్ని ఆపలేరన్నారు.అన్నింటికి తెగించే ఉన్నాను, ఎవ్వరికి భయపడనని ఆయన స్పష్టం చేసారు. హత్యలు చేసేవారికి,చేయించే ఎందుకు జేజేలు కొడుతున్నారో ఆలోచించుకోవాలన్నారు.ఏపీలో కులభావన ఎక్కువ,జాతి భావన తక్కువన్నారు. ఎందుకు దాడులు చేస్తున్నారు,భయపెట్టడానికా ?,నియంతల్లా పాలించడానికా? అంటూ విరుచుకుని పడ్డారు.సీనియర్ రాజకీయ నేత కొనకళ్ళ నారాయణపై దాడి సంఘటన తనకు బాధ కలిగించిందన్నారు.మనో విభేదాలు పాలసీల వరకే పరిమితం కావాలన్నారు.రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా మనమంతా ఒక్కటి కావాలన్నారు. వచ్చే ఎన్నికల తరువాత జనసేన-తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రాబోతుందని దీమా వ్యక్తం చేసారు.వచ్చే ఎన్నికల్లో అద్భుతాలు జరుగుతాయని జగన్ భావిస్తున్నాడన్నారు.ఆ అద్భుతం టీడీపీ- జనసేన అధికారంలోకి రావడం కాదన్నారు.ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకునేందుకు వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.అమలులోకి వచ్చేసరికి వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాల్లో అంతా డొల్లతనం ఉందన్నారు.నిధుల మళ్ళింపుల్లో



పెడనలో పవన్ కల్యాణ్

రాష్ట్రానిదే అగ్రస్దానమని స్వయంగా కేంద్రం చెప్పిందన్నారు.వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఉపాధి కూలీల పొట్టకొట్టిందన్నారు.నగానికి నగం ఉపాధి హామీ నిధులు దారి మళ్ళించారు. ప్రశ్నించే వారిపై పలు రకాల కేసులు పెడుతున్నారన్నారు.అతి ఎక్కువ రాజద్రోహం కేసులు ఏపీలోనే నమోదయ్యాయన్నారు. కేసులకు భయపడితే నాలాంటి వారు రాజకీయాల్లోకి ఎందుకు వస్తారన్నారు.ఈ ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తే యువత ఎందుకు రోడ్డుపైకి వస్తారన్నారు. ఏడాదిగా రాష్ట్రంలో మనం ఇబ్బందులు పడుతున్నామన్నారు.మనం ఏపీకి రావాలంటే పాస్‌పోర్టు,వీసా తీసుకుని రావాల్సిన పరిస్దితి ఉందన్నారు.దేనికిభయపడేది లేదన్నారు. ≫2

# దసరాకు ప్రత్యేక బస్సులు

**విజయవాడ,అక్టోబరు4, ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సందర్భంగా ఏపీఎస్‌ఆర్టీసీ బస్సు ప్రయాణీకులకు శుభవార్త తెలిపింది. ఈ నెల13నుంచి 26 వరకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు ప్రకటించింది.ఏకంగా 5500ల ప్రత్యేక సర్వీసులు నడుపుతున్న ఆర్టీసీ అధికారులు తెలిపరు.ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, కొన్ని తమిళనాడు నగరాలు, ప్రాంతాల్లో దసరా ఉత్స వాలు జరుగుతాయి. ముఖ్యంగా విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది.పండుగ నేపథ్యంలో 12రోజులు విద్యార్థులకు శెలవులుంటాయి.ఉద్యోగులకు అయిదురోజుల వరకు శెలవులున్నాయి.తెలంగాణ ప్రత్యేకించి హైదరాబాద్‌తో పాటు బెంగుళూరు,చెన్నయి వంటి అంతరా ≫2






సిక్కింలో భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న నదులు

# పరిశ్రమలకు మరింత ప్రోత్సాహం

దిశగా ఇప్పటికే మనం చర్యలు ప్రారంభించామన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసామన్నారు.ఈ కమిటీ పూర్తి లక్ష్య నిర్దేశనంతో పనిచేయాలన్నారు. ఒప్పందాలన్ని అమలులోకి వచ్చే విధంగా చర్యలు ముమ్మరం చేయాలన్నారు.ఈ కమిటీ ప్రతి వారం సమావేశమై సదస్సులో కుదిరిన ఎంవోయులు అమలు దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.మరింతగా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించాలన్నారు. రాష్ట్రం నుంచి బహుళ ఉత్పత్తులు, బహుళ దేశాలకు ఎగుమతులు లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. పెట్టుబడులకు సంబంధించి అధికారులు సీఎం జగన్‌కు ఒక నివేదికలోని అంశాలను వివరిస్తూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళలో 10సార్లు ఎస్ఐపీబీ సమావేశం నిర్వహించి, 59 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామన్నారు. వీటి ద్వారా 3.39,959 కోట్లు పెట్టుబడులు, 2,34,378 మంది ఉద్యోగాలు లభిస్తున్నాయని వెల్లడించారు.గ్లోబల్ ఇన్వెస్టర్ సమి ్మట్ ద్వారా 387 ఒప్పందాలు కుదురు ్చకున్నారు.ఇందులో వాణిజ్యశాఖ తరుపున 100 ఒప్పందాలు కుదిరాయి.ఇందులో 13 ఒప్పందాలు ఇప్పటికే వాస్తవ రూపం దాల్చాయి.రూ.2.739 కోట్లు పెట్టుబడులు వచా ్చయన్నారు. తద్వారా 6,858 మందికి ఉద్యోగాలు లభించాయి. రానున్న నెలల్లో మరిన్ని కంపెనీలు పనులు మొదలు పెట్టనున్నాయి.జనవరి 2024లోపు 38 కంపెనీలకు పనులు ప్రారంభమవుతాయి. మార్చి2024 లోపు మరో 30 కంపెనీలు పనులు పూర్తయి ఉత్పత్తిని ప్రారంభిస్తాయి.ఈ వివరాలను అనుసరించి సీఎం జగన్ మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్టర్స్ ద్వారా ఒప్పందాలు కుదుర్చుకున్న కంపెనీలన్ని కుడ ఫిబ్రవరి 2024 నాటికి పనులు ప్రారంభించేలా చూడాలని సీఎం జగన్ ఆదేశించారు.విశాఖ జీఐసీ ద్వారా 25విద్యుత్తు ప్రాజెక్టులకు ఒప్పం దాలు కుదుర్చుకున్నారు.ఇందులో 8 ప్రాజెక్టులు ఎస్ఐపీబీ ఆమోదం కోసం పంపించారు. మరో నాలుగు ప్రాజెక్టుల్లో పనులు ప్రారంభం కానున్నాయి.మరో 8 ప్రాజెక్టులు డీపీఆర్‌లు సిద్ధం అయ్యాయి.జీఐసీకి ముందే ప్రభుత్వం 20 విద్యుత్తు ప్రాజెక్ట్‌ల కోసం ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చకోగా అందులో 6 ప్రాజెక్టుల పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి.11 డీపీఆర్ పూర్తి చేసుకున్నాయి. మొత్తం వీటి ద్వారా విద్యుత్తురంగంలో 8.85లక్షల కోట్లు పెట్టుబడులు వస్తుండగా, 1,29,650 మందికి ఉద్యోగాలు వస్తాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.ఈ సమీక్షా సమావేశంలో ఐటీ,ఐటీ ఆధారిత సర్వీసులు- ఎలక్ట్రానిక్స్ రంగంలో 88 ఒప్పందాలుచేసుకోగా, వీటి విలువ రూ.44,963 కోట్లని అధికారులు తెలిపారు. ఇందులో 85శాతం కంపెనీలు నిర్మాణ పనులు ప్రారంభించడమో,ఉత్పత్తికి సిద్ధం కావడమో జరిగింది. దాదాపుగా రూ.38.53కోట్లు పెట్టు బడులు వాస్తవ రూపం దాల్చాయని అధికారులు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఫుడ్ ప్రాసెసింగ్, పశుసంవర్ధక శాఖ,పర్యాటక రంగాల్లో ఒప్పందాలపైన ఈ సమావేశంలో సీఎం జగన్ అధికారులతో సమీక్షించారు. టమోటా,ఉల్లి వంటి డిమాండ్‌లో తీవ్ర వ్యత్యాసం తరచుగా వచ్చే పంటల విషయంలో ఈ ప్రాసెసింగ్ యూ నిట్లనే నెలకొల్పే పనులను వేగవంతం చేయాల న్నారు రాష్ట్రమం త్రులు కాకాణి గోవర్ధ న్‌రెడ్డి,గుడివాడ అమ ర్నాథ్,కెవి ఉషశ్రీచరణ్, ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి, మార్కెటింగ్ సహకార, ఆహరశుద్ధి శాఖ ము ఖ్యకార్యదర్శి చిరంజీవి చౌదరి, పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి ఎస్.యువరాజ్, ప్రవీణ్‌కుమార్, పరిశ్రమల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

వరించింది. అమెరికాకు చెందిన మౌంగి బవెండి, లాయిస్ బ్రూస్, అలెక్సీ ఎకిమోవ్‌లను విజేతలుగా అకాడమీ ప్రకటించింది. క్వాంటమ్ డాట్స్‌ను కనుగొనడం, అభివృద్ధి చేయడానికి సం బంధించి చేసిన పరిశోధనలకు గాను ఈ అవార్డును అందజేయనున్నట్లు అకాడమీ ప్రకటించింది.

**ప్రకటనకు ముందే లీకైన పేర్లు:** ఇదిలా ఉండగా ఈ ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారాల ప్రకటనలో నేడు అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. రసాయనశాస్త్రంలో గ్రహీతల పేర్లు అవార్డు ప్రకటనకు ముందే లీకవ్వడం కలకలంగా మారింది. రసాయన శాస్త్రంలో ఈ యేడాది నోబెల్ గ్రహీతల పేర్లను ప్రకటించడానికి కొద్ది గంటల ముందు..వారి పేర్లను స్వీడిష్ మీడియా సంస్థలు తమ కథనాల్లో ప్రచురించాయి. స్వీడన్‌కు చెందిన డాగెన్స్ నిహెటర్, అధికారిక ప్రసార సంస్థలు స్వీడిష్ టెలివిజన్, స్వీడిష్ రేడియోలో ఈ కథనాలు రావడం గమనార్హం. రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ నుంచి తమకు ప్రెస్‌నోట్ అందిందని ఆ కథనాల్లో పేర్కొన్నారు. కాగా, ఈ కథనాలపై అకాడమీకి చెందిన నోబెల్ కెమిస్ట్రీ నిపుణులు హీనెర్ లింకె స్పందిస్తూ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఇదెలా జరిగిందో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. దీనిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రెస్ నోట్ ముందు మీడియాకు వెళ్తే మాత్రం అది తీవ్రమైన తప్పిదమే" అని అన్నారు. కాగా, నోబెల్ అవార్డుల ప్రకటన ప్రక్రియ అంతా రహస్యంగా సాగుతుంది. పురస్కార గ్రహీతల పేర్లను ప్రకటించడానికి కొద్ది నిమిషాల ముందే సమావేశం నిర్వహిస్తారు. అందులో ఓటింగ్ నిర్వహించి విజేతలను ఎంపిక చేస్తారు. ఆ తర్వాత అకాడమీ అధికారికంగా పేర్లను ప్రకటిస్తుంది. అంతేగాక, ప్రతి విభాగంలో నామినేషన్ల జాబితాను కూడా 50 యేళ్ల వరకు రహస్యంగా ఉంచుతారు. శాస్త్రజ్ఞుల పరిశోధనల గురించి వివరిస్తూ, క్వాంటమ్స్ డాట్స్ చాలా సూక్ష్మమైన పార్టికల్స్ అని తెలిపింది. వీటి ఆవిష్కరణ, అభివద్ధిలో ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు విస్తృత పరిశోధనలు చేశారని, క్వాంటమ్స్ డాట్స్ టీవీల నుంచి ఎల్‌టి లైట్ల వరకు అనేక పరికరాల్లో ఉపయోగిస్తున్నామని వివరించింది. ట్యూమర్ కణాలను తొలగించేందుకు వైద్యులు కూడా ఈ సాంకేతికను ఉపయోగిస్తున్నటున తెలిపింది. కాగా, గత సోమవారం వైద్య రంగంలో సేవలకు నోబెల్ బహుమతిని అకాడమీ ప్రకటించగా, మంగళవారం నాడు భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ ప్రకటించింది. రసాయనిక శాస్త్రంలోనూ బుధవారం ముగ్గురికి అవార్డు ప్రకటించింది. నోబెల్ శాంతి పురస్కారాన్ని గురువారం ప్రకటించనున్నది. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి రోజైన డిసెంబర్ 10న అవార్డుల ప్రదానం ఉంటుంది. ఈ అవార్డు కింద విజేతలకు పురస్కారంతోపాటు రూ. 10 లక్షల అమెరికా డాలర్ల నగదు అందజేస్తారు.

# చంద్రబాబు అరెస్టుపై కేంద్రాన్ని కలుస్తాం

ఉద్యోగులు హైద రాబాద్‌లో ఉద్రిక్తత సృష్టిస్తున్నారని అనడం సరి కాదని పేర్కొన్నారు. తెలంగాణ ఎన్నికల్లో పూర్తి స్థాయిలో పోరాడాలని నిర్ణయించుకున్నామ న్నారు. ఇప్పుడు టైం వచ్చిందని, తప్పకుండా టిడిపి జెండా తెలంగాణలో రెపరెపలాడుతుం దన్నారు. తెలంగాణలో అంతా మసిపూసి మారే డుకాయ చేస్తున్నారని తెలిపారు. పార్టీ పునర్వై భవానికి ప్రతి క్షణం పోరాడతామన్నారు. పొత్తుల గురించి చంద్రబాబు నిర్ణయిస్తారని ఒక ప్రశ్న కు సమాధానంగా చెప్పారు. తెలంగాణలో టిడిపి లేదన్న వారికి మేమేంటో చూపిస్తా మన్నారు.

**కేంద్రం హస్తం ఉందో లేదో అవగాహన లేదు:** ఏపీలో ఒక సైకో పరిపాలన నడుస్తోందని, ప్రజా సంక్షేమం గాలికి వదిలి ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టే రాజకీయం అక్కడ జరుగుతోందన్నారు. 17వ సెక్షన్ పాటించకుండా చంద్రబాబును ఎలా అరెస్ట్ చేశారు అనేదే మా ప్రశ్న అని తెలిపారు. చంద్రబాబు అరెస్ట్ విషయంలో కేంద్రం హస్తం ఉందో లేదో తనకు అవగాహన లేదని తెలిపిన ఆయన... అనవసరంగా ఎవరిపైనా మేము నిందలు వేయమన్నారు. కేంద్రం కల్పించుకోవాల్సి న అవసరం ఉన్న సమయంలో వారు మాట్లాడకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు. బిజెపి అధ్యక్షురాలిగా ఉన్న మా అక్క పురందేశ్వరితో టచ్‌లో ఉన్నామని బాలకృష్ణ వెల్లడించారు. చంద్రబాబు అరెస్ట్ అంశంపై తప్పకుండా కేంద్రాన్ని కలుస్తానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సైకో పరిపాలన నడుస్తోందని, అక్కడ ప్రజాసంక్షేమం గాలికి వదిలిప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టే రాజకీయం కొనసాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# విచారణ నేటికి వాయిదా

ణను రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటిం చారు. బాబు బెయిల్,కస్టడీ పిటిషన్లపై కోర్టు చంద్రబాబు న్యాయవాది. సీఐడీ న్యాయవాదుల నడమ చాలావేడివాడి వాదనలు జరిగాయి.కేసును భోజన విరామం సందర్భంగా వాయిదా వేసారు. ఈ సమయంలో తప్పిస్తే దాదాపు 5గం టల పాటు న్యాయవాదులు ఏసీబీ కోర్టు వాద నలు జరిగాయి. ఈ దశలో విచారణ గురు వారానికి వాయిదా పడింది.



కులప్రాతిపదికన జనాభా వివరాలు బీహార్ ప్రభుత్వం ప్రకటించడంతో సంబరాలు చేసుకొంటున్న జెడియు కార్యకర్తలు

# ఎపికి జగన్ ఒక విపత్తు

పెడనలో వైకాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి జనసైనికులను కట్టేసి కొట్టారన్నారు.ఈ విషయాన్ని ఎప్పటికి మరచిపోయేది లేదన్నారు. వాళ్ళు ఉన్న ఏరియాలో జనసైనికులు వెళ్ళకూడదంటా,రాబోయే ఎన్నికల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వానికి చరమగీతం పాడుదామన్నారు. నవ రత్నాలు పధకాల గురించి గొప్పలు తప్ప పేద ప్రజలకు ఒరిగిదేమి లేదన్నారు.తెలంగాణవిషయంచెబుతున్నా, వాళ్ళకు కులాలు ఉన్నాయి, కానీ తెలంగాణ భావన ఎక్కువన్నారు.మనకు అందుకు భిన్నమైన పరిస్థితి ఉందన్నారు.కేసులు మాఫీ కోసం అమిత్‌షా కాళ్ళు పట్టుకోవడాని జగన్‌ను ఢిల్లీ వెళ్ళుతున్నాడు. చంద్రబాబును అన్యాయంగా జైలులో పెట్టారు.మనకు దేహీ అనే తత్వం లేదన్నారు. ఏపీకి సరైన రాజధాని కూడా లేని పరిస్థితి అన్నారు.అడ్డగోలుగా రాష్ట్ర విభజన జరిగినప్పుడు మనం కలిసికట్టుగా పోరాటం చేయలేకపోయాం అన్నారు.కులాలు మతాలు నేను చేయలేను,నన్ను తిట్టించడానికి వేరు వాళ్ళతో తిట్టిస్తున్నారన్నారు.వారాహి విజయయాత్రకు సహకరించిన పెద్దలందరికి ధన్యవాదాలు చెబుతున్నానన్నారు.నాకు భయంలేదు,భయపెట్టే కొద్ది బలపడతాను,మరింత శక్తివంతంగా ఉద్యమిస్తానన్నారు.తనకు పదవులు ముఖ్యం కాదన్నారు.పదవుల కోసం రాజకీయాలు చేయనన్నారు. వైకాంగ్రెస్‌నేతలు రాష్ట్రంపై పడి తెగదోచుకుని తింటున్నారు.ఎవ్వరికి రక్షణలేని పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు.జగన్ పాలన పోతేనే అందరు ప్రశాంతంగా ఉంటారన్నారు.అధికార పార్టీ వ్యవహార సరళిపై,స్థానిక నాయకులపై పవన్ నిప్పులు చెరిగారు.సభలో అల్లరు సృష్టించాలని చూసారు.మేము ఆత్మస్థయిర్యంతో పోరాడుతున్నాం,గెలుపు మాదనే నమ్మకం ఉందన్నారు.పవన్ మచిలీపట్టణం నుంచి భారీ ర్యాలీగా పెడన చేరుకున్నారు.జనం ఆయనకు నగరంలో భారీగా నీరాజనాలు పలికారు.వివిధ నియోజకవర్గాలనుంచి భారీ టీడీపీ.జనసేనన కార్యకర్తలుఈ ర్యాలీకి తరలివచ్చారు.సేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రామకృష్ణ ఆధ్వర్యంలో పెడన తోట మూల దగ్గర భారీ మాలను పవన్‌కు వేసారు.తోట మూల దగ్గర చారిత్రక ప్రాశ్యక్తమున్న శ్రీఆంజనేయస్వామి ఆలయంలో పవన్ కల్యాణ్ పూజలు చేసారు.

## లోకేష్‌ను 12దాకా అరెస్ట్ చేయొద్దు

తరపు న్యాయవాదులు హైకోర్టులో వాదించారు. కేసు ఆయన బెయిల్ పిటిషన్‌ను ఈ నెల 12కువాయిదా వేసింది.అప్పటి వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని సిఐడీని ఆదేశించింది.

## దసరాకు ప్రత్యేక బస్సులు

ట్ర నగరాల నుండి వచ్చే ప్రయాణికుఉలకు కుడా ఎటువంటి ఆటంకం కలుగకుండా ఏపీ ఎస్ఆర్టీ ్టసీ ఏర్పాటు చేస్తోంది. విజయవాడ నుంచి అన్ని ప్రాంతాలకు బస్సు ల్ని నడిపించనున్నట్లు తెలిపింది,ఈ సర్వీసులన్ని రెగ్యూలర్‌చారీ ్జలే వసూలు చేస్తారు.ప్రయాణికులు ఫోన్‌ఫే,గూగుల్ పేకోడ్ స్కాన్ చేయడం.,క్రెడిట్, డెబిట్ కార్డులు స్వైపింగ్ ద్వారా కుడా టిక్కెట్లు తీసుకుని సాగించే వీలు కల్పిస్తోందన్నారు. అడ్వాన్ రిజర్వేషన్‌తో చార్జిలో 10శాతం రాయితీ సౌకర్యం ఉంటుందని తెలిపారు.

## నేడు ఢిల్లీ నుండి విజయవాడకు లోకేష్

అక్కడ భేటీ అయ్యారు. అక్టోబర్ 2న తెదేపా పిలుపునిచ్చినో సత్యమేవ జయతే' దీక్షను కూడ లోకేష్ ఢిల్లీలో ఉండే ఘనంగా చేపట్టారు. ఇదిలా ఉంటే, గురువారం లోకేష్ విజయవాడకు రానున్నారు. శుక్రవారం రాజమహేంద్రవరం జైలులో ఉన్న తన తండ్రి చంద్రబాబుతో ఆయన ములాఖత్ అవుతారు.కాగా, ఈనెల 9వ తేదీన సుప్రీం కోర్టులో చంద్రబాబు పిటిషన్‌పై విచారణ జరగనుంది. సుప్రీం కోర్టులో చంద్రబాబు స్పెషల్‌లీవ్ పిటిషన్‌పై విచారణ జరిగే సమయానికల్లా మళ్లీ తిరిగి ఢిల్లీకి వెళ్లాలని లోకేష్ నిర్ణయించారు.

## వారం - వర్జ్యం

తేది : 05-10-2023, గురువారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
షష్ఠి ఉ.9.53, మృగశిర రా.7.39,
వ.తె.4.42-6.26, దు.ఉ
.9.56-10.44,
2) మ.2.42-3.30,
శుభసమయం - లేదు, హస్త కార్తె
రాహుకాలం - మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** అన్నిటికీ ధనమే మూలమని నిరూపించే విధంగా సంఘటనలు చోటు చేసుకుంటాయి.

**వృషభం:** పట్టువిడుపు ధోరణిని కనబరుస్తారు. క్రయవిక్రయాలలో జాగ్రత్తగా మెలగుతారు.

**మిథునం:** గతంలో దూరమైన వర్గం తిరిగి చేరువవుతారు. దైవదర్శనం చేసుకుంటారు.

**కర్కాటకం:** సహోదర,సహోదరీ వర్గానికి మీ వంతు సహాయ, సహకారాలను అందిస్తారు.

**సింహం:** దీర్ఘాలోచనలు చేస్తారు. లిఖిత పూర్వక ఒప్పందాలు కుదుర్చుకుంటారు.

**కన్య:** స్నేహితుల సహకారం లభిస్తుంది. చతురోక్తులతో కూడిన సంభాషణలు సాగిస్తారు.

**తుల:** వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు సానుకూల పడతాయి. కోర్టువ్యవహారాలు ఓ కొలిక్కి వస్తాయి.

**వృశ్చికం:** సందర్భోచితంగా వ్యవహరిస్తారు.అయినప్పటికీ పనులు నిదానంగా సాగుతాయి.

**ధనుస్సు:** న్యాయంగా మీకు రావలసిన ధనం చేతికందుతుంది. విదేశీయానయత్నాలు కలిసి వస్తాయి.

**మకరం:** మీ వైఖరిలో మంచి మార్పులు చోటు చేసుకుంటాయి. ఉద్యోగావకాశాలు కలిసి వస్తాయి.

**కుంభం:** సంభాషణలు, చర్చలు, సంప్రదింపులతో క్షణం తీరిక లేకుండా కాలం గడుపుతారు.

**మీనం:** విధానపరమైన ముఖ్య విషయాలు సానుకూల పడతాయి. ఆర్థికలావాదేవీలు బాగుంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జనసేన, బిజెపి మధ్య పెరుగుతున్న దూరం?

రోజులుగా పవన్ ఢంకా బజాయించి చెబుతున్నారు.ఈ సందర్భంలో ఆయన బిజెపి ప్రస్తావన తీసుకుని రావడంలేదు.పైగా ఆయన అవనిగడ్డ సభలో తాను జగన్‌పై మోడీపై ఏమీ చెప్పలేదంటూ. దేహీ అనే ప్రాదేయపడే పరిస్థితి తమకు లేదని ఆయన కేంద్రం పెద్దలపై పరోక్ష విమర్శలు చేసారు.అంతకు ముందు ఎన్‌డిఏలో భాగస్వామినని చెప్పిన ఆయన ఇప్పుడు మచ్చుకకు ఆ విషయం ప్రస్తావించడం లేదు.పైగా బిజెపితో కలిసి వెళ్ళే పడతాయి.జనసేన ఏలా అధికారం వస్తుందంటూ వ్యాఖ్యానించారు. బందరు,పెడనల్లోను ఆయన ఇదే మాటన్నారు. పవన్ కేసులు కొట్టించుకోవడానికి జగన్ రేపు ఢిల్లీ వెళ్తున్నారంటూ ఓ విమర్శ చేసూ ్త,చంద్రబాబు అన్యాయంగా జైలు పెట్టారని వ్యాఖ్యానించారు. ఈ విషయంలోను ఆయన ఎవ్వరిని దేహీ అనమంటున్నారు. పవన్ కార్యక్రమాలకు దివిసీమ.బందరు వారాహి యాత్రకు టీడీపీ కార్యకర్తలు తరలివచ్చినా,ఆయనంటే పడి చచ్చేంత అభిమానం చూపించే కార్యకర్తలు దూరంగానే ఉన్నారు.ఈ పరిణామాల నడుమ బీజెపీ కోర్ కమిటీ పవన్ ఆరోపణలపై మౌనంగా ఉండాలనే దిశలో ఉంది.ఆ మేరకు పార్టీ రాష్ట్ర చీఫ్ పురందేశ్వరి సైతం జనసేన పవన్ అభిప్రాయాలు ఆయనవని పొత్తులపై రాష్ట్ర నాయకత్వం నిర్ణయయం తీసుకోదని జాతీయ పార్టీ నిర్ణయమని ప్రకటించారు.వీటన్నింటి మధ్య పవన్‌తో కలిసి వెళ్తానంటమే కాకుండా దివిసీమలో ఆయన వారాహి పాదయాత్రలో పాల్గొన్న సీపీఐ నేతలు చంద్రబాబు అరెస్ట్‌లో బిజెపి పాత్ర ఉందని వ్యాఖ్యానించారు. టీడీపీలో కొందరు నాయకులు ఈ అభిప్రాయంతోనే ఉన్నారు.వీటిని పవన్ ఖండించడం లేదు.ఈ పరిణామాలను బట్టి ఆయన బిజెపికి దూరం అవుతున్నారా ? అనే సందిగ్ధత రాజకీయ వర్గాల్లో ఉంది. తెలుగుదేశం సీనియర్ నేతలు కొందరు పవన్ బిజెపితో కలిస్తే మైనార్టీ ఓటర్లు దూరం అవుతారనే అభిప్రాయాన్ని వద్ద వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు.

# రాష్ట్రంలో 8వేల ప్రైవేటు ఆసుపత్రులు

## స్టేట్ హెల్త్ ఆఫ్ క్లినికల్ ఎస్టాబిష్‌మెంట్ ఆఫీసరు డా.వంశీ

**రాజవొమ్మంగి, అక్టోబరు 4, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలో కలిపి 8 వేల ప్రవేటు ఆసుపత్రులు కొనసాగుతున్నాయని డైరక్టర్ ఆఫ్ క్లినికల్ ఎస్టాబిస్‌మెంట్ హెల్త్ ఆఫీసరు డా.వంశీ అన్నారు. బుధవారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కింద్ర యంపిపి పాఠశాలలో జరిగిన జగన్నన ఆరోగ్య సురక్ష వైద్యశిబిరానికి చింతూరు, రంపచోడవరం డివిజన్ల రాష్ట్ర పరిశీలకులుగా ఆయన వచ్చారు. ఈసందర్భంగా ప్రభాతవార్త ఆయన మాట్లాడుతూ 8 వేల ప్రవేటు ఆసుపత్రులు ప్రతీ ఐదుసంవత్స రాలకు ఒకసారి రిజిస్ట్రేషన్‌ను రెన్యూవల్‌ను తప్పని సరిగా చేసుకోవాలన్నారు. రాష్ట్ర డైరక్టర్ వారికి రెన్యూవల్, పిర్యాదులు వస్తే వాటిని జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ఉండే క్లినికల్ ఎస్టాబిష్‌మెంట్ డెమో ఆఫీసరుకి పంపడం జరుగుతుందన్నారు. డెమో పరిశీలన చేసి నివేదిక డైరక్టర్ వారికి ఇవ్వాలన్నారు. ప్రవేటు హాస్పటల్స్ లో బేసిక్ ల్యాబ్‌రేటరీలు నియమాలను పాటించాలన్నారు. ల్యాబ్ ఏర్పాటును యంబిబియస్ వైద్యులు పరిశీలన చేసి ఇచ్చే నివేదికపై ల్యాబ్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. చింతూరు, రంపచోడవరం డివిజన్లలో జగనన్న ఆరోగ్య సురక్షలో 113 వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నట్లు డా.వంశీ అన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ బూసరి సత్యనారాయణ, డా.రవీంద్ర, డా.యామిని ప్రియ, డా.ఉషశ్రీ పాల్గొన్నారు.

# ఎపి ఫైబర్ గ్రిడ్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఫైబర్‌గ్రిడ్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది.ఈ కేసులో చంద్రబాబును అన్యాయం,.రాజకీయ కక్షతో చేరా ్చరని ఆయన తరపు న్యాయవాది సిద్దార్ధ అగర్వాల్ తన వాదనలను విన్పించారు.ప్రక్రియలో లోపాలను, ఎవరో చేసిన తప్పులకు అప్పటి సీఎం చంద్రబాబును ఎలా బాధ్యులను చేస్తారని వాదించారు.రెండు సంవత్స రాలు కితం ఈ కేసు నమోదు చేసి,ఇప్పుడు చంద్రబాబును నిందితుడి చేర్చడం ఏమిటని ప్రశ్నించారు.ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు.అయితే ఈ కేసులో సీఐడీ వాదనలను వినాల్సి ఉందని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.కేసును ఈ నెల 5వ తేదీకి వాయిదా వేసింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:04/10/23

| DAY - SINGAM SERIES Dr No:207 | DAY - KUIL SERIES Dr No:207 |
|---|---|
| 1st Prize Rs.100000/- 657869 | 1st Prize Rs.100000/- 271463 |
| 2nd Prize Rs.7000/- 37428 | 2nd Prize Rs.7000/- 98877 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04209 10464 15127 38717 54698 | 00783 12419 20649 27703 34277 |
| 57349 58332 77854 86660 96662 | 46849 79280 93505 93506 98146 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1511 2128 2659 2874 4497 6538 7167 | 1056 1210 3146 4192 4270 5441 5914 |
| 7932 8920 9634 | 6178 6198 9400 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1005 1516 2549 4163 4402 6431 6941 | 1221 2150 2430 2955 4256 4987 7385 |
| 7137 7190 7209 | 7998 8235 9716 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0057 1998 3970 5765 6740 7767 8884 | 0092 1479 2721 4002 5568 7007 8651 |
| 0454 2064 3997 6015 6780 7918 8993 | 0097 1492 2854 4038 5592 7042 8751 |
| 0472 2310 4183 6058 7001 7963 9436 | 0157 1539 2882 4099 5769 7239 8774 |
| 0501 2501 4383 6120 7140 8006 9510 | 0176 1597 3048 4127 5938 7279 9221 |
| 0580 2615 4454 6211 7216 8041 9700 | 0393 1645 3159 4588 5957 7395 9401 |
| 0823 2642 4871 6219 7251 8179 9762 | 0415 1686 3179 4774 6107 7472 9659 |
| 0965 2759 4950 6222 7258 8290 9763 | 0442 1730 3164 5012 6150 7673 9693 |
| 0970 2887 5186 6290 7293 8302 9782 | 0873 1795 3350 5086 6296 7916 9820 |
| 1138 3039 5217 6425 7364 8347 9811 | 0891 1888 3357 5139 6360 7992 9857 |
| 1181 3168 5235 6523 7372 8369 9979 | 1083 2131 3558 5245 6371 8000 9865 |
| 1333 3300 5303 6542 7390 8488 | 1216 2163 3578 5263 6422 8010 |
| 1481 3381 5502 6580 7433 8642 | 1416 2255 3639 5292 6480 8177 |
| 1684 3490 5654 6714 7452 8699 | 1419 2389 3895 5293 6621 8217 |
| 1691 3796 5674 6715 7542 8757 | 1439 2402 3919 5311 6729 8363 |
| 1709 3814 5682 6730 7758 8875 | 1446 2408 3942 5542 6976 8465 |

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:04/10/23

| DAY - ROSA SERIES Dr No:207 | DAY - DEAR SERIES Dr No:207 |
|---|---|
| 1st Prize Rs.100000/- 171936 | 1st Prize Rs.100000/- 763148 |
| 2nd Prize Rs.7000/- 09755 | 2nd Prize Rs.7000/- 41045 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03048 14407 22121 24000 26138 | 12121 17191 23739 34897 49091 |
| 29241 34764 60264 64109 72864 | 56331 66316 69657 75841 97414 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0785 1244 2456 3533 3935 4872 6156 | 0261 1116 2362 2611 5807 6917 8188 |
| 8335 8684 8837 | 8607 9181 9586 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0657 4141 4567 4991 5544 8004 8090 | 0329 0520 3098 3963 4114 6083 6196 |
| 8456 8784 9633 | 6557 7490 9928 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0057 1895 3078 4358 5516 7310 9093 | 0044 1017 2679 4302 5685 7664 9164 |
| 0132 1903 3264 4475 5636 7342 9156 | 0051 1197 2821 4360 6057 7978 9347 |
| 0226 2116 3356 4580 5777 7485 9347 | 0067 1385 2861 4462 6143 8059 9396 |
| 0338 2294 3501 4593 5905 7535 9429 | 0344 1528 2868 4548 6192 8197 9423 |
| 0365 2330 3604 4642 6087 7551 9588 | 0484 1703 3041 4638 6580 8264 9540 |
| 0575 2453 3746 4905 6232 7602 9791 | 0528 1756 3093 4664 6591 8305 9577 |
| 0826 2562 3756 4976 6195 7716 9792 | 0566 1785 3100 4755 6610 8345 9647 |
| 1119 2618 3786 5056 6519 8329 9857 | 0592 1809 3104 4901 6683 8386 9801 |
| 1223 2687 3840 5042 6946 8435 9967 | 0690 1879 3162 4949 6742 8478 9828 |
| 1289 2703 3891 5175 6949 8491 | 0746 2058 3429 5037 7069 8559 9934 |
| 1367 2801 3927 5348 7113 8647 | 0757 2084 3542 5178 7087 8645 |
| 1616 2960 3997 5379 7146 8794 | 0825 2225 3906 5239 7295 8698 |
| 1703 2979 4223 5394 7249 8806 | 0900 2289 4088 5303 7356 9003 |
| 1853 3009 4331 5414 7295 8913 | 0931 2538 4117 5417 7398 9059 |
| | 0982 2547 4301 5607 7650 9104 |

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:04/10/23

| DAY - THANGAM SERIES Dr No:207 | DAY - VAIRAM SERIES Dr No:66 |
|---|---|
| 1st Prize Rs.50000/- 638904 | 1st Prize Rs.50000/- 513161 |
| 2nd Prize Rs.7000/- 38596 | 2nd Prize Rs.7000/- 91733 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05249 35831 37396 42834 46345 | 09965 23644 43554 72015 74619 |
| 51597 58468 75398 79597 86369 | 75406 81591 85668 92405 97373 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0093 0146 1908 1923 3933 4639 4739 | 1259 1891 2312 3634 4161 6813 8326 |
| 5547 7366 7760 | 8741 9206 9437 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0077 0982 1241 1296 2361 2637 2679 | 0301 1243 5100 5356 6982 7598 8144 |
| 4117 6149 6777 | 8194 8858 9005 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 1299 3119 4619 5814 7015 9253 | 0022 1391 3186 4914 6651 8072 9124 |
| 0109 1334 3173 4652 5821 7051 9283 | 0085 1411 3194 4919 6739 8322 9189 |
| 0217 1593 3229 4727 5970 7106 9346 | 0122 1471 3420 4968 6960 8408 9263 |
| 0287 1649 3351 4817 6352 7287 9423 | 0145 1517 3496 5140 7076 8462 9548 |
| 0317 1752 3379 4886 6353 8134 9431 | 0260 1528 3552 5200 7088 8625 9552 |
| 0365 1965 3405 4897 6434 8352 9599 | 0263 1588 3585 5211 7127 8644 9553 |
| 0417 1971 3555 5071 6440 8358 9627 | 0462 1753 3655 5241 7152 8701 9691 |
| 0443 2122 3608 5157 6511 8458 9853 | 0473 1821 3783 5411 7281 8872 9795 |
| 0551 2215 3747 5190 6538 8481 9870 | 0655 2131 3955 5412 7417 8982 9833 |
| 0678 2259 3824 5257 6584 8487 9979 | 0659 2276 4051 6146 7424 9013 9872 |
| 0731 2442 3953 5320 6597 8801 | 0697 2425 4339 6239 7513 9022 |
| 0962 2478 4363 5396 6650 8914 | 0885 2993 4342 6276 7577 9044 |
| 1104 2511 4400 5448 6666 8951 | 0925 3020 4654 6374 7707 9053 |
| 1144 2535 4488 5543 6759 8991 | 1134 3139 4860 6421 7714 9057 |
| 1190 2766 4530 5605 6980 9040 | 1309 3169 4896 6631 7960 9113 |

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:04/10/23

| DAY - NALLANERAM SERIES Dr No:207 | DAY - MANI SERIES Dr No:66 |
|---|---|
| 1st Prize Rs.50000/- 862256 | 1st Prize Rs.50000/- 454647 |
| 2nd Prize Rs.7000/- 11249 | 2nd Prize Rs.7000/- 52399 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06232 13392 19076 21829 45793 | 08043 13600 14341 38603 44244 |
| 55466 62108 75439 77523 89118 | 57162 74644 83391 97051 98410 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1087 1536 4664 6905 7029 7571 7707 | 0165 1686 4208 6382 6408 6927 7342 |
| 9393 9847 | 7117 9679 9731 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2005 2777 3738 4711 7389 7677 7950 | 0350 2440 3812 4241 8021 8028 8452 |
| 7989 8779 9581 | 8518 8703 9016 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0041 0984 2411 4532 5702 7504 9272 | 0045 1818 3303 4795 6916 7898 9183 |
| 0129 1039 2606 4568 5794 7639 9290 | 0122 1870 3326 4919 7071 7964 9312 |
| 0201 1046 2759 4582 6123 7684 9317 | 0290 1892 3359 4935 7186 8020 9358 |
| 0227 1217 2882 4680 6210 7696 9325 | 0385 2143 3392 4999 7229 8186 9369 |
| 0309 1307 2929 4682 6295 7801 9345 | 0455 2153 3438 5002 7256 8205 9375 |
| 0335 1338 3096 4778 6309 7811 9462 | 0756 2214 3458 5035 7265 8220 9541 |
| 0364 1442 3356 4849 6731 7907 9591 | 0792 2272 3613 5200 7341 8365 9612 |
| 0374 1581 3549 5103 6844 8011 9615 | 0802 2334 3810 5259 7406 8568 9823 |
| 0554 1598 3631 5110 6978 8212 9676 | 0975 2395 3929 5370 7528 8666 9887 |
| 0644 1624 3781 5135 7040 8273 9984 | 1090 2487 4198 6364 7571 8682 9988 |
| 0680 1805 3978 5156 7092 8295 | 1257 2906 4263 6545 7682 8834 |
| 0843 1842 4155 5178 7283 8398 | 1407 2921 4332 6546 7738 8925 |
| 0845 2345 4361 5211 7341 8713 | 1678 3040 4343 6567 7822 8957 |
| 0949 2381 4493 5351 7354 8735 | 1685 3074 4363 6570 7832 9021 |
| 0953 2406 4505 5370 7384 9123 | 1788 3263 4588 6758 7896 9046 |

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:04/10/23

| DAY - KUMARAN SERIES Dr No:207 | DAY - VISHNU SERIES Dr No:207 |
|---|---|
| 1st Prize Rs.50000/- 243622 | 1st Prize Rs.50000/- 934820 |
| 2nd Prize Rs.7000/- 38104 | 2nd Prize Rs.7000/- 72823 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05158 13167 14268 20269 21407 | 04395 13123 20983 22655 47799 |
| 26686 39514 52670 75727 76996 | 50204 66345 68763 80347 92709 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1518 2843 2870 2944 5417 6859 7535 | 1701 2331 2731 3313 4267 4293 5070 |
| 8710 9666 9785 | 9225 9485 9529 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1154 2150 4346 4835 5214 5602 5793 | 1567 2488 3353 4432 6624 6878 7068 |
| 6839 8171 8431 | 8195 8332 8356 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0068 0983 3058 4843 6280 7506 9156 | 0046 1015 2724 4532 5934 7077 8869 |
| 0105 1169 3227 4876 6359 7507 9178 | 0068 1031 2799 4625 5962 7265 8922 |
| 0113 1186 3353 4908 6370 7597 9295 | 0077 1036 2879 4704 6119 7333 9105 |
| 0134 1188 3436 4954 6379 7699 9425 | 0081 1228 2904 4712 6140 7344 9115 |
| 0235 1258 3508 5038 6548 7724 9537 | 0302 1262 3129 4740 6146 7483 9403 |
| 0376 1307 3844 5043 6757 7860 9610 | 0432 1274 3354 4852 6169 7825 9631 |
| 0405 1330 3925 5307 6771 7895 9669 | 0564 1346 3491 5010 6261 8059 9919 |
| 0449 1575 3930 5488 6789 8464 9794 | 0628 1448 3817 5252 6329 8153 9948 |
| 0461 1788 4011 5502 6826 8507 9856 | 0633 1459 3847 5610 6526 8235 9969 |
| 0467 1896 4032 5631 6886 8516 9879 | 0643 1547 3880 5622 6540 8340 9971 |
| 0469 2043 4095 5777 6902 8846 | 0684 2055 4187 5681 6545 8370 |
| 0617 2421 4436 5786 6966 8909 | 0794 2094 4198 5700 6610 8772 |
| 0743 2618 4499 5996 7159 9027 | 0961 2255 4498 5740 6704 8805 |
| 0828 2800 4692 6138 7431 9035 | 0970 2282 4509 5880 6788 8855 |
| 0837 2911 4728 6195 7475 9131 | 0991 2413 4528 5912 6818 8858 |

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:04/10/23

| SWARNALAXMI SERIES Dr No:207 | DAY - LION SERIES Dr No:66 |
|---|---|
| 1st Prize Rs.50000/- 169300 | 1st Prize Rs.50000/- 768149 |
| 2nd Prize Rs.7000/- 82338 | 2nd Prize Rs.7000/- 46943 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14617 25830 36726 47503 58312 | 13579 24526 35169 35970 46534 |
| 58891 69146 71123 82628 93304 | 57726 68775 79722 81179 92284 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0582 0963 2355 3799 4522 7408 7916 | 1068 2371 3584 4058 4105 5496 7919 |
| 7955 8687 9711 | 8571 9130 9815 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0867 0990 1800 1895 2371 4553 4673 | 2855 3039 3287 3295 3325 6369 6705 |
| 5550 7957 9555 | 6796 7982 8023 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0092 1129 2566 4096 5219 7158 8946 | 0076 1060 3086 4292 5280 6841 8680 |
| 0174 1220 2655 4280 5286 7603 9043 | 0223 1197 3102 4336 5407 6993 8735 |
| 0181 1509 2936 4302 5450 7626 9121 | 0275 1356 3164 4346 5440 7007 8953 |
| 0195 1585 2957 4351 5713 7803 9332 | 0561 1525 3237 4525 5601 7028 9183 |
| 0219 1730 2985 4516 5730 7919 9434 | 0568 1534 3298 4565 5707 7141 9351 |
| 0239 1778 3034 4583 5892 8063 9607 | 0592 1550 3439 4609 5746 7263 9445 |
| 0291 1926 3177 4638 5954 8188 9660 | 0667 1667 3443 4754 5763 7272 9530 |
| 0461 2006 3231 4796 5991 8208 9753 | 0671 1700 3604 4772 5949 7667 9540 |
| 0469 2013 3385 4853 6285 8221 9815 | 0728 1865 3605 4865 5962 7698 9887 |
| 0561 2246 3531 4872 6508 8234 9884 | 0730 2197 3634 4887 6016 7948 9996 |
| 0607 2312 3565 4882 6765 8389 | 0737 2269 3676 4924 6130 7995 |
| 0687 2346 3702 4911 6775 8422 | 0817 2534 3910 5001 6284 8201 |
| 0711 2375 3924 4930 6950 8498 | 0915 2547 4044 5003 6379 8292 |
| 0718 2424 4006 5071 6998 8540 | 0969 2775 4205 5148 6417 8398 |
| 0964 2511 4043 5192 7023 8663 | 1052 2970 4266 5149 6674 8607 |



## రూ.14లక్షలు విలువైన 16కిలోల వెండి ఆభరణాలు బహూకరణ

**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి అను బంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి 14లక్షల రూపాయలు విలువైన 16 కిలోల వెండితో తయారుచేసిన ఆభరణాలను దాత విరాళంగా అందించారు. బుధవారం ఉదయం తిరుపతికి చెందిన సూర నరహరి, కుసుమ దంపతులు కపిలేశ్వరునికి వెండి నాగపడగ, వెండి కిరీటం ఆభరణాలను టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డికి అందజేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరిం టెండెంట్ భూపతి, ఆలయ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

# అలిపిరిలో శిథిలావస్థ మండపం తొలగింపునకు చర్యలు

### రూ.1.36కోట్లతో త్వరలో పునర్నిర్మాణ పనులు

**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలకు పూర్వం కాలినడకన వచ్చే భక్తులు తిరుపతి అలిపిరి వద్ద కొద్దిసేపు విశ్రాంతి తీసుకునేందుకు 16వ శతాబ్దంలో అప్పటి రాజులు నిర్మించిన రాతిమండపం శిథిలావస్థకు చేరుకుంది. నడకదారి భక్తులు అలిపిరి పాదాలమం డపం వద్దకు చేరుకోవడానికి ముందు ఈ మండపంలో కూర్చుని విశ్రాంతి తీసుకుంటారు. ఈ మండపం ప్రస్తుతం శిథిలావస్థకు చేరి కూలిపోయే ప్రమాదం ఉంది. దీన్ని గమనించిన టిటిడి ఇంజినీరింగ్ విభాగం, విజిలెన్స్ అధికారులు మండపం ప్రమాద పరిస్థితులపై టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈమండ పానికి మరమ్మతులు చేసే వీలుకూడా లేదు. ఈ నేపథ్యంలో రాతిమండపాన్ని తొలగించి కొత్తగా పునర్నిర్మాణ పనులు చేపట్టడమే మంచిదని ఇఒకు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. దీంతో బుధవారం ఉదయం అలిపిరి వద్ద శిథిలావస్థకు చేరిన మండపాన్ని టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి పరిశీలించారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఇఇ ప్రసాద్, డిప్యూటీ ఇఇ ప్రకాశ్‌బాబు, ఎఇ బాలకృష్ణ, వీజీఓ డాక్టర్ తలారి రవి ఇఒ వెంట ఉండి శిథిలావస్థకు చేరి కూలిపోయే ప్రమాదం ఉన్న రాతిమండపాన్ని పరిశీలించారు. ఈ మండపం వద్ద భక్తులు ఎవరూ కూర్చునేవీలు లేకుండా ముందు జాగ్రత్తగా ఇనుప కంచెను ఏర్పాటు చేశారు. ఈ మండ పాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఇఒ ధర్మారెడ్డి అనంతరం మీడియాప్రతిని ధులతో మాట్లాడారు. అలిపిరి వద్ద అతిపురాతన రాతిమండపం ప్రస్తుతం శిథిలావస్థకు చేరిందని, దీన్ని మర మ్మతులు చేపట్టే వీలుకూడా లేద న్నారు. నడకమార్గంలో కుడివైపు ఉన్న ఈ రాతిమండపాన్ని గతంలో ఒకసారి మరమ్మతుచేశారన్నారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకోవడంతో పూర్తిగా తొలగించి పునర్నిర్మాణంచాలని టిటిడి నిర్ణయించిందన్నారు. ఇందులోని రాతి స్తంభాలు, పై కప్పు రాతిబండలు పున ర్నిర్మాణంలో ఉపయోగిస్తా మన్నారు. మండపం వెనుక వైపు గోడ కూడా పూర్తిగా కూలిపోయిందన్నారు. భక్తులు వెళ్ళకుండా ఫెన్సింగ్ వేశారు. 1.36కోట్ల రూపాయలతో ఈ రాతిమండపాన్ని పునర్నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఇఒ చెప్పారు.



## పవన్ కల్యాణ్ వ్యవహార సరళిపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తాం: దగ్గుపాటి పురందేశ్వరి



**విజయవాడ,అక్టోబర్4,ప్రభాతవార్త ప్రతినిధి:** పవన్ కల్యాణ్ వ్యవహార సరళిపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని భారతీయ జనతా పార్టీ దగ్గుపాటి పురందేశ్వరి స్పష్టం చేసారు.ఆయన అక్కడక్కడ సభలో చేసే వ్యాఖ్యలు,ఇతరులకుపై బీజేపీ నేతలెవ్వరూ స్పందించాల్సిన అవసరం లేదన్నారు.బుధవారం ఆమె మీడియాతో మాట్లా డుతూ పొత్తుల విషయంలో ఏ నిర్ణయమైనా తమ కేంద్రనాయకత్వమే తీసుకుంటుందన్నారు.తమది జాతీయ పార్టీ అన్నారు.అప్పటికప్పుడు విధాన నిర్ణయాలు తీసుకోలేమన్నారు.అధిష్టాన నిర్ణ యాలను అనుసరించి ముందుకు సాగుతామన్నారు. పవన్ ఇప్పటికే ఎన్డీఏలో ఉన్నారన్నారు.ఆయన మాత్రం విధాన నిర్ణయాలు తీసుకుంటూ వాటిని బిజెపి అను సరించాలనడం ఎంత వరకు సమంజసమో ఆలోచించాలన్నారు..బీజెపితో కలిసి వెళితే ఓట్లు వస్తాయోరాదోనని,జనసేన నుంచి ఎంత మంది అసెంబ్లీకి వెళతామో గ్యారెంటీ ఇవ్వలేమంటూ పవన్ తమ పార్టీ నేతల సమావేశంలో మాట్లాడిన మాటలపై స్పందిస్తూ నిన్నటి మా కోర్ కమిటీ సమావేశం విజయవాడలో జరిగిందన్నారు.ఈ సమావేశంలో పవన్ మాటలపై స్పందించాల్సిన అవసరం లేదని నిర్ణయించామన్నారు.బీజెపి ఒక నిర్దిష్ట ఆలోచన విధానంతో ఉందన్నారు. రాష్ట్రం లో మా బలం మాకుందన్నారు. పవన్ ప్రతి కామెంట్‌పై ప్రతి కామెంట్ చేసి తాను స్పందించనన్నారు.టీడీపీతో పొత్తు కచ్చితం కావాల్సిందే.మా పార్టీ స్టాండ్ ఏంటనేది అధినాయకత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు.కోర్ కమిటీ సమావేశంలో పార్టీ కీలకనేతలు సోము వీర్రాజు, ఎంపీ జీవీఎల్ నరసింహారావు, మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీ సుజనాచౌదరి, జాతీయ కార్యదర్శి సత్యకుమార్, మాజీ ఎమ్మెల్సీ మాధవ్,కమిటీ సభ్యులు చంద్రమౌళి,రేలంగి శ్రీదేవి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దయాకర్‌రెడి, సీతారామాంజనేయయచౌదరి, శివన్నారాయణ,కాశీ విశ్వనాథ రాజులు పాల్గొన్నారన్నారన్నారు.కోర్ కమిటీ సమా వేశంలో దసరా పండుగకు ముందేపార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు, పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, జాతీయ నాయకుడు సంతోష్ పాల్గొంటారని తెలిపారు.

# విశాఖ సీమెన్స్ స్కిల్ సెంటర్‌కు ప్రధాని ఫొటో, పేరుతో బోర్డు ప్రత్యక్షం

### లేదన్న స్కిల్‌సెంటర్‌కు బోర్డు ఎలా పెట్టారో సిఎం నోరు విప్పాలి

### తనను తాను కాపాడుకునే యత్నంలో జగన్‌రెడ్డి

### మీడియాతో టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

**అమరావతి, అక్టోబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్ర బాబుపై పెట్టిన అక్రమ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కోర్టుల్లో వైకాపా ప్రభుత్వానికి మొట్టికాయలు తప్పవని భావించి జగన్‌రెడ్డి కొత్తకొత్త తుగ్లక్ ఐడియాలకు తెరలే పారని తెదేపా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మండి పడ్డారు. వైజాగ్‌లోని ఆంధ్రాయూనివర్సిటీలోని సీమెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బోర్డును తీసేసి ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన (పిఎంకేవీవై) అనే బోర్డును తగిలించారని ఆమెపేర్కొన్నారు. బుధవారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో పలు విష యాలను ప్రస్తావించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు తప్పని చెప్పిన వైకాపా ప్రభుత్వం పిఎంకేవీవై పేరు ఎలా పెట్టిందన్నారు.. ప్రధానమంత్రి పేరు పెట్టటానికి మేం వ్యతిరేకం కాదని, నిన్నటివరకు రాష్ట్రంలో ఎక్కడా స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ లేదని చెప్పిన జగన్‌రెడ్డి ప్రభుత్వం నేడుఅదే సెంటర్‌కు ప్రధాని పేరుఎలా పెట్టారని ప్రశ్నించారు.. స్కిల్‌ను స్కామ్ అని, రాష్ట్రం మొత్తం మీద ఒక్క స్కిల్ సెంటర్ కూడ ఏర్పాటు చేయలదేని, ఇపుడు అదేసెంటర్లకు ప్రధాని పేరు, ఫొటోపెట్టడం విడ్డూరం కాదా? అని అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటుచేసిన స్కిల్ సెంటర్లలోఒక్క పరికరరం పెట్టలేదని అన్నారని, ప్రధాని పేరు, ఫొటోపెట్టారు, కేబినేట్ ఆమోదం లేదన్నారు. ప్రధాని పేరు, ఫొటో పెట్టారన్నారు. మనీ లాండరింగ్ జరిగిందన్నారు. ప్రధాని ఫొటో, పేఉ పెట్టారరి, ఒప్పందాలకు, జీవోలకు పొంతన లేదన్నారు. ప్రధాని ఫొటో, పేరు పెట్టారని చెప్పారు.. జగన్‌రెడ్డి మతలబులు ప్రజలకు తెలిసిపోయిందన్నారు. అవినీతి కేసుల్లో కూరుకుపోయిన జగన్‌రెడ్డికి కేంద్రప్ర భుత్వాన్ని ప్రశ్నించే దమ్ము లేదన్నారు.చంద్రబాబు నాయుడు మచ్చలేని చంద్రుడుగా, కడిగిన ముత్యంలా తిరిగి వస్తున్నారని జగన్‌రెడ్డి వణికిపోతున్నారని అన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులోఎటువంటి అవినీతి జరగలేదని నిజాన్ని తలంచిన జగన్‌రెడ్డి, ప్రధానమంత్రి ఫొటో పెట్టుకుని తనను తాను కాపాడుకునే ప్రయత్నంలో భాగమే విశాఖలో సీమెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు పిఎంకేవివై బోర్డు తగిలించారని చెప్పారు. 31 కేసుల్లో జగన్‌రెడ్డి ఇరుక్కుని, ఆ కేసుల్లో పదేళ్లుగా బెయిల్‌పై తిరుగుతూ, కేంద్ర ప్రభుత్వఆశీస్సులు లేకపోతే,నిలవనీడలేని జగన్‌రెడ్డి కేంద్రాన్ని ప్రసన్నం చేసుకునే పనిలోపడ్డారన్నారు. స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌పై కనీస అవగాహన లేనిమంత్రులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని అనురాధ ధ్వజమెత్తారు. పోలవరానికి ఎన్ని గేట్లు ఉంటాయో తెలియని మంత్రి కాపులను ఇష్టమొచ్చినట్టు దుర్భాషలాడుతున్నారని దుయ్య బట్టారు. స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌పై ఇష్టాను సారంగా మాట్లాడుతున్న మంత్రులు నేడు విశాఖ ఆంధ్రా యూనివర్సిటీలోని సీమెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెం టర్‌కు బోర్డు ఎందుకు మార్చారో ప్రజలకు చెప్పాలని అన్నారు.



ఇక్కడి పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో పలు విష యాలను ప్రస్తావించారు.



బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో టిడిపి నూతన ఆడియో సాంగ్ సిడిని విడుదల చేసిన అచ్చెన్నాయుడు, దేవినేని ఉమా, వర్ల రామయ్య, తదితరులు

# చంద్రబాబుకు మద్దతుగా పెరుగుతున్న ప్రజాఉద్యమం

### నూతన ఆడియో సిడి ఆవిష్కరణలో అచ్చెన్నాయుడు

**అమరావతి, అక్టోబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్ర బాబును ఈ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి అన్యాయంగా జైలులోపెట్టిందని, ఎలాంది ఆధారాలు లేకుండా ఈ చర్యకు పాల్పడిందనే విషయాన్ని ప్రజల్లోని మరింత బలంగా తీసుకెళ్లాలని ఎపి టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు అన్నారు. ప్రభుత్వ అరాచాలపై పోరాడాలని పార్టీశ్రేణులకు ఆయన విజ్ఞప్తిచేశారు. బుధవారం ఇక్కడి పార్టీకార్యాలయంలో ప్రఖ్యాత రంగస్థల కళాకారుడు,తెదేపా నేత గుమ్మడి గోపాల కృష్ణ రచించి, స్వరపరిచిన గీతం ఆడియో ఆవిష్కరణ సిడిని అచ్చెన్నా యుడు విడుదలచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తమ అధినేత జైలులో ఉన్నారని తెలిసి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు రోడ్లపైకి వచ్చిన నిరసర దీక్షలు చేపడు తున్నారు. రాష్ట్రంలోజరుగుతున్న ప్రజాస్వామ్య ఉద్యమాన్ని మరింత ఊపునిచ్చేలా ఈ పాట ఉందని, అందుకు గుమ్మడి గోపాల కృష్ణను పార్టీ తరపున అభినం దిస్తున్నామని అన్నారు.తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ నాయకులు పట్టాభి,ఎమ్మెల్సీ అశోక్‌బాబు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ, గుమ్మడిగోపాల కృష్ణ, పార్టీ మీడియా కోఆర్డి నేటర్ దారపనేని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మంచం పట్టిన 'ఉప్పివలస'

### డయేరియా విజృంభణతో వణికిపోతున్న బాధితులు

### రోజురోజుకు ప్రబలుతున్న వ్యాధి

### పట్టించుకోని ఆరోగ్య సిబ్బంది



ఉప్పివలస గ్రామం

**శ్రీకాకుళం జిల్లా (రణస్థలం), అక్టోబరు 4 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గ పరిధిలో రణస్థలం మండలంలోని ఉప్పివలస గ్రామంలో గత



వ్యాధి బారిన పడిన వృద్ధులు లోడగల సోములు, కోండ్రు సూరప్పడు

15రోజులుగా డయేరియా విజృంబిచండంతో ప్రజలు భయాందోళన చెందు తున్నారు. వ్యాధి బారినపడ్డ వారికి వాంతులు, విరోచనాలు ఎక్కువ కావడంతో వారంతా ప్రైవేటు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. సుమారు 250కుటుం బాలున్న ఈ గ్రామానికి అమడదూరంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆరోగ్య శిభిరాల జాడ కనిపించడం లేదున్న ఆరోపణలు ఉన్నాయి. గ్రామంలో అధిక సంఖ్యలో రోగులు డయేరియాతో బాధపడుతున్నా ఆరోగ్య సిబ్బంది మాత్రం నిర్లక్ష్యాన్ని వీడడం లేదని బాధితులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో లోడగల సోములు, కోండ్రు సూరప్పడు, నక్కెట్ల ఆదిలక్ష్మి, పిట్ట ఆదిలక్ష్మి, బూర తవుడు, యడ్ల ఈశ్వరమ్మ, బొంతు విజయ్‌తో పాటు అనేక మంది వృద్ధులు, చిన్నారులు ఈ వ్యాధి బారిన పడి బాధపడుతున్నారు. రోజురోజుకు ఈ వ్యాధి ప్రబలడంతో బాధితులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధం గా డయేరియా గ్రామాన్నిచుట్టుముట్టడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇంత జరుగుతున్నా వైద్యశాఖ సిబ్బంది కేసుల గురించి ఆరా తీయడంలేదు. **రూ.వేలల్లో ఖర్చు:** డయేరియా బాధితులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించడంతో వ్యాధి చికిత్స కొరకు రూ.వేలల్లో ఖర్చు అవుతోందని బాధితులు వాపోతున్నారు. వ్యాధి తీవ్రతను బట్టి ఆసుపత్రుల్లో ఫీజు మరింత అధికంగా ఉంటున్నాయని వారు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. **పట్టించుకోని ఆరోగ్య సిబ్బంది:** ఉప్పివలస గ్రామంలో డయేరియాతో గ్రామస్తులు బాధపడుతుంటే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఏమీ పట్టనట్లుగా ఉంటున్నారని బాధితులు వాపోతున్నారు. గ్రామంలో ఉన్న ఆశా, ఎఎన్ఎంలు డయేరియాతో బాధపడుతున్న వారి నుంచి ఆరోగ్య పరీక్షలు చేయించడం సమస్య తీవ్రంగా ఉంటే మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయడం లాంటివి చేయాలి. కాని ఇవేమి పట్టనట్లుగా వ్యవహిస్తున్నారు. ప్రజల ఆరోగ్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వంటి మహోన్నత కార్యక్ర మాలను అమలు చేస్తున్నా అవి అధికారులు అచరణకు నోచుకోవడం లేదు.

**గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి:** గ్రామంలో రోజురోజుకు డయేరియా ప్రబలుతోందని గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వ్యాధి బారిన పడ్డ వారికి మెరుగైన వైద్య సేవలందించాలని ఉప్పివలస గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# తీరప్రాంతంలో విద్యారంగానికి మరింత వెలుగు

**నరసాపురం అక్టోబర్ 4 ప్రభాతవార్త :** నరసాపురం తీరప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టిందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురంలో ఆక్వా యూనివర్శిటీ రూ.400 కోట్లతో ఏర్పాటుచేయడం జరుగుతోందని తరగతులు ప్రారంభమయ్యాయని దగ్గులూరులో మెడికల్ కళాశాల నిర్మాణంలోవుందని ఈ ప్రాంతంలో నాలుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు డిగ్రీ కళాశాల వచ్చాయని తెలిపారు. గతంలో ఒక్క వైఎన్ కళాశాల మాత్రమే వుండేదని ఇప్పుడు అనేక విద్యాసంస్థలు రావడంతోపాటు అంతర్జాతీయంగా స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల గొప్ప గుర్తింపును పొందిందన్నారు. స్వర్ణాంధ్ర కళాశాల గ్రాడ్యేషన్‌డే సందర్భంగా బుధవారం సాయంత్రం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం విద్యను అభవృద్ధి చేయడం ఎల్.కెజి నుండి పి.జి విద్యార్ధి వరకు విదేశాలకు వెళ్లి చదువుకునే విద్యార్ధులకు అనేక అవకాశాలనిస్తోందని యువత వీటిని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి వెన్నంటి ముఖ్య మంత్రి వున్నారనే భరోసా కల్పించారన్నారు. జెఎన్‌టియు వైస్ ఛాన్సలర్ జి.వి.ఆర్ ప్రసాదరాజు, నాస్కాం వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ శ్రీనివాసన్, కళాశాల ప్రెసిడెంట్ కొండేటి సత్యనారాయణ, గవర్నింగ్ బాడీ సభ్యులు అడ్డాల శ్రీహరి, కొండవీటి త్రినాధస్వామి, ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, మున్సి పల్ చైర్‌పర్సన్ వెంకటరమణ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్ధులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్‌లను ప్రదానం చేసారు.



జ్యోతి వెలిగించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

# ఫైబర్‌నెట్ ప్రాజెక్టు నాశనానికి కుట్రలో అసలు దోషి జగన్

### 524 కిలోమీటర్ల ఫైబర్ ఆప్టిక్ కేబుల్‌ను కత్తిరించేశారు


### కుట్రల అమలుకోసమే అనర్హుడైనా.. గౌరీశంకర్‌ను ఇడిగా నియమించారు

### ఆయనను ఎపి సిఐడి ఏనాడైనా విచారించిందా?

### చంద్రబాబు, లోకేష్‌లపై ప్రభుత్వం బురదజల్లే యత్నం

### మీడియా ఎదుట టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు పట్టాభి వీడియో చిత్ర ప్రదర్శన

**అమరావతి, అక్టోబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు అతితక్కువ ఖర్చుతో ఫైబర్‌నెట్ ప్రాజెక్టును పూర్తిచేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని, అలాంటి గొప్ప ప్రాజెక్టులోభాగంగా రాష్ట్రవ్యాప్తంగా వేసిన 24వేల కిలోమీటర్ల ఫైబర్ ఆప్టిక్ కేబుల్‌లో, 524 కిలోమీటర్ల కేబుల్‌ను కుట్రపూరితంగా కత్తిరింపునకు జగన్‌రెడ్డి 2019 నవంబర్‌లో శ్రీకారం చుట్టారని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడినడ పట్టాభిరామ్ అన్నారు. బుధవారం తెదేపా జాతీయ కార్యాలయంలో మీడియా సమావేశంలో విడియో ప్రదర్శన నిర్వహించారు. జగన్‌రెడ్డి చెప్పిన ఈ పనిని చక్కబెట్టటానికి ఎపి ఫైబర్ నెట్‌లోఈడిగా వ్యవహరించిన అంజయ్య, ఈ మెయిల్స్ ద్వారా తన కింది అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సమాచారాన్ని ఇప్పటికే తెలియజేశామని అన్నారు. ఆది నుంచి జగననరెడ్డి ఫైబర్ నెట్ ప్రాజెక్టుపైఎంత విద్వేషంతో ఉన్నారోచెప్పటానికి ఈ పరిణామాలే నిదర్శనమని అన్నారు.. ఫైబర్ నెట్ ప్రాజెక్టుపై బురద జల్లటం కోసం ఏదోరకంగా దానిలో అవినీతి జరిగిందని నిరూపించి దానిలోచంద్రబాబు పాత్ర ఉందని నిరూపించటం కోసం, జగన్‌రెడ్డి వైర్లు కత్తిరించి మరీ పడుతున్న అవస్థలను కొద్దిరోజుల క్రితంమీడియా ముందు ఉంచటం జరిగిందన్నారు. దానిపైజగన్‌రెడ్డి పత్రిక ఫైబర్‌నెట్ కేబుల్ కత్తిరించినమాట వాస్తవమేనని, అయితే కత్తిరించిన కేబుల్‌ను ఒక రహస్య ప్రదే శంలో భద్రపరిచామని హాస్యాస్పదంగా 'ఫ్యాక్ట్ చెక్' పేరుతో రాసుకొచ్చారన్నారు. అదేవిధంగా ఇటీవల హైకోర్టు ప్రభుత్వమే స్వయంగా ఫైబర్‌నెట్ కేసులో లోకేష్ నిందితుడు కాదని తేల్చిందన్నారు. మరి అలాంటపుడు నేటివరకు అకారణంగా తమ నీలి మీడియలో లోకేష్‌పై దేనికి బురదజల్లారో పాలకులు సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబు వేయించిన ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్‌ను జగన్‌రెడ్డి కత్తిరించటం కుట్రలోఒక కోణమైతే, మరోరాజకీయ కుట్ర ఏంటంటే,, జగన్‌రెడ్డి సిఎం హోదాలో ఈ ప్రాజెక్టును నిర్వీర్యం చేయటానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఎపి ఫైబర్ నెట్ లిమిటెడ్‌కు బిజినెస్ అపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా సిగ్నమ్ కంపెనీకి చెందిన గౌరీశంకర్‌ను ఎటువంటి అర్హత లేకపోయినా జగన్‌రెడ్డి ఏకుట్రలో భాగంగా నియమించారని పట్టాభి ప్రశ్నించారు..ఆయన అనకున్న విధంగా ఫైబర్ నెట్ ప్రాజెక్టుపై, చంద్రబాబు, లోకేష్‌పై బురదజల్లటానికి గౌరీశంకర్ తనకు పనికొస్తాడనే జగన్‌రెడ్డి..ఎలాంటి అర్హతలు లేకపోయినా అతనిన ఫైబర్‌నెట్ ప్రాజక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమించారని పట్టాభి ఆరోపించారు. గౌరీశంకర్‌ను ఈడిగా నియమిస్తూ అదేశిచ్చిన ఫైల్‌ను ప్రభుత్వంలోని కొంతమంది ఉన్నతాధికారులు స్వయంగా సిద్ధంచేసిసంతకాలు పెట్టిమరీ జగన్‌రెడ్డి వద్దకు పంపించారని పేర్కొన్నారు. అసలు అర్హతలు లేని గౌరీశంకర్‌ను ఈడిగా ఎందుకు నియమించారనే దానిపై ఎపి సిఐడి ఎపుడూనా ఆలోచన చేసిందా; ఆ గౌరీశంకర్‌ను పిలిచి విచారించిందా? అని సూటిప్రశ్న వేశారు. గౌరీశంకర్‌తన దరఖాసుతలో పొందుపరిచిన డిగ్రీ పట్టా బోగస్ అని బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం, ఆగ్ర వారు తేల్చిచెప్పారన్నారు.తపుడు సర్టిఫికెట్లు సమరిపంచిన గౌరీశంకర్‌ను, అనర్హుడైన అతన్ని ఏరికోరి ఫైబర్‌నెట్ ప్రాజెక్టు ఈడీగా నియమించిన సిఎంను సిఐడి ఎందుకు విచారించదని అన్నారు. ఎపిలో ఏర్పాటైన ఫైబర్‌నెట్ ప్రాజెక్టుకు ప్రముఖుల ప్రశంసలు దక్కాయని అలాంటి ప్రాజెక్టును కుట్రపన్ని ఈ ప్రభుత్వం నాశనం చేసిందని పట్టాభి దుయ్యబట్టారు. ఫైబర్ నెట్‌పై చేస్తున్న తప్పుడు ప్రచారం, కుట్రలను ఆంధ్రా ప్రజలు గ్రహించాలని ఆయన సూచించారు.







# ప్రజాకోర్టులో వైఎస్సార్సీకి గుణపాఠం తప్పదు

### తిరుపతిలో టిడిపి నేతల వినూత్న నిరసన

**తిరుపతి,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయ కక్షతో వైసిపి ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులు తెలుగుదేశంపార్టీని ఏమీ చేయలేవని, ప్రజా కోర్టులో వైసిపికి గుణపాఠం తప్పదని ఆ పార్టీ నాయకులు వ్యాఖ్యానించారు. నియంత జగన్ ప్రభుత్వం తమను భయపెట్టాలని చూస్తే తాము అంతకంతకూ రెచ్చిపోవలసి వస్తుందని అన్నారు. బుధవారం తిరుపతిలోని పాతమున్సిపల్ కార్యాలయం వద్ద బాబుతో నేనే కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు సుగుణమ్మ, నరసింహ యాదవ్, ఆర్‌సి మునికృష్ణ, సూరాసుధాకర్‌రెడ్డి, కంకణాల రజినీకాంత్‌నాయుడు, పనబాక లక్ష్మి, మబ్బు దేవనారాయణరెడ్డి, వట్టికుంట చినబాబు, ఊట్ల సురేంద్ర నాయుడు, శింగంశెట్టి సుబ్బరామయ్య, పులిగోరు మురళి, రామ్మూర్తి రాయల్, బుల్లెట్‌రమణ, బ్యాంకు శాంతమ్మ, మనోహరాచారి, ఆనంద్‌గౌడ్, హేమంత్‌రాయల్ తదితరులు తబల, సన్నాయి. వాయిద్యం, నాదస్వరం తదితర వాటితో వినూత్నం గా వైసిపి ప్రభుత్వంపై నిరసన తెలిపారు.టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టు జగన్ కుట్రకక్షపూరిత పాలనకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, తగిన సమయంలో గుణపాఠం చెబుతారన్నారు. సిఎం జగన్ మాత్రంతాననుకున్నది నెరవేర్చే దిశగా ముందుకు సాగడం శోచనీయమన్నారు.

# వందేళ్ల చరిత్ర ఉన్న బ్రిడ్జి కూలడానికి సిద్ధం

**బొబ్బిలి:అక్టోబర్4ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పారిధి గ్రామం వద్ద వేగావతి నదిపై బ్రిడ్జి 1934లో బ్రిటీష్ వారితో నిర్మింపబడ్డాది.ఆ బ్రిడ్జి ప్రస్తుతం కూలడానికి సిద్దంగా ఉంది .వందేళ్ళ చరిత్ర ఉన్న బ్రిడ్జి ఇలా శిదిలావస్థకు చేరుకొన్న రివర్స్ లెండరింగ్ పేరుతో అధికార్లు , ప్రజాప్రతినిధులు తాత్సర్యం చేస్తున్నారు. ప్రయాణికుల గుండెళ్ళు గుబులు పుట్టిస్తూన్నరే తప్ప నూతన బ్రిడ్జి నిర్మించే యందకు సాహసించకపోవడంతో లక్ష్యల సంఖ్యలో వాహానాలు అంతర్ రాష్ట్రాలనుంచి వచ్చే పోయే వాహానాలు ఏక్షణం ఏమి జరుగుతుందనే వారు వాపోతున్నారు. ఒరిస్సా- ఆంధ్ర రాష్ట్రాలకు ఈ బ్రిడ్జిగత సంవత్సరం రిపేర్లుకోసం 40లక్షల వెచ్చించి తాత్కాలిక మరమ్మత్తులు చేసారు. ఇటీవల కురిసిన వర్షాలకు , బారీ వాహానం వాల్ డీకొట్టడంతో బ్రిడ్జి క్రిందున్న ఇనుప దూలాలుకు వంకర ఏర్పడింది. ఈవిషయం స్థానిక పోలీసులు తెలుసు కొని డిస్పీశ్రీదర్, స్థానిక ఎమ్మెల్యే వెంకట చినప్పలనాయుడు, జిల్లా రహదారులు అండ్ బంగ్లా ఇంజనీరు ఎన్ వి రమణ , మండలపార్టీనాయకులు, శంబంగి వేణుగోపాలనాయుడు వచ్చి బ్రిడ్జిని పరిశీలించి తక్షణ చర్యలు చేపడుతున్నారు. ఈబ్రిడ్జి నిర్మాణకు 2017లో అప్పటి గణుశాఖ మంత్రి సుజయ కృష్ణారంగారావు నిధులు 10కోట్లు మంజూరి చేసి శిళా ఫలకంవేసారు. వైఎస్‌ఆర్ ప్రభుత్వం రివర్స్ టెంటరింగ్ పేరుతో2022లో 11మంజూరి చేసి శిలాఫలకంవేసి రీడిజన్ పేరుతో పనులు ప్రారం భించలేదు. ప్రస్తు వాహాలు దారి మళ్ళించి రిపేర్లు చేపడతామని అధికార్లు తెలియజేసారు. ఇకనైనా నూతన బ్రి డ్జి నిర్మించాలని ప్రజలు కోరుచున్నారు.




CSB Bank
Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 11th October 2023 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 03-10-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | VIJAYAWADA | CHINTHA SUKANYA | 3901798 | 1 | 14959.91 | 4.4 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

KRISHNA | 05 October 2023

వార్త

బలహీనమైన మనసు సంపద కిందనేగాక, పేదరికం కింద కూడా కృశించిపోతుంది.

- హేర్

# నేర రాజకీయాలను నిరోధించలేరా?

రాజకీయ నాయకులు వచ్చే ఎన్నికల గురించి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల గురించి మధనపడుతుంటారు. కాలానుగుణంగా చోటు చేసుకున్న మార్పులు, ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కారం వైపు ఎలా అడుగులు వేయాలో రాజనీతిజ్ఞులు ఆలోచిస్తుంటే పరిష్కారంవైపు చూస్తూనే రాజకీయపరంగా ఎలా ప్రయోజనం పొందాలి? ఎలా ఉపయోగించుకోవాలి? అని రాజకీయనాయకులు తపనపడుతుంటారు. ఇదేదో ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు. ఏనాటి నుంచోఉంది. అప్పట్లో రాజకీయ నాయకుల ఆలోచనలు ఎలావున్నా తమ వ్యూహాలను, అభిప్రాయాలను అంతరంగాల్లో దాచుకొని విశాల హృదయంతో సమాజ సమస్యల పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నట్లు కన్పించేవారు. ఏనాటి నుంచో నేరస్తులను రాజకీయాల దూరంగా ఉంచాలని అన్ని పార్టీల నేతలు ఎలుగెత్తి చాటుతూనే ఉన్నారు. మనసులో ఎలావున్నా అందరు నేతలు నేరచరితుల పట్ల వ్యతిరేక వైఖరిలో ఉన్నట్లు కన్పిస్తుంటారు. కానీ ఆచరణకు వచ్చేసరికి నేరచరితులను అడ్డుకునేందుకు ప్రయత్నం చేయకపోగా రెడ్‌కార్పెట్ వేసి స్వాగతం పలుకుతున్నారు. అందుకే నేరచరితులు అవకాశాలను బట్టి ఆయా పరిస్థితులకు అనుగుణంగా ఆయాపార్టీల్లో చేరి ప్రజాప్రతినిధులుగా ఎన్నికై మంత్రులుగా ఎదిగినవారు కూడా ఉన్నారు. ఈ విషయంలో దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా నాలుగేళ్ల క్రితమే తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. కొన్ని మార్గదర్శకాలను కూడా సూచించింది. తీవ్రమైన క్రిమినల్ కేసుల అభియోగాలను ఎదుర్కొంటున్నవారిని ఎన్నికల్లో పోటీకి అనర్హులను చేసే విషయంలో పార్లమెంటులో చట్టం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. దేశ అత్యున్నత న్యాయస్థానం 2019 సెప్టెంబరులో వ్యాఖ్యానించింది. భారతదేశంలో నేరమయరాజకీయాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారకముందే పార్లమెంటు చట్టం తెస్తుందనే విశ్వాసం తమకు ఉందని సుప్రీం వెల్లడించింది. క్రిమినల్ కేసుల్లో అభియోగాలు నమోదైన దశలోనే అనర్హతవేటు వేయాలని పబ్లిక్ ఇన్‌ట్రెస్టెడ్ ఫౌండేషన్ సంస్థ బిజెపి నాయకుడు అశ్వనీకుమార్ ఉపాధ్యాయ తదితరులు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ విచారిస్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పలువ్యాఖ్యలు చేశారు. ఈ కేసు సందర్భంగా తీర్పు చెబుతూ నేరస్తులు రాజకీయాల్లోకి ప్రవేశించకుండా కొత్త చట్టం కోసం భారత ప్రజలు ఎదురుచూస్తున్నారన్నది ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధమైన పాలనలో జీవించాలని ఆకాంక్షతో సమాజం ఎంతో ఆశలు పెట్టుకున్నదని ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. అంతేకాదు రాజకీయాలు నేరమయం కావడంతో ప్రజాస్వామ్యవెన్నులో వణుకు పుట్టిస్తుందని రాజ్యాంగపరమైన ఆదర్శాలను దెబ్బతీస్తున్నదని చివరకు ప్రభుత్వ మూలాలపై కూడా దాడి చేసే అవకాశాలున్నాయని రాజకీయాల్లోకి నేరచరితులను నిషేధించడం ద్వారానే దీనికి అడ్డుకట్టవేయవచ్చునని అభిప్రాయపడింది. అర్థబలం, అంగబలం అన్నింటికంటే గొప్పశక్తులుగా మారినప్పుడు దేశం నష్టపోతుందని ఈ విషయంలో చట్టం చేయాల్సిన బాధ్యత పార్లమెంటుకే వదిలిపెట్టింది. ఆ సందర్భంగా కొన్ని మార్గదర్శకాలు సుప్రీం జారీ చేసింది.కానీ నేర చరితులను రాజకీయాల్లోకి అడుగుపెట్టకుండా నిరోధించలేకపోతున్నారు. ఇప్పుడు ఎలక్షన్ కమిషన్ మరొక అడుగు ముందుకు వేసి నేరచరిత్ర ఉన్నవారిని అభ్యర్థులుగా ఎంపిక చేసిన పార్టీలు ఎందుకు వారిని తమ పార్టీ తరపున పోటీకి నిలబెడుతున్నారో వివరించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.ఇలా ఎన్నో సూచనలు, నిబంధనలు పెడుతున్నా నేరచరితుల ప్రవేశాన్ని అడ్డుకోలేకపోతున్నారు. వాస్తవంగా చూస్తే 1960 దశకంలో నేరచరితులను పక్కన కూర్చోబెట్టడానికి కూడా భయపడుతూ ప్రజలు ఏమనుకుంటున్నారోనని జంకు ఆనాటి నేతల్లో ఉండేది. కాలంతోపాటు పరిస్థితులు మారిపోయాయి. నేరచరితులు నేరుగా ప్రత్యక్ష రాజకీయాల్లో దిగే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఎన్నికల సమయంలో నేరచరితులను దూరంగా పెట్టాలనే విషయం అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఒకదశలో ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఆనాడు కొన్ని స్వచ్ఛంద సంస్థలు కొందరి పేర్లుకూడా ప్రకటించారు. కానీ పార్టీలు వారికి టిక్కెట్లు ఇవ్వకుండా ఉండలేకపోయాయి. ఎప్పటికప్పుడు ఎన్నిమాటలు చెప్తున్నా రాజకీయాల్లో నేరచరితులు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. మొన్న రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసిన ఎంపిలు, ఎమ్మెల్యేల్లో 43శాతం మందికిపైగా క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్‌రిఫామ్స్, నేషనల్ ఎలక్షన్ వాచ్ పేర్కొన్నాయి. 28 శాతం మందికిపైగా తీవ్రమైన క్రిమినల్ కేసులు నమోదయ్యాయని తెలిపాయి. మొత్తం నాలుగువేల ఏడువందల యాభై తొమ్మిది మంది ఎంపిలు, ఎమ్మెల్యేల ఆస్తుల వివరాలు సంయుక్తంగా పరిశీలించి నివేదిక రూపొందించాయి. ఆంధ్రప్రదేశ్‌లో 175 మంది ఎమ్మెల్యేలు కానీ, 174 మంది ఎమ్మెల్యేల అఫిడవిట్‌లు పరిశీలించినా95మందిపై క్రిమినల్ కేసులున్నాయని, 54మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులున్నాయి.తెలంగాణలో 119 ఎమ్మెల్యేలకుగాను 72 మందిపై క్రిమినల్ కేసులుండగా 47మందిపై తీవ్రమైన నేరారోపణలతో కేసులు నమోదయ్యాయి. ఇప్పటికైనా అన్ని పార్టీలు రాజకీయాలకు అతీతంగా మనసుపెట్టి ఆలోచించాల్సిన తరుణమిది.నేరచరితులను నిరోధించకపోతే విజృంభించి రాజకీయాలను శాసించేస్థాయికి చేరుకుంటే ప్రజాస్వామ్యమే అపహాస్యం పాలవుతుంది.

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.



రహీమ్‌ఖాన్

గురువులేని బడి, దేవుడు లేని గుడి, మనసులేని మనిషి సమానం.



సత్యసాయి బాబా

# ప్రజావాక్కు



## డబ్బులు ఊరికే రావు!

కష్టపడి సంపాదించేవారికి మాత్రమే డబ్బు విలువ తెలుస్తుంది. అక్రమంగా అడ్డదారిలో సంపాదించేవారికి దాని విలువ తెలియదు. డబ్బులు ఊరికే రావనేది అక్షర సత్యం. అది అర్థం అయితే మనం డబ్బుకు విలువ ఇస్తాం. డబ్బులు ఊరికే రావు అనే కనీస అవగాహన జీవితంలో ఉండాలి. డబ్బుది సున్నితమనస్తత్వం. ఆర్థికవ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించాలి. మనం కష్టపడి సంపాదించిన డబ్బును కాజేయడానికి కిలాడీలు,మోసగాళ్లు రకరకాల ఎత్తులువేస్తుంటారు. అందుకే డబ్బును సంపాదిచడం కన్నా దాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.దీన్ని గ్రహించి చేతికి వచ్చిన డబ్బును జాగ్రత్తగా చూసుకోవాలి. మన చేతికొచ్చిన డబ్బుకు తగిన గౌరవం ఇవ్వాలి. ఏమాత్రంనిర్లక్ష్యం వహించినా మనవద్ద నిలవదని గ్రహించాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## నిబంధనలు పాటించాలి

తెలంగాణ రాష్ట్రంలో ఒకటి లేదా రెండు నెలల్లో ఎప్పుడైనా ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉంది. ఈ తరుణంలో కేంద్ర ఎన్నికల సంఘం నేటి నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించే దిశగా తమకసరత్తును ముమ్మరం చేయనుంది. అయితే అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు అందరూ కూడా తమ మీద ఉన్నటువంటి నేరాలకు సంబంధించిన వివరాలను పత్రికప్రకటనల ద్వారా ప్రజలందరికి తెలియచేయాలని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ తీసుకున్న నిర్ణయం హర్షణీయం. దీనివల్ల ఓటు వేసే ప్రజలందరికీ రాజకీయ నాయకుల పూర్తి వివరాలు బహిర్గతం అవుతాయి. అప్పుడు పౌరులందరూ తమకి నచ్చిన అభ్యర్థికి ఓటువేసే అవకాశం ఉంటుంది.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## మహిళా బిల్లు

చట్టసభల్లో మహిళల ప్రాధాన్యత పెంచడం కోసం మొట్టమొదటిసారిగా మొదలుపెట్టింది.రాజీవ్‌గాంధీ ఆ తరువాత పి.వి మన్మోహన్ సింగ్‌లు. అంతేకాని బిజెపి చేసిందేమీ లేదు. పైగా లోక్‌సభలో మహిళా బిల్లు పాస్ కాకుండా ఆ పార్టీ అడ్డుపడింది. ఇంతకాలానికి ఆ పార్టీకి మహిళలపై హఠాత్తుగా ప్రేమపుట్టుకురావడానికికారణమేంటి? త్వరలో జరగబోతున్న ఐదు రాష్ట్రాలఎన్నికలు. తాము ఏం చేసినా ఓటు కోసమేనని బిజెపి మరోసారి రుజువు చేసుకుంది.

-శ్రీదివ్య, హైదరాబాద్

## మత్తు జీవితాలు చిత్తు!

ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంమద్యం అమ్మకాలకు పెట్టింది పేరుగా మారింది. దీనికి ముఖ్యకారణం మద్యం సేవించడం గౌరవప్రదంగాభావించడమే.సంతోషంలోనూ,బాధలోనూ నిత్య నైవేదంగా భావిస్తుంది నేటి యువత. మత్తుపానీయాల వల్ల కుటుంబ కలహాలకుదారితీస్తోంది.మర్యాదలకు భంగం వాటిల్లుతోంది.గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితిమరి దారుణంగా తయారైంది. స్నేహితులతో సరదాగా మొదలై మత్తుకు బానిసలై పలువురిని ప్రోత్సహించి వారిని అదే దారిలో నడిపిస్తోంది నేటి యువత. పాఠశాలస్థాయి నుంచి గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరి దారుణంగా తయారైంది. స్నేహితులతో సరదాగా మొదలై మత్తుకు బానిసలై పలువురిని ప్రోత్సహించి వారిని అదే దారిలో నడిపిస్తోంది నేటి యువత. ఆధునిక సంస్కృతిలో భాగంగా అందరు మొబైల్ ఫోన్‌కు అలవాటుపడి పిల్లల విషయంలో స్వల్ప అజాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు.

-వుప్పాల నవీన్ పటేల్, మహబూబాబాద్‌జిల్లా

## కులగణనం

బీహార్ రాష్ట్రం స్వాతంత్ర్య భారతంలో కులాల లెక్కలు తీసిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. 1931 తర్వాత జనాభా లెక్కల్లో కులం నమోదు కాలేదు. బీహార్ అందుకు పూనుకొని పూర్తి చేసిన జనాభా లెక్కల్ని బహిర్గతపర్చింది.వాటి ప్రకారం ఆ రాష్ట్రంలో 63 శాతం మంది బిసిలు. అందులో 36 శాతం మంది అత్యంత వెనుకబడిన వర్గాలు. సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఎనభైఐదు శాతం మందిని బలహీనులుగా గుర్తించాయి. ఈ తరహా గణన ద్వారా రాజకీయ పార్టీల ప్రాధాన్యతలు మారడం ఖాయం.ఇంతవరకుదేశంలో వెనుకబడినకులాలు 52 శాతంగా ఉజ్జాయింపు లెక్కలున్నాయి. దేశవ్యాప్తంగా కులగణన జరిగితే ఆ శాతం పెరిగే అవకాశం ఎక్కువ. అప్పుడు వాటిననుసరించి విధానాలుఅమలుచేయాలని డిమాండ్స్ పెరుగుతాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## సనాతన ధర్మంపై చర్చెందుకు

తమిళనాడు ముఖ్యమంత్రి కుమారుడు సనాతన ధర్మం గురించి చేసిన వ్యాఖ్యలు రాజకీయం కోసం, ఓటు బ్యాంకు కోసంచేసినప్పటికీ కొంచెం అతిగా అనిపించినప్పటికీ కొంత నిజం లేకపోలేదు.అవన్నీ గాల్లోకి వదిలేయలేదా వదిలేయకపోతే అక్కడ ఉండగలరా?సనాతన ధర్మం నిజంగా గొప్పదే. సూర్యుడిని, చంద్రుడిని గ్రహాలు అనుకునేవాళ్లు చంద్రయానం చేయలేదా? అద్భుతాలు సాధించడం లేదా?

-వి. భాస్కర్‌రావు, బొబ్బిలి

# అదుపుతప్పుతున్న పొదుపు-ఆర్థిక వ్యవస్థ కుదుపు

**ప్రపంచీకరణ ప్రభావంతో వినిమయ సంస్కృతిని ప్రోత్సహించి,ప్రభుత్వాలు ప్రజలలో స్వతహాగా ఉన్న పొదుపు గుణాన్ని నిరుత్సాహపరిచి ఆ పొదుపును ఆర్థికవ్యవస్థలో చెలామణిలోకి తేవడం ద్వారా వృద్ధిరేటును సాధించాలనే లక్ష్యం కుటుంబాల పొదుపు రేటుపై ప్రతికూల ప్రభావాన్ని చూపింది. కుటుంబాల అప్పులు పెరిగి పొదుపురేటు క్షీణించడం సమాజంలో పెరుగుతున్న అసమానతలకు సంకేతం. ద్రవ్యోల్బ ణాన్ని నియంత్రించడం, ఉపాధి అవకాశాలను పెంచడం, వడ్డీ రేట్ల భారాన్ని సామాన్యులపై పడకుండా చూడడం, ప్రజల కనుగోలు శక్తి పెంచేందుకు ప్రత్యామ్నాయ ఆర్థికవిధానాలను అమలుపర్చడం, ద్రవ్యలోటును కట్టడిచేయడం వంటి చర్యలుచేపట్టడం ఆవశ్యకం.**

జి.కిషోర్ కుమార్

దేశస్థూల జాతీయ ఆదాయంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి నికర కుటుంబ పొదుపు 5.1శాతంగా నమోదై 5 దశాబ్దాల కనిష్ఠస్థాయికి పడిపోవడం ఆందోళనకరమైన పరిణామం. మరొక పక్క కుటుంబాల వార్షిక ఆర్థిక అప్పు గత ఆర్థిక సంవత్సరంలో ఉన్న 3.8శాతం కంటే మించి 2022-23 నాటికి 5.8శాతానికి చేరడం కుటుంబాలలో పెరుగుతున్న రుణభారానికి నిదర్శనం. ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక వృద్ధిరేటును లేదా పురోగతిని కుటుంబ ఆదాయరంగం, ప్రభుత్వరంగం, కార్పొరేట్ రంగం అనే ప్రమాణాల ప్రాతిపదికగా నిర్ధారించవచ్చు. కుటుంబాలలో వినియోగిత ఆదాయ ప్రాతిపదికగా పొదుపు సమీకరించబడుతుంది. నగదు, బ్యాంకు డిపాజిట్లు, డెట్ సెక్యూరిటీలు, మ్యూచువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్, ఇన్వెస్ట్‌మెంట్స్, చిన్నమొత్తాల పొదుపు పథకాలు వంటి వాటన్నింటిని కలిపి మొత్తంగా చేసే పొదుపును స్థూల కుటుంబ పొదుపుగా పరిగణిస్తారు. దీని నుంచి వివిధ బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు ఇచ్చిన రుణాలను తీసివేయగా వచ్చేది నికర హౌస్ హోల్డ్ సేవింగ్స్‌గా పరిగణిస్తారు. 2012 నుంచి 2017కు ఆర్థిక వ్యవస్థలో పొదుపుతీరును విశ్లేషిస్తే మొత్తం ఆర్థిక వ్యవస్థ పొదుపులో హౌస్‌హోల్డ్ సెక్టార్ నుంచి 60.93శాతం, ప్రైవేటు కార్పొరేషన్ల నుండి 35శాతం, పబ్లిక్ సెక్టార్ నుంచి 4.7శాతంగా ఉంది. నికర ఆర్థిక పొదుపురేటు 2023 మార్చినాటికి దాదాపు 55శాతం క్షీణించి దేశస్థూల జాతీయోత్పత్తి (జీడీపి)లో 5.15 శాతానికి పడిపోవడం ప్రస్తుతం చర్చనీయాంశమయింది. గడిచిన 50 సంవత్సరాలలో ఇంత తక్కువస్థాయిలో పొదుపురేటు నమోదుకావడం ఇదే ప్రథమం. ఆదాయస్థాయిలో స్తబ్ధత ఏర్పడి ద్రవ్యోల్బణం పెరగటం వలన కూడా ఇటువంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆదాయస్థాయి, పంపిణీ, వినియోగదారుని అంచనాలు, వడ్డీరేటు వంటి అంశాలు వినియోగదారుని అభిరుచులు, ప్రాధాన్యతలు, సంపద నిలువ ఉన్న పరిమాణం, వినియోగిత వస్తువుల పరిమాణం, పన్నుల విధానం, వివిధ వ్యాపార సంస్థలు అమ్మకాలు పెంచుకునేందుకు చేసే ప్రయత్నాలు, వినియోగదారునికి రుణం లభించే విధివిధానాలు వంటి వివిధ అంశాలు కుటుంబ ఆదాయ వినియోగాన్ని, పొదుపును ప్రభావితం చేస్తాయి. కుటుంబాల వినియోగిత అనేది సమకూరే ఆదాయం మీద ఆధారపడే అంశం. వ్యక్తి ఆదాయస్థాయి ఎక్కువగా ఉంటే వినియోగిత పరిమాణం కూడా ఎక్కువగానే ఉంటుంది. వినియోగదారుని ఖర్చులను రూపాయి విలువ, అధిక ధరలు, నిరుద్యోగిత, అందుబాటులో ఉండే ఆదాయం వంటి వివిధ భవిష్యత్ అంచనాలు కూడా ప్రభావితం చేస్తాయి. పొదుపుకు ప్రతిఫలంగా ఇచ్చే వడ్డీరేట్ల ప్రభావం పొదుపుపై ఎక్కువగా ఉంటుంది. ఎక్కువ వడ్డీరేట్లు కొనసాగుతున్న సమయంలో పొదుపు వృద్ధిరేటు కూడా పెరుగుతుంది. ప్రజల అభిరుచులు, వారి సంకల్పం, ప్రాధాన్యతల తీరుతెన్నులు పొదుపురేటును నిర్ధారిస్తాయి. సంపదను పొదుపు చేసి భవిష్యత్ తరానికి అందించాలనే దృక్పథం ఉన్న పాతతరానికి, అందుబాటులో ఉన్న సౌకర్యాలకు, విలాసాలకు ఖర్చుచేయాలన్న కొత్త తరానికి మధ్య పొదుపుగుణంలో చోటు చేసుకున్న వైరుధ్యాల ప్రభావం కుటుంబాల పొదుపు వృద్ధిరేటుపై పడుతోంది. ఆర్థిక వృద్ధి లక్ష్యానికి పొదుపుసూత్రం అనివార్యమని



భావించినపుడు, వృద్ధిరేటు పెరుగుదలలో కుటుంబ పొదుపు ముఖ్యభూమిక పోషిస్తుందనేది వాస్తవం. ప్రభుత్వం ద్రవ్యలోటును పూడ్చుకోవడానికి, ఇతర రంగాల అభివృద్ధికి రేశీయ పొదుపు కీలకం. నోట్ల రద్దు, చిన్నమొత్తాల పొదుపు పథకాలమీద ఉద్దేశపూర్వకంగా వడ్డీరేట్లను తగ్గించడం, కరోనా విపత్తుకాలంలో ప్రజలు నిజ ఆదాయాన్ని కోల్పోవటం, ఇన్సూరెన్స్ వంటి సామాజిక భద్రతా పొదుపు పథకాలపై కూడా జీఎస్‌టి భారాన్ని మోపడం, బ్యాంకు డిపాజిట్ల మెచ్చూరిటీ మొత్తాల మీద ఇన్‌కమ్ ట్యాక్స్ విధించడం వంటి అనేక కారణాల వలన కుటుంబాల పొదుపు రేటు తగ్గుదలకు ఆస్కారం ఏర్పడింది. కుటుంబ ఆదాయం అంటే ఒక కుటుంబంలోని అందరి వ్యక్తుల ఆదాయంగా పరిగణించాలి. రిజర్వ్‌బ్యాంకు గణాంకాల ప్రకారం, జీడీపిలో అప్పును శాతంగా చూసినట్లయితే 2023-5.8శాతం, 2022-3.8శాతం, 2021-3.9శాతం, 2020-3.9శాతం, 2019-4.1శాతంగా ఉన్నది. గతమూడు సంవత్సరాలలో కుటుంబాలు బ్యాంకులలో తీసుకున్న రుణాలను జీడీపిలో శాతంగా చూసినపుడు 2023లో 4.4శాతం, 2022లో 3.3శాతం, 2021లో 3.2శాతంగా ఉంది. కుటుంబాలు తమ వినియోగితా అవసరాలకు అప్పుపై ఆధారపడే పరిస్థితిని ఇది ప్రతిబింబిస్తోంది. కానీ ఒక దేశంలో ఎక్కువ పొదుపు మొత్తాలు ఉంటే ఆ దేశ అభివృద్ధికి ఎక్కువగా ఉంటుందనేది ప్రాథమిక నిర్ధారణ. తూర్పు ఆసియా దేశాలు అభివృద్ధి చెందటానికి ఆయా దేశాలలో పొదుపురేటు ఎక్కువగా ఉండడమే కారణం. చైనాలో ఒకదశలో పొదుపు 50 శాతానికి కూడా చేరింది. కుటుంబ ఆదాయంలో చోటు చేసుకుంటున్న ఈ పరిణామాలు ఆర్థిక వ్యవస్థ యొక్క స్వల్పకాలిక వృద్ధి అంచనాలపై ప్రభావాన్ని చూపే పరిస్థితి నెలకొని ఉంది. అయినప్పటికీ ప్రభుత్వం వినియోగదారులు ఆర్థిక వ్యవస్థమీద పెరిగిన విశ్వాసంతో గృహ, వాహన రుణాలను తీసుకోవడం ప్రారంభించారని, మొత్తం బ్యాంకులు ఇచ్చిన వ్యక్తిగత రుణాలలో రియల్ ఎస్టేట్, వాహన రుణాలు 62శాతంగా ఉన్నాయని, ఇది కేవలం వినియోగదారుని ప్రాధ్యాతలలో వచ్చిన మార్పు తప్ప రుణభారం పెరుగుదల కాదని వాదన చేయడం హాస్యాస్పదం. 2014 సంవత్సరం నుండి 2022 మధ్యకాలంలో హౌస్‌హోల్డ్ సేవింగ్స్ 9.2 శాతం కాంపౌండెడ్ యాన్యువల్ గ్రోత్‌రేటును సాధించాయని, ఇదే సమయంలో జీడీపి 9.55శాతంగా ఉందని కాబట్టి దేశస్థూల జాతీయోత్పత్తిలో భాగంగా హౌస్‌హోల్డ్ సేవింగ్స్‌గా పోలిస్తే దాదాపు స్థిరంగా ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంటోంది. కానీ కుటుంబ పొదుపు వృద్ధిరేటు కుంగుబాటుకు గురైతే, వివిధ రకాల ప్రభుత్వ పెట్టుబడులకు, పథకాల అమలుకు విదేశీ పెట్టుబడులపై ఆధారపడే పరిస్థితులు ఏర్పడుతాయన్న వాస్తవాన్ని విస్మరిస్తోంది. అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభ ప్రభావం నుండి గతంలో దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడినది కూడా దేశ ప్రజలలో ఇమిడి ఉన్న ఈ పొదుపు గుణమే అన్నది గమనార్హం. విదేశ పెట్టుబడులు, స్వదేశీ పొదుపుకు ప్రత్యామ్నాయం కాజాలవు. ప్రపంచీకరణ ప్రభావంతో వినిమయ సంస్కృతిని ప్రోత్సహించి,ప్రభుత్వాలు ప్రజలలో స్వతహాగా ఉన్న పొదుపు గుణాన్ని నిరుత్సాహపరిచి ఆ పొదుపును ఆర్థికవ్యవస్థలో చెలామణిలోకి తేవడం ద్వారా వృద్ధిరేటును సాధించాలనే లక్ష్యం కుటుంబాల పొదుపు రేటుపై ప్రతికూల ప్రభావాన్ని చూపింది. కుటుంబాల అప్పులు పెరిగి పొదుపురేటు క్షీణించడం సమాజంలో పెరుగుతున్న అసమానతలకు సంకేతం. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ఉపాధి అవకాశలను పెంచడం, వడ్డీ రేట్ల భారాన్ని సామాన్యులపై పడకుండా చూడడం, ప్రజల కను గోలు శక్తి పెంచేందుకు ప్రత్యామ్నాయఆర్థికవిధానాలను అమలుపర్చడం, ద్రవ్యలోటును కట్టడిచేయడం వంటి చర్యలుచేపట్టడం ఆవశ్యకం.●

# అవకాశాల లేమితోనే అనర్థాలు!

రావుశ్రీ

ప్రపంచంలో ఏ ప్రాంతంలోనైనా వివిధ సమస్యలకు ప్రధాన కారణం అవకాశాలు లేకపోవడమే. మనిషికి మూడుపూటలా తిండి లేకపోవడమే. దీంతో వలసలు మొదలవుతాయి. తన అవసరతలు తీర్చుకునే క్రమంలో ప్రజలు వివిధ మార్గాలు అన్వేషిస్తూ ముందుకు సాగుతారు. ఈ మార్గాలు మంచివైనా కావచ్చు లేదా అసాంఘిక కార్యకలాపాలు అయినా కావచ్చు. కావునప్రతీ ప్రభుత్వం తన ప్రజల అవసరతలు తీర్చే విధంగా నిర్ణయాలు తీసుకుని సాగాలి. ముఖ్యంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రస్తుతం మనదేశానికి మూడు దశాబ్దాల క్రితం కనుమరుగైన ఖలీస్థాన్ సమస్య నేడు తెర మీదకు రావడంతో మనతోపాటు అనేక దేశాలు దృష్టి సారించే పరిస్థితి. ముఖ్యంగా భారత్, కెనడా దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్య సంబంధాలు కూడా బెడిసి కొడుతున్నాయి. అసలు భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు నుంచే పంజాబ్ ప్రత్యేక దేశంగా ఉండాలనే కోరిక కలిగింది. అయితే ఆ లక్ష్యం ఆదిలోనే ఆనాటి మన మేధావులు అణచివేసారు. తదుపరి పంజాబ్‌ను హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌గా మూడు రాష్ట్రాలుగా ఏర్పాటు చేశారు. దీంతో ఖలీస్థాన్ ఉద్యమం బలహీన పడింది. దీనికితోడు ఆనాటి ప్రభుత్వాలు కృషితో పంజాబ్ రాష్ట్రం అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ, ఆ రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంతో ఖలీస్థాన్ ఉద్యమం మరింత బలహీనపడింది.అ తే 1970-80 మధ్యకాలంలో బింద్రన్ వాలే కార్యక్రమాలు, నాయకత్వంలో ఖలీస్థాన్ ఉద్యమం, ప్రత్యేక దేశంగా వేర్పాటువాదంబలం పుంజుకుంది. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ బ్లూస్టార్ ఆపరేషన్ ద్వారా సైన్యాన్ని పంపి అనేక మందివేర్పాటు వాదులతోపాటు బింద్రన్ వాలే మరణంతో దాదాపు ఖలీస్థాన్ ఉద్యమం తెర మరుగుఅయింది. అయితే ఈ పరిణామాలు చివరికి ఇందిరా గాంధీ మరణానికి కారణం అయ్యాయి. ఆ తరువాత పంజాబ్



రాష్ట్రం అనేక రంగాల్లో వెనుకబడి ఉండడంవలన, గత నాలుగు దశాబ్దాలుగా అనేక లక్షలమంది పంజాబ్ నుంచి వివిధ దేశాలకు వలస వెళ్లారు. ముఖ్యంగా కెనడా,అమెరికా, బ్రిటన్ వంటి దేశాలకు వెళ్లి స్థిరపడ్డారు. ఆయా ఆర్థిక, రాజకీయ రంగాల్లో కీలకంగా మారి, ఖలీస్థాన్ ఉద్యమానికి మద్దతుగా నిలిచారు. ముఖ్యంగా కెనడా దేశంలో సుమారు 8లక్షల మంది పంజాబీలు ఉన్నారు. నేటి కెనడియన్ చట్టసభలో 18 మంది యమ్‌పిలు పంజాబీ వారే. దీంతో కెనడాలో ఏ పార్టీ అయినా అధికారం చేపట్టినా పంజాబీ ఎంపిల సహకారం అవసరం ఉంది. దీంతో పంజాబీలకు మద్దతుగా ఆదేశ ప్రభుత్వాలు నడవవలసిన పరిస్థితి గత నాలుగు దశాబ్దాలుగా ఉంది. భారత్‌కు వ్యతిరేకంగా కెనడాలో పంజాబీలుచేపట్టే ఖలీస్థాన్ ఉద్యమం వంటి కార్యక్రమాలను నియంత్రణ చేయలేనిస్థితిలో కెనడా ప్రభుత్వం ఉండడంతో ఇటీవల కాలంలో ఖలీస్థాన్ ఉద్యమం వంటి కార్యక్రమాలను నియంత్రణ చేయలేనిస్థితిలో కెనడా ప్రభుత్వం ఉండటంతో ఇటీవల కాలంలో ఖలీస్థాన్ ఉద్యమం ఊపందుకుంది. అదే సందర్భంలో వివిధ దేశాలకు వలస వెళ్లిన పంజాబీలు నేడు మనదేశానికి వ్యతిరేకంగా, ఖలీస్థాన్ ఉద్యమానికి మద్దతుగా చేతులు కలుపుతున్నారు. దీంతో మూడు దశాబ్దాల క్రితం కనుమరుగైన ఖలీస్థాన ఉద్యమం నేటి మనదేశానికి పాలకులకు సవాల్‌గా మారనుంది. అయితే ఏదిఏమైనా, మనదేశానికి చేటు తెచ్చే ఏ అంశాన్నినైనా దేశంలోనైనా, దేశం వెలుపలైనా కూకటి వేళ్లతో పెకలించే పనిచేయడమే ప్రస్తుతం మన పాలకులపైఉన్న ప్రాధాన్యతా అంశం. దీనికిఅందరూ సహకరించాలి కూడా. దేశంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆయా రాష్ట్రప్రజలకువిద్య, వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. లేకపోతే వివిధ రాష్ట్రాల్లో కూడా ఇటువంటి సమస్యలు ఉద్భవించవచ్చు.కావున రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా తమ ఆదాయంలో అనగా బడ్జెట్లో నిధులు ఎక్కువగా ఉత్పత్తి రంగాల బలోపేతానికి కృషి చేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. అంతేకాని ఉచితాలకు, ఎక్కువగా సంక్షేమ పథకాలకు ఖర్చు చేయరాదు. ఓట్లు దండుకునే క్రమంలో పాలకులు అవసరతలకు మించి సంక్షేమ పథకాలు ఉచిత పథకాలు అమలు చేస్తున్నారు. విపరీతంగా అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ●

# జి20 నూతన పరిణామాలకు నాంది అవుతుందా?

బి.లలితానంద ప్రసాద్

అంతర్జాతీయ రాజకీయ కూటముల సమావేశాలు సహజంగా ఊహించనలవిగాని ఫలితాలకు, పరిణామాలకు దారి తీయవు. దీనికి మరో తాజా ఉదాహరణ ఇటీవల మన దేశంలో ముగిసిన జి20 సమావేశం. ఇది గతంలో వాటికి ఏ మాత్రం మినహాయింపు కాదు. ఎంతో ప్రయాస పడిన సంప్రదింపుల అనంతరం అతి జాగ్రత్తగా రూపొందించిన సంయుక్త ప్రకటన కూడా గతంలోని ఇలాంటి అనేకములైన ప్రకటనల లాగానే కాలం తన గర్భంలో కలుపుకుంటుంది. ఎంతో మెలకువతో సునిశితమైన పదజాలం ప్రయోగించి తయారు చేసినా ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా పాత్ర ఎవరు కాదనలేనిది. పూర్తిగా సమర్థించలేనిది. అలాగే జి20లోని ఆహ్వానించిన 'ఆఫ్రికన్ యూనియన్' రాబోయే సమావేశాల్లో పాల్గొనవచ్చు. అంతకుమించి ప్రపంచ పరిణామాల్లో దీని ప్రభావం అంతగా ఉండకపోవచ్చు అని నిపుణులు భావిస్తున్నారు. ఈ జి20 సమావేశం మన దేశంలో ఎంత హడావుడి, అట్టహాసం, ఆడంబరంగా, సమర్థవంతంగా చేసినప్పటికీ ప్రపంచ చరిత్రలో ఇది ఏమి మైలురాయి కాబోయేది లేదు అనేది వాస్తవం. అయితే ఈ సమావేశం అనంతరం ప్రపంచ వ్యాప్తంగా మూడు ముఖ్య మార్పులు ఉండవచ్చు. వాటిలో ఒకటి అమెరికాకు ఎంతో కొంత ప్రయోజనకారి కాగలదు. అయితే మిగతా రెండు మాత్రం వారికి మరింత సవాళ్ల విసిరేటి వంటివి. అమెరికా దృష్టిలో వారికి అత్యంత ప్రయోజనకర మార్పు మన దేశం అంతకంతకు శక్తివంతం కావడమే గాక వారికి సన్నిహితం కావటం సర్వదా వారికి మోదం కలిగిస్తుంది. పైగా చైనా, రష్యా అధినేత గైర్హాజరు మన ప్రధానికి అదనపు దౌత్యప్రతిష్ట పెంచింది. మొత్తం సమావేశాల్లో తనంత తానుగా తానే అయి కేంద్ర స్థానం ఆక్రమించారు.అందుకు సందర్భం కూడా అందివచ్చి కలిసివచ్చింది. మన చంద్రయాన్ 3 విజయవంతం కావడంతో మన దేశం అంతరిక్ష ప్రయోగాల్లో విజయవంతమైన అతి తక్కువ ప్రపంచ ఎలైట్ గ్రూప్‌లో చేరటం గమనార్హం, విశేషం. ఈ విజయంతో ఇలాంటి ప్రయోగాలు కేవలం వారికే పరిమితం కాదని నిరూపితమైంది. మన శాస్త్రజ్ఞుల సత్తా ప్రపంచానికి ఎలుగెత్తి చాటినట్లు అయింది. బహు రూపాలలో మన ప్రత్యేకత, ఎదుగుదల అన్ని విధాల అమెరికాకు సానుకూలం. అయితే ఇక్కడ మరో చిక్కుఉంది. ఇదే సమయంలో రెండో ప్రపంచ యుద్ధానంతరం అమెరికాకి గల ఆధిపత్య ధోరణి పట్ల చైనా, రష్యా మద్దతుదారుల వ్యతిరేకత నానాటికి పెరుగుతుంది. కరడు కడుతుంది. వారిఏకైక లక్ష్యం అహంకార పూరిత, ఆధిపత్య, ద్వంద్వ ప్రమాణాల అమెరికా వ్యతిరేక దక్షిణ ప్రపంచ కూటమి ఏర్పరచడం. వీటిలో అనేక బడుగు దేశాలు ఉండటం గమనించదగిన అంశం.రష్యా, చైనాలు దీనిలో భాగంగానే బ్రిక్స్ ప్లస్ ద్వారా జి20,జి7ల ప్రత్యామ్నాయాలుగా ప్రపంచ రాజకీయాలలో తెరపైకి తెస్తున్నారు.ఈ నేపథ్యంలో మన దేశపు ధోరణి,విదేశీ విధాన ప్రక్రియ కీలకమవుతుంది. ఈ పరిస్థితుల్లో మన దౌత్య విధానం యథాస్థితిని కోరుతున్నప్పటికి కొంత చైనా, రష్యాలతో కొన్నిట్ల ఏకీభావం చూపుతుంది.ఈ నేపథ్యంలో మన దేశపు ధోరణి,విదేశీ విధాన ప్రక్రియ కీలకమవుతుంది. ఈ పరిస్థితుల్లో మన దౌత్య విధానం యథాస్థితిని కోరుతున్నప్పటికీ కొంత చైనా, రష్యాలతో కొన్నిట్లో ఏకీభావం చూపుతుంది. అదే సమయంలో అంతిమంగా యథాస్థితిలో కొన్ని సంస్కరణలు ఆశించినా ప్రస్తుతం ఉన్న నిర్మాణాన్ని ధ్వంసం గావించదలచలేదు. అయితే రష్యా, చైనా సాన్నిహిత్యం పెరిగేకొద్దీ చైనా ప్రాబల్యం పెరుగుతుందని,వారి ఎజెండాలో చైనా వాణిజ్య పొత్తుదారులు, ఇండియా మద్దతుదారుల మధ్యదక్షిణ ప్రపంచంలో సాంద్రీకరణ జరగవచ్చని అంచనా వేస్తున్నారు. ఇది అంతిమంగా ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందోఅనేది అంచనాలకు అందని విషయం.వీటికి మించి అంతర్జాతీయంగా ఐరోపా ప్రతిష్ట 'నానాటికీ తీసికట్టు..' అన్నట్లు ఉండటం అమెరికాకి మరింత పెద్ద సవాలుగా మారింది. ప్రపంచ పరిణామ పరిశీలకుల ప్రకారం అక్కడ మందగించిన ఆర్థిక వృద్ధి, జనాభా తగ్గుదల, సైనిక బలహీనతతో పాటు ప్రపంచ రాజకీయాల పట్ల,ఆయా సమూహాల ధోరణిలో తన పాత్రతగ్గిపోవడం, ఢిల్లీ సమావేశం అంతిమ నిర్ణయాలలో గణనీయ పాత్ర లేకపోవడం ఎంతోకాలంగా పట్టించుకోని ఇక పట్టించుకోకతప్పని పరిస్థితి ఏర్పడింది.ఈ సంవత్సరం ఐరోపాకి ప్రపంచంలో అత్యంత విషాదకరంగా పరిణమించింది. దక్షిణాఫ్రికాలో అనేక ప్రాంతాల్లో సాధికారం, ప్రభావంగల ఫ్రాన్స్ గెంటివేయబడింది. ఉక్రెయిన్, రష్యా యుద్ధ కాలంలో ఐరోపా శక్తి సామర్థ్యాలు ఎంతటివో పుతిన్ ప్రపంచానికి తెలిపాడు. టర్కీ విదేశీ విధానం ప్రాథమిక లక్ష్యం యూరోపియన్ యూనియన్లో చేరటం. అలాంటి టర్కీ ఇప్పుడు ఎరికి వెన్ను చూపింది. మధ్య ప్రాచ్యంలో ఐరోపా ప్రాబల్యం అట్టడుగు దిశగా పాతాళానికి చేరింది. ఆటో రంగంలో రారాజు అయిన జర్మనీకి చైనా పోటీదారునిగా ఎదిగింది. ఐరోపాలో పెరుగుతున్న ఇంధన ధరలు అక్కడి పారిశ్రామిక రంగానికి తీరని ఉపద్రవంగా పరిణమించి విపారిశ్రామికంగా(డిఇండస్ట్రియలైజేషన్) పయనింపచేస్తుంది. విశ్వవ్యాప్త ప్రపంచీకరణకు వ్యతిరేక దిశలో 'బ్రెక్సిట్' పేరుతో యూరోపియన్ యూనియన్ నుంచి వైదొలిగిన బ్రిటన్ దాని ఫలితాలను చవిచూస్తూ ఉంది. ఇలాంటి కారణాలు ఎన్ని అయితేనేమి ఐరోపా ఈ సమావేశాలలో పక్కకు వైదొలగి సమావేశాలకు రానటువంటి, పాల్గొనని జింపింగ్, పుతిన్ల గురించే విచ్చేసిన ఐరోపా దేశాల నేతల కన్నా ఎక్కువ పరోక్ష ప్రాతినిధ్యం కలిగి వుండటం జి7 దేశాలతో పాటు ఇతర సునిశిత పరిశీలకులు గమనించారు.అనేక అంతర్జాతీయ సంస్థలలో ఐరోపావారు ఎంతో కాలంగా దామాషామించి ప్రపంచ చట్రంలో అత్యధికంగా ఉండటం అనేక దేశాలవారు అనుచితంగా భావిస్తుంటారు. దీనిపై పునః వివేచన పునఃపంపిణీ జరగాలి అంటున్నారు. అయితే ఇలాంటి విషయాలలో చారిత్రకపరిణామాలను తప్పక పరిగణలోకి తీసుకోవాలి. ఎవరైనా వాటాలు అడిగేముందు, కోరే ముందు, ఆశించటంతో పాటుఅర్హతలు పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది ఎవరికైనా. అంతిమంగా వారి కృషి ఫలితాలు ప్రపంచ మానవాళి అందరికీ అందాలి. దీనికి ప్రతిగా ఐరోపా కోల్పోతున్న ప్రభావాన్ని, ప్రాచుర్యాన్ని ఆసియాలో, ఇతరప్రాంతాల్లో ఎదుగుతున్న ఇతర దేశాలతోసఖ్యతతో అమెరికా తన ఆధిక్యతను, ప్రభావాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తుంది. ఇందులో భాగంగానే ఈ సమావేశంలో ప్రతిపాదించిన రూపొందుతున్న ఐఎంఈసి (ఇండియా, మిడిల్ ఈస్ట్ యూరోప్ ఎకనామిక్ కారిడార్). దీనికి సంబంధించిన కార్యాచరణ, పర్యవసానాలు భవిష్యత్తు కాలం తెలుపుతుంది.ఇది బైడెన్‌కు విషమ పరీక్ష. ఒక పక్క ఇండియాతో కలిసి ఇండో-పసిఫిక్, ఇతర ప్రాంతాల్లో పలు సున్నిత అంశాల్లో మద్దతు ఇవ్వాలి. అవి నూతన సంస్కరణలో భాగం అవ్వాలి. వేగ వంతంగా మారుతున్న ప్రపంచ బహుముఖ పరిణామాలలో ఇది మరింత కష్టం. సంస్కరణలు, మార్పులు ఫలితం ఎలా వున్నపటికీ అమెరికాకి ఐరోపా విశ్వసనీయ చిరకాల పొత్తుదారు. వారితో మరెవరు ఈ విషయంలో పోటీ పడలేరు. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'సీలింగ్ పనులు ముమ్మరం చేయాలి'

విజయవాడ కార్పొరేషన్, అక్టోబరు 4, ప్రభాతవార్త: అంబేద్కర్ స్మృతివనంలో నిర్మాణం జరుగుతున్న ప్రహారీగోడ, లైటింగ్, గ్రానైట్, పాత్‌వే, వాటర్ ఫౌంటైన్, వెహికల్ పార్కింగ్, ల్యాండ్ స్కేపింగ్, గ్రీనరీ, సుందరీకరణ తదితర పనులతో పాటు మ్యూజియం, థియేటర్‌లను సందర్శించి అక్కడ జరుగుతున్న సీలింగ్, ఎలక్ట్రిసిటీ పనులను శరవేగంగా పూర్తి చేయాలని, పెయింటింగ్ పనులను కూడ త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు.



స్వరాజ్య మైదానంలో నిర్మాణంలో ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ స్మృతివనం నిర్మాణం జరుగుతున్న పనులను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు నిర్వహించాలని క్వాలిటీ కంట్రోల్ అధికారులను ఆదేశించారు. అంబేద్కర్ స్మృతివనం పనులు పరిశీలించిన వారిలో క్వాలిటీ కంట్రోల్ అధికారులు, ఎపిఐఐసి అధికారులు, కెపిసి ప్రాజెక్ట్ అధికారులు పాల్గొన్నారు.

# 'చలో తిరువూరు' ను జయప్రదం చేయండి

నందిగామ, అక్టోబరు 4, ప్రభాతవార్త : తిరువూరు నియోజకవర్గంలో 16న జరిగే బహిరంగ సభ కరపత్రాలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజు జిల్లా అధ్యక్షులు గంగవరపు దేవాతో



కలసి నందిగామ నియోజకవర్గం కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు విడుదల చేశారు. తిరువూరు నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ గెలుపుని కాంక్షిస్తూ రాష్ట్ర అధికార ప్రతినిధి, తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి లక్కెపోగు వందన్‌కుమార్ ఆధ్వర్యంలో తిరువూరులో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజు బుధవారం పిలుపునిచ్చారు. గంగవరపు దేవా మాట్లాడుతూ, పార్టీని నియోజకవర్గంలో పోలింగ్‌బూత్‌వరకు పటిష్టంగా నిర్మాణం చేసి రానున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని కార్యకర్తలను కోరారు. ఇన్‌చార్జ్ దాసరి కృష్ణ, నియోజకవర్గ అధ్యక్షులు దున్న కోటేశ్వరరావు, జిల్లా నాయకులు గుర్రాల సత్యం పాల్గొన్నారు.

# పాత విధానాన్ని కొనసాగించాలి: దస్తావేజు లేఖర్లు

నందిగామ, అక్టోబరు 4, ప్రభాతవార్త: ప్రభుత్వం కొత్త ప్రవేశపెట్టి 2.0 విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరంగా నాలుగు రోజుల నుండి కొనసాగుతున్న నిరసన కార్యక్రమాల్లో నందిగామ మండల దస్తావేజు లేఖరుల సంఘం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం నందిగామ సబ్ రిజిస్ట్రారు కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్ల సంఘం యూనియన్ అధ్యక్షుడు ఈశ్వరప్రగడ శేషగిరిరావు ఆధ్వర్యంలో సంఘ సభ్యులు భైటాయించి నాలుగవ రోజు నిరసన దీక్ష కొనసాగించారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా



ప్రవేశపెట్టిన కార్డు ప్రైమర్ 2.0 విధానంలో కొత్త సాఫ్ట్‌వేర్ సరిగా అమలు కావడంలేదని దానివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సర్వర్లు సరిగా పనిచేయకపోవడం రిజిస్ట్రేషన్లు రెండు మూడు కన్నా ఎక్కువ కావడం లేదని తెలిపారు. ఈ విధానంతో అనుభవం, అవగాహన లేని గ్రామవార్డు సచివాలయాల్లో ఈ కొత్తవిధానం అమలుపరుస్తూ రిజిస్ట్రేషన్లు చేపడితే ప్రజలు పలురకాల సమస్యలు ఇబ్బందులకు లోనై రిజిస్ట్రేషన్ విధానంపై ప్రజలకు నమ్మకం లేకుండా పోతుందని యూనియన్ సభ్యులు తెలిపారు. ఈనిరసనలో దస్తావేజు లేఖరుల సంఘం సభ్యులు ఎన్.హనుమంతరావు, ఈ.వీరభద్రరావు, పి.నరేష్, యానాల అప్పారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్‌బుక్ రికార్డ్‌లో బ్రూక్‌బాండ్

విజయవాడ, అక్టోబర్ 4, ప్రభాతవార్త : భారతదేశంలోని ప్రముఖ టీ బ్రాండ్ తాజ్‌మహల్ టీ, విజయవాడ నడిబొడ్డున ఏర్పాటు చేసిన తమ తాజా బహిరంగ ప్రచారానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికేషన్‌ను అందుకున్నట్లు వెల్లడించింది. విజయవాడ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న బిల్‌బోర్డ్ ఈ రకమైన ఆవిష్కరణలలో మొదటిది ఇది వర్షాలను ఉపయోగించి వర్షాల యొక్క రాగం రాగ్ మేఘ్ మల్హార్ సింఫోనీని సృష్టించడానికి సంతూర్‌పై నోట్స్‌ను ప్లేచేయడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది. ఈ అసాధారణ సమ్మేళనాన్ని అనుభవించడానికి ప్రతి ఒక్కరిని మేము ఆహ్వానిస్తున్నామని సంస్థ ప్రకటించింది.

# 'చట్టానికి ఎవరూ అతీతులు కారు'

ఎ కొండూరు, అక్టోబరు 4, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు పట్టణంలోని శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సీనియర్ అడ్వకేట్ సంకురాత్రి జనార్ధనరావు అధ్యక్షతన బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా




తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మోతీలాల్ మాట్లాడుతూ చట్టం అందరికి సమానంగా వర్తిస్తుందని ధనిక, పేదా తేడా లేకుండా తప్పుచేసిన ప్రతి ఒక్కరు చట్టం దృష్టిలో శిక్షకు అర్హులవుతారని, చట్టానికి ఎవరూ అతీతులు కారని జడ్జీ మోతీలాల్ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రంగా నాగేంద్రబాబు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బడేమియా, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంజన్‌రెడ్డి, సీనియర్ లాయర్లు నాళ్ల వెంకట సత్యనారాయణ మేకల నాగేంద్రప్రసాద్, నాగుబండి రామకృష్ణ, రాజవరపు శ్రీనివాసరావు, చింతల వెంకటరెడ్డి, వాకదాని లక్ష్మీ నారాయణ, మొగపర్తి సత్యం ఆర్తలూరి శ్రీనివాసరావు, మర్సకట్ల కుమార్ కె.ఆనంద స్వరూప్, సుబాని రాంబాబు, నాగరాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 7న సిటీలో ఫ్యాషన్ ఫెస్టివల్

విజయవాడ, అక్టోబర్ 4, ప్రభాతవార్త: మింత్రా అతిపెద్ద పండుగ ఫ్యాషన్ మహోత్సవం బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్‌ను ప్రకటించింది. మింత్రా బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్ నాల్గవ ఎడిషన్‌లో ఆరువేల కన్నా ఎక్కువ బ్రాండ్‌లు 23లక్షలకు పైగా స్టైల్స్‌తో సౌందర్యం జీవనశైలితో గతంతో ఎన్నడూ లేని విధంగా అతిపెద్ద ఎంపికల మిక్సింగ్‌నుమ అందిస్తోందని పేర్కొన్నారు.

# ప్రకృతిని రక్షించుకుందాం: వీసి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు4, ప్రభాతవార్త: వర్సిటీలో ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ తూముచూరి రాజేంద్రప్రసాద్ రచించిన ప్రకృతిని రక్షించుకుందాం అనే పుస్తకాన్ని బుధవారం వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా రచయిత రాజేంద్రప్రసాద్‌ను అభినందించారు. ప్రకృతిని కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. రోజురోజుకు ప్రకృతిలో జరుగుతున్న మార్పుల్లో కాలుష్యం పెరుగుతుందని తద్వారా అధిక ఉష్ణోగ్రతలు పెరిగి సునామీలు, భూకంపాలు, తుఫాన్‌లు విలయతాండవం చేస్తున్నాయన్నారు. ఇది ప్రపంచ సవాళుగా మారిందని, ప్రకృతిని ప్రతీ ఒక్కరు ప్రేమించి కాపాడుకోవల్సిన బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములుగా ఉన్న రాజేంద్రప్రసాద్‌ను అభినందించారు. ఈసందర్భంలో హిందూ కళాశాల అధ్యాపకులు డాక్టర్ బాలశౌరి, శ్రీనివాసరావు, జె.లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్‌పాత్ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు

## వీఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం

విజయవాడ కార్పొరేషన్, అక్టోబరు 4, ప్రభాతవార్త: ఫుట్‌పాత్ పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. బందరు రోడ్డు లోని హైకోర్టు జడ్జి క్యాంపు ఆఫీస్ ముందు సబ్ కలెక్టర్ పెట్రోల్ బంకు పక్కన జరుగుతున్న కారిడార్ ఫుట్ పనుల నిర్మాణ పనులను ఆయన బుధవారం సమగ్రంగా పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణ నిబంధనలను, నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. ఫుట్‌పాత్ నిర్మాణ రాళ్ళను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నగరంలో ఉన్న అన్ని ప్రదాన జంక్షన్లను అభివృద్ధిపర్చే విధంగా విజయవాడ నగరపాలక సంస్థ కృషి చేస్తుందని, బందరు రోడ్డులో ఇరువైపులా 7 కిలోమీటర్ల మేరకు రాష్ట్ర ప్రభుత్వ నిధులతోఽ రూ.7.8 కోట్లతో కారిడార్ ఫుట్‌పాత్ నిర్మాణ పనులను జరుగుతున్నాయన్నారు. ఇప్పటి వరకు 3 కిలోమీటర్ల మేరకు పనులు పూర్తయ్యాయని ఇంకా 3.7 కిలోమీటర్ల మేరకు పనులు జరుగుతున్నాయన్నారు. కృష్ణానది రిటైనింగ్ వాల్ వెంబడి సుందరంగా, ఆహ్లాదకరమైన పార్కు ఏర్పాటుకు కనకదుర్గ వారధి నుండి రామలింగేశ్వర డిపి స్టేషన్ వరకు 1.25 కి.మీ పొడవున సుమారు రూ.7.8 కోట్ల నగరపాలక సంస్థ వ్యయంతో, రూ.4.5 కోట ంల అర్బన్ గ్రీనరీ వారి వ్యయంతో నిర్మాణం జరుగుతున్న రిటైనింగ్ వాల్ బ్యూటిఫికేషన్ పార్కును ఆయన అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పార్కులో జరుగుతున్న పనులను పరిశీలించారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ట్రీ కెనాఫీ, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్, రోడ్డు, బేస్మెంట్ పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర వాసులకు అభివృద్ధితో పాటు, ఆహ్లాదకర



వాతావరణాన్ని అందింపఁదుకు విఎంసి ప్రణాళికాబద్దంగా పార్కులను అభివృద్ధి చేస్తోందని, నదీ తీరంలో సాయంత్రం వేళ కుటుంబ సభ్యులతో కలిసి గడిపేందుకు రిటైనింగ్ బ్యూటిఫికేషన్ పార్కు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రివర్ ఫ్రంట్ పార్క్ ది ప్లాజా...వారధి నుండి రామలింగేశ్వరనగర్ వరకు నది వెంబడి రిటైనింగ్ వాలుకు ఆనుకొని నిర్మాణం చేయనున్న ఈ పార్కుపై సిఎం జగన్మోహనరెడ్డి ప్రత్యేక దృష్టి సారించడంతో పనులు వేగంగా సాగుతున్నాయని ఇందులో నిర్మించే వాకింగ్ ట్రాక్‌లో ఒకేసారి 250-500 మంది వరకు వాకింగ్ చేసేందుకు సౌలభ్యంగా ఉండేలా ట్రాక్ నిర్మాణం జరుగుతోందన్నారు. ఇంకా ఆహ్లాదాన్ని కల్గించేందుకు వివిధ రకాల మొక్కలతో గ్రీనరీని అభివృద్ధి చేస్తున్నారన్నారు. నాలుగు మీటర్ల వెడల్పులో సైక్లింగ్ ట్రాక్, దానికి ఆనుకొని 10 మీటర్ల వెడల్పులో ఆహ్లాదకరంగా ఉండేలా పార్కును నిర్మించనున్నామని, పార్కులో ఓపెన్ జిమ్, గ్రూప్ సిట్టింగ్ ప్లేస్, షేడెడ్ సీటింగ్ ప్లేస్ నిర్మాణాలు జరుగుతున్నాయని, పార్కు సందర్శించే వారి సౌకర్యం కోసం బారీ సంఖ్యలో వాహనాల పార్కింగ్‌కు అనువుగా స్థలాన్ని కేటాయించారని, పార్కు ఎంట్రన్స్, ఎగ్జిట్ పాయింట్‌ల వద్ద ఆకర్షణీయమైన ట్రీ పాటెన్ స్టైల్ ఆర్చి అమర్చామన్నారు. ఇంకా రాత్రివేళల్లో కళ్ళు మిరుమిట్లు గొలిపేలా ఆర్చికి, లోపల వాకరింగ్, సైక్లింగ్ ట్రాకింగ్సు, కాంతివంతమైన లైగింగ్‌ను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ పర్యటనలో ఎఇలు ఏఎస్ఎన్ ప్రసాద్, వి.చంద్రశేఖర్, శానిటరీ ఇనస్పెక్టర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: ఎమ్మెల్యే 'మొండితోక'


వీరులపాడు, అక్టోబరు 4, ప్రభాతవార్త : ప్రజా సంక్షేమమే వైఎస్ జగన్ ప్రధాన లక్ష్యమని దీనిలో భాగంగానే ప్రజలందరికి ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశపెట్టడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు అన్నారు. మండల కేంద్రం జుజ్జూరులో బుధవారం స్థానిక ప్రజలందరికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో



భాగంగా ఉచిత వైద్య పరీక్షలతో పాటు, మందులను కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిడంలో దేశానికే ఆదర్శం మన సిఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఇటువంటి ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలు అన్ని పరీక్షలను ఉచితంగా పొందడమే గాక అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కార్పోరేట్ ఆసుపత్రులకు కూడా సిఫార్సు చేయడం జరుగుతుందన్నారు.

# మహిళల ఆర్థిక అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

వీరులపాడు, అక్టోబరు 4, ప్రభాతవార్త : మహిళల ఆర్థిక అభివృద్దే ప్రధాన ధ్యేయంగా వైఎస్సార్ ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక అన్నారు. బుధవారం మండల కేంద్రం జుజ్జూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావుతో కలసి ఆమె ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ఆర్థిక పరిస్థితి జాతీయ స్థూల ఆదాయం మెరుగవ్వాలంటే కుటుంబాలు ఆర్థికంగా నిలబడాలని ఆ విధంగా జరగాలంటే ముందుగా మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతమవ్వాలని అన్నారు. ప్రభుత్వం అన్ని రంగాలలో మహిళలను



ముందుంచేందుకు ఎంతో కృషి చేస్తుందని దీనికి నిదర్శనము గ్రామ సర్పంచి, మండల ఎంపిపి, మండల జడ్పీటిసి మండల అభివృద్ధి అధికారి ఇలా అందరూ మహిళాధికారులు ఉండడమే దీనికి నిదర్శనమన్నారు. ప్రభుత్వాల తోడ్పాటుతో మహిళలు రాజకీయంగాను, ఆర్థికంగాను, పరిపాలన విభాగాలలోను అన్నింటిలోను తమదైన పాత్ర పోషిస్తున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే జగన్మోహన్‌రావు మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు జగన్ ప్రభుత్వం అందించేటటువంటి వివిధ పథకాల ద్వారా అందించే నగదు మొత్తాలను మహిలలు ఆత్మ విశ్వాసంతో జీవించేందుకు జగన్ ప్రభుత్వం అందించేటటువంటి వివిధ పథకాల ద్వారా అందించే నగదు మొత్తాలను నేరుగా మహిళల ఖాతాల్లోకి జమ చేస్తుందన్నారు. తద్వారా మహిళలు తమంతట తాము ఆత్మవిశ్వాసం పెంపొందించుకొని జీవనోపాధి కల్పించుకునేందుకు ఎంతగానో తోడ్పాటు అవుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ రమావత్ కోటి, ఎంపిపి కోటేరు లక్ష్మి, జడ్పీటిసి అమర్లపుడి కీర్తి సౌజన్య మండల అభివృద్ధి అధిరిణి జి.అరుంధతి దేవి, కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పూల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే సిఎం లక్ష్యం...

ఎ కొండూరు, అక్టోబరు 4, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం ఎ కొండూరు తండా గ్రామంలో జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాన్ని ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు(రాడ్) జడ్పీటిసి మెంబర్, బి.గనియా పాల్గొని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమంతో పాటు పేద ప్రజలకు ఆరోగ్యానికి భద్రత కల్పించడానికి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్



రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీలో ప్రస్తుత సిఎం రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీలో ప్రస్తుత సిఎం రాజశేఖర్‌రెడ్డి తనయుడు వైఎస్ జగన్ 3వేలకు పైగా వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చి పేద ప్రజలకు మరింత ఆరోగ్య వైద్య సదుపాయాలు కలి ్పంచడం ద్వారా సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపిపి నాగలక్ష్మి , చెన్నారావు (రాడ్), గనియా తెలిపారు. ఇంకా ఈ శిబిరంలో ఎ కొండూరు తండా సర్పంచ్ భూక్యా సావిత్రి, శ్రీనివాసరావు, మత్రియా తండా సర్పంచ్ భూక్యా ఝాన్సీ తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు ఎండివో కెఎఎస్ రవికాంత్ పంచాయతీ సెక్రటరీ కెటిరాజు, సచివాలయాల కార్యదర్శులు సిహెచ్ ప్రసన్నలక్ష్మి మాణిక్యాలరావు, సిబ్బంది, వాలంటీర్లు, ఎఎన్ఎంలు ఆశావర్కర్లు పాల్గొన్నారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు రక్తపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# 10వ సీజన్ ఆవిష్కరణ సంబరాలు

విజయవాడ, అక్టోబర్ 4, ప్రభాతవార్త : భారతదేశపు ప్రముఖ న్యూస్ నెట్‌వర్క్ ఎన్‌డి టీవి విజయవంతమైన 10వ సీజన్ బనేగా స్వస్త్ ఇండియా డెట్టాల్ భాగస్వామ్యంతో మళ్లీ వచ్చింది. ఇది భారతదేశపు అతిపెద్ద ప్రజా ఆరోగ్యం, సంక్షేమం, ఐక్యతలను ప్రోత్సహించడానికి ఈ మైలురాయి ప్రచారం ఒక దశాబ్దపు అచంచలమైన నిబద్ధతకు చిహ్నంగా నిలిచింది. ప్రచారానికి అంబాసిడర్ ఆయుష్మాన్ ఖురానా వ్యవహరిస్తున్నారు.

# 'చంద్రబాబును విడుదల చేయాలి'

ఎ కొండూరు, అక్టోబరు 4, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ప్రభుత్వం తప్పుడు కేసులకు నిరసనగా తిరువూరు జైబావి సెంటర్‌లో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు 22వ రోజు బుధవారం కొనసాగాయి. ఈ శిబిరంలో మాజీ ఎమ్మెల్యే ఎన్.స్వామిదాసు పార్టీ ఇన్‌చార్జ్ దేవదత్ పాల్గని ప్రారంభించారు. ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు గంపలగూడెం మాజీ ఎంపిపి చెరుకూరి



రాజేశ్వరరావు, టిడిపి ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎ కొండూరు మాజీ ఎంపిపి వాసం మునియ్య తిరువూరు టిడిపి మండల అధ్యక్షుడు వెదురు వెంకట నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు బొమ్మసాని ఉమామహేష్, ఎ కొండూరు మండల టిడిపి ప్రెసిడెంట్ గడ్డి కృష్ణారెడ్డి, రేగళ్ల వీరారెడ్డి, గద్దె వెంకన్న, సుంకర కృష్ణమోహన్, షేక్ అబ్దుల్ హుస్సేన్, బొద్దుకోళ్ల ప్రేమరాజు, బూరుగు నారాయణ, కొలికిపోగు రామకోటమ్మ, రామలక్ష్మి, మరకాల కృష్ణకుమారి, తిరువూరు నియోజకవర్గ టిడిపి మహిళ ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ బలుమూరి నాగపద్మ, రమేష్ (దొరగారు) పార్టీశ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వార్త



# పేటలో వినూత్న నిరసన

## దున్నపోతులకు వినతిపత్రం అందించిన తెదేపా శ్రేణులు

చిలకలూరిపేట,అక్టోబర్4,ప్రభాతవార్త: టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చిలకలూరిపేటలో మాజీమంత్రి, రాష్ట్రటిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి ఆధ్వర్యంలో చేపడుతున్న రిలేనిరాహారదీక్షలు కొనసాగుతునే ఉన్నాయి. బుధవారం యడ్లపాడు మండలం సందెపూడి, ఉన్నవకు చెందిన టిడిపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు.



పలు గ్రామాల నుంచి టిడిపి శ్రేణులు తరలివచ్చి దీక్షాశిబిరంలో పాల్గొన్నారు. అంతర్జాతీయ జంతు దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌కు కనువిప్పు కలిగేలా చూడాలంటూ దున్నపోతులను పూజించి టిడిపి నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ సైకో జగన్‌తీరు దున్నపోతు మీద వానకురిసినట్లుగా ఉందన్నారు. చంద్రబాబు జైలునుంచి త్వరగా విడుదల కావాలని, ఆయన క్షేమంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సందెపూడి, ఉన్నవకు చెందిన గ్రామస్తులు నారాయణ తీర్థులవారి కీర్తనలు ఆలపించారు. చంద్రబాబుకు మద్దతుగా, వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కొనలేక జగన్ సర్కార్ ఇటువంటి దుశ్చర్యలకు పూనుకుందని నాయకులు మండిపడ్డారు. ఈ రోజు సామూహిక నిరాహారదీక్షలో యడ్లపాడు మండల టిడిపి అధ్యక్షుడు కామినేని సాయిబాబు, దివ్య కోటేశ్వరరావు, మద్దినేడి శివరామకృష్ణ, టిడపి నాయకులు నెల్లూరి సదాశివరావు, తేళ్లసుబ్బారావు, షేక్ కరిముల్లా, ఇనగంటి జగదీష్, జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కందిమళ్ల రఘురామారావు, మద్దినేడి సుబ్బారావు, డాక్టర్ ముప్పాళ్ల హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుని కుటుంబానికి 'జనసేన' నేత రాజారమేష్ ఆర్థికసాయం

చిలకలూరిపేట,అక్టోబర్4,ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ పాత్రికేయుడికి రూ10వేలు ఆర్థిక సహాయాన్ని జనసేన గుంటూరుజిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ బుధవారం అందచేశారు. పలు ఛానల్స్‌లు పనిచేసిన జాగు బ్రహ్మం కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.



విషయం తెలుసుకున్న జనసేన నాయకులు వారి నివాసానికి వెళ్లి వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం అందచేశారు. బ్రహ్మం ప్రస్తుతం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ సుభాని, షేక్ మునీర్‌హసన్, డాక్టర్ సివి రామన్, కోట సాంబ, పెద్దింటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు టౌన్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

చిలకలూరిపేటటౌన్,అక్టోబర్4,ప్రభాతవార్త: పట్టణంలో గురువారం టౌన్ పరిధిలోని పండరీపురం 2,3,4 లైన్లలో మరమ్మత్తులు ఉన్నందును విద్యుత్ సరఫరాను ఉదయం 9గంటలనుంచి మద్యాహ్నం 2గంటలవరకు నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ బుధవారం తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవ లసినదిగా ఆయన కోరారు.

## వైద్యశిబిరానికి విశేష స్పందన

యడ్లపాడు, అక్టోబర్ 4, ప్రభాతవార్త : మండల పరిధిలోని జాలాది, జగ్గాపురం గ్రామాలకు సంబంధించిన మెండికల్ క్యాంపుకు విశేష స్పందన వచ్చింది. బుధవారం జాలాది గ్రామంలో జగనన్న అరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని స్దానిక ప్రజాప్రతినిధులతో కలిసి వైసీపి మండల అధ్యక్షులు ఘంటా శంకర్ ప్రారంభించారు. గ్రామంలోని అరోగ్య ఉపకేంద్రంలో ఏర్పాటుచేసిన



ఈ కార్యక్రమంలో పిహెచ్‌సీ వైద్యులు అర్ గోపినాయక్, ఎం ప్రభాకరరావు, వివిధ విభాగాల్లో వైద్యనిపుణులు ప్రతాప్‌కుమార్, ఎం దీపిక, పి శ్రీనివాసరావు, షేక్ నజీర్ పాల్గొన్నారు. జగ్గాపురం, జాలాది గ్రామాల నుంచి 273 మందికి ముందుగా ఓపీ రిజిస్ట్రేషన్ చేసి అనంతరం ఇసిజి, బీపీ, షుగర్ వంటి వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించారు. అయా రిపోర్టులను పరిశీలించి వైద్యులు రోగులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మెరుగైన చికిత్సలు, సర్జరీలు అవసరమైన 20మందని గుర్తించి కార్పోరేట్ సౌకర్యాలు కలిగిన అసుపత్రులకు రిఫర్‌చేశారు. ఇదే శిబిరంలో ప్రత్యేకంగా కంటివైద్య పరీక్షలను ఏర్పాటుచేయగా అందులో 135మంది రోగుల్ని కంటి సమస్యలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. సురక్ష శిబిరంలో రిఫరల్ చేసిన కేసుల్ని అరోగ్యశ్రీ ద్వారా పెద్ద అసుపత్రుల్లో మెరుగైన వైద్యం, సర్జరీలు ఉచితంగానే చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూరాకుల బాబు, ఎంపీటీసీ సభ్యులు కుర్రా రత్నకుమారి, మండల ప్రత్యేకాధికారి పి రాధారాణి, ఎంపీడివో వై హనుమారెడ్డి, ఈవోపిఅర్‌డి డి వరుధిని, డీటీ ఎస్ శ్యామలత, పిహెచ్‌సీ సిహెచ్‌వో ఎస్ పున్నారావు, ఐసీడీసి ఏసీడీపీవో నిర్మల, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలి'

యడ్లపాడు, అక్టోబర్ 4, ప్రభాతవార్త : మండలంలోని వంకాయలపాడు పంచాయితీ మరియు తదితర గ్రామాలలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతము కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని యడ్లపాడు తహశీల్దార్ కార్యాలయంలోని అర్ఐ చక్రవర్తికి అందజేసారు. ఈ సందర్బంగా వారు వివరిస్తూ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన చుక్కల భూములు, అసైన్డ భూములు, అసైన్డ భూముల రీ సర్వేలో భాగంగా వాటిలో ఉన్న లొసుగులను అడ్డం పెట్టుకొని గతంలో ప్రభుత్వం ఇచ్చిన భూములను అనుభవిస్తున్న వారి హక్కులను కాదని ప్రస్తుతం అధికార పార్టీకి



చెందిన కొంతమంది ధౌర్జన్యంగా గతంలో భూమి హక్కులు ఉన్న వారిని కాదని, వారి బంధువుల పేర్ల మీద మరియు వార్ల పేర్లమీద ప్రభుత్వానికి చెందిన వందల ఎకరాలను అన్యాయంగా స్వాధీనం చేసుకొనుటకు ప్రయత్నాలు జరుగుతున్న దరిమిలా ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని విన్నవించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కుర్రా అప్పారావు, పారా హరిబాబు, పోపూరి రాఘవయ్య, ముద్దన నాగేశ్వరరావు, గోనుగుంట్ల శివ తదితర పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'గుడ్‌షపర్డ్'లో బాస్కెట్ బాల్ కోర్టు ఏర్పాటు



వినుకొండ,అక్టోబర్4,ప్రభాతవార్త: స్దానిక వెల్లటూరు రోడ్డులోని గుడ్‌షపర్డ్ స్కూల్ నందు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన బాస్కెట్‌పాల్ కోర్టు ఏర్పాటు చేసినట్లు స్కూల్ డైరెక్టర్ జి. ఇన్నారెడ్డి తెలియజేశారు. స్కూల్ నందు నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించే విధంగా విద్యాబోధన అందిస్తున్నట్లు ప్రిన్సిపల్ సునీత పేర్కొన్నారు. క్రీడాకారులు, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 'ఆరోగ్య సురక్ష' ప్రజలకు రక్ష: ఎమ్మెల్యే బొల్లా



నూజెండ్ల,అక్టోబర్4,ప్రభాతవార్త: మండలంలోని కంభంపాడు గ్రామం నందు నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించి అనారోగ్యంతో బాధపడే ప్రజలకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి వైద్యులు సూచనలు సలహాలు అందిస్తారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు యార్డు ఛైర్మన్ చిన్నబ్బాయి, ఎంపిపి మేడం జయరామిరెడ్డి, యార్డు మాజీ ఛైర్మన్ గంధం బాలిరెడ్డి, కొండలు, హనుమాన్, అంజిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## న్యాయం,ధర్మానిదే అంతిమ విజయం: జీవీ

వినుకొండ,అక్టోబర్4,ప్రభాతవార్త: మంచివాళ్ళు ముందు కష్టపడ్డా చివరికి విజయం సాధిస్తారని న్యాయం,ధర్మమే అంతిమంగా గెలుస్తుందని లక్షల కోట్లు దోచుకున్న జగన్‌రెడ్డి జైలుకెళ్ళడం ఖాయమని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టను ఖండిస్తూ పట్టణంలో 21 రోజులుగా తెదేపా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారంతో ముగించారు. ఈ సందర్భంగా జీ.వీ



మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన చేస్తున్న జగన్ దుర్మార్గాలను గ్రామాల్లోని వాడ వాడల్లో వివరించేందుకు తెదేపా సిద్ధమైందన్నారు. రాష్ట్రంలో ఎప్పుడూ లేని నియంత పాలన జగన్ చేస్తున్నారన్నారు. పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని అడ్డుదొచ్చిన ప్రతి వారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఇదేం పాలన అని ప్రశ్నించారు. మాచర్ల తెదేపా నాయకులు బ్రహ్మారెడ్డిపై పోలీసులు హత్యాయత్నం కేసు పెట్టడం దుర్మార్గమన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరాచకానికి గొట్టిపాళ్ళ గ్రామంలో 40 కుటుంబాలు పొలాలు వదులుకొని ఊరు వదిలి వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. రాజ్యాంగ హక్కులు కాలరాసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న అక్రమ పాలనపై ప్రజలు తిరగబడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మానుకొండ శివ ప్రసాద్, తిరుమలశెట్టి బాలయ్య, గన్నమనేని వెంకయ్య, రాపర్ల జగ్గారావు, న్యాయవాది అబ్బూరి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## 'అందరి ఆరోగ్య బాధ్యత ప్రభుత్వానిది'

నరసరావుపేట, అక్టోబరు4 ప్రభాతవార్త : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్య బాధ్యతను సియంవైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం తీసుకుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులతో కలిసి కార్యక్రమంలో ఎమ్మెల్యేపాల్గొన్నారు. హాజరైన వారికి ఆయన వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా



ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నో అభివృద్ది కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైద్యం పై ప్రత్యేకశ్రద్దను సియం జగన్ మోహన్‌రెడ్డి తీసుకున్నారని తెలిపారు. ఆరోగ్య సురక్ష ప్రత్యేక కార్యక్రమాన్ని పేర్కొన్నారు. ఇంటి వద్దకే వైద్యంతీసుకు వెళ్లటం ఆరోగ్య సురక్ష లక్ష్యమన్నారు. అదే విధంగా ఆరోగ్యశ్రీతో ఎన్నో లక్షలాదిమందికి మేలు జరుగుతుందన్నారు. దీంతో పాటు సియం సహాయ నిధి నుండి కోట్ల రూపాయాలు వ్యయం చేసి వేలాది కుటుంబాలకు ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు. ఆరోగ్య సురక్షను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తిరుమలలో అవగాహన సదస్సు

రొంపిచర్ల, అక్టోబరు4 ప్రభాతవార్త : స్దానిక తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఎడ్యుకేషన్ సాఫ్ట్‌వేర్, యాంటి వైరస్ అవగాహనకు ముఖ్య అతిధిగా ఇంటెలిజెన్స్ డిపార్టమెంట్ డిఎస్‌పి జె లక్ష్మయ్య పాల్గొన్నారు. విద్యార్థులకు సమాజం పట్ల, మనలో దాగి ఉన్నటువంటి నైపుణ్యాన్ని ఏ విధంగా వ్యక్తంపరచాలో వివరించారు. విద్యాను అభ్యసించే పద్ధతులు వాటిని ఎలా సద్దినియోగం చేసుకోవాలో తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలోఏ విధంగా మెలగాలో, దేశానికి ఏ విధంగా సేవ చేయాలో సూచించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ పాల్గొన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పర్యటన

నరసరావుపేట, అక్టోబరు4 ప్రభాతవార్త : మండలంలోని గ్రామాలలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం పర్యటించారు.పెట్లూరివారిపాలెం గ్రామంలో గ్రామ మాజీ ఎంపీటీసి కుంచాల యలమయ్య కుటుంబాన్ని తన పర్యటనలో ఆయన పరామర్శించారు.యలమయ్య మృత దేహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళి తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీయలమయ్య కుటుంబానికి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. వారి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యంగా ఉండాలన్నారు. గ్రామంలో పెద్ద లను, పార్టీ నాయకులను కలిసారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌కేబీఆర్ కళాశాలను సందర్శించనున్న 'నాక్' బృందం




మాచర్ల, అక్టోబర్ 4 ప్రభాతవార్తః ఈనెల 6, 7 తేదీల్లో నాక్ బృందం పట్టణంలోని ఎస్‌కేబీఆర్ ప్రభుత్వ కళాశాలను సందర్శించనుంది. ఈ మేరకు కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం ప్రభుత్వ విప్, మాచర్ల శాసన సభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పరిశీలించారు. రూ. 20 లక్షలతో నూతన రోడ్డు, రూ. 30 లక్షలతో కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన స్వయంగా పరిశీలించి అధ్యాపకులతో పలు విషయాలపై చర్చించారు. కళాశాల అభివృద్ధికి తన వంతు అందించేందుకు ఎప్పుడూ ముందుంటానన్నారు. ఎమ్మెల్యే పీఆర్కే వెంట మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మాజీ చైర్మన్ తురకా కిషోర్, శ్రీనివాసశర్మ తదితరులు ఉన్నారు.

## శాంతి కుటుంబానికి అండగా ఉంటాం: ఎమ్మెల్యే పీఆర్కే



మాచర్ల, అక్టోబర్ 4 ప్రభాతవార్తః వైసీపీ గృహసారధి శాంతి కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని 13వ వార్డుకు చెందిన దేవళ్ల శాంతి బుధవారం అనారోగ్య కారణాలతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వార్డుకు చేరుకొని శాంతి భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా ఉంటానని, ఎటువంటి సమస్య వచ్చినా తనను సంప్రదించవచ్చని చెప్పారు.

## సత్తాచాటిన సెయింట్ ఆన్స్ విద్యార్థులు

మాచర్ల, అక్టోబర్ 4 ప్రభాతవార్తః పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు క్రీడల్లో తమ సత్తాను సాటారు. ఇటీవల బాపట్ల మిలీనియం జూనియర్ కళాశాల ఆవరణలో ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన జరిగిన రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపికలో స్థానం దక్కించుకున్నారు. అండర్-17 విభాగంలో కార్తీక్, పార్థసారధి, బాలాజీ, అండర్-14 విభాగంలో బూపేంద్రకుమార్, గణేష్, విజయలక్ష్మిలు రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో స్థానం సంపాదించారు. ఈ మేరకు బుధవారం స్కూల్‌లో విద్యార్థుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిస్టర్ రాయల్ మేరి మాట్లాడుతూ తమ స్కూల్‌కు చెందిన విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించడం ఆనందంగా ఉందన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నతి సాధ్యమన్నారు. తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలోనూ సత్తా చాటి స్కూల్‌కు, ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ కుమార్, ప్రతాప్, నాగేశ్వరరావు, వెంకట్, సంతోష్, రత్నప్రకాష్, వినేష్, వరప్రసాద్, సౌరాజు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



## ఎస్కార్ట్ డ్రైవర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే పీఆర్కే



మాచర్ల, అక్టోబర్ 4 ప్రభాతవార్తః తన వద్ద ఎస్కార్ట్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సన్మానించారు. రామకృష్ణ ఇటీవల తెలంగాణ రాష్ట్ర స్థాయిలో మాస్టర్ అథ్లెటిక్స్ 200 రన్నింగ్, 400 రన్నింగ్, లాంగ్ జంప్‌లో బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా రామకృష్ణను బుధవారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే పీఆర్కే తన చేతుల మీదుగా దుశ్శాలువలతో ఘనంగా సన్మానించి అభినందించారు.

## నేడు కారంపూడిలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

కారంపూడి, అక్టోబర్ 4 ప్రభాతవార్తః మండల కేంద్రమైన కారంపూడి బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య శిబిరం నిర్వహించనున్నారని, వైద్య పరీక్షలు, మందులు పంపిణీ ఉచితంగా జరుగుతుందని అన్నారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైతే కళ్లజోళ్లను అందిస్తారన్నారు. సూపర్ స్పెషాలిటీ వైద్యులు జనరల్, ఆర్థోపెడిక్, కార్డియాలజిస్టులు పాల్గొంటారని చెప్పారు. వైద్య శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు, ఫోన్ నంబరు తప్పకుండా తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, పీహెచ్‌సీ వైద్యాధికారి బత్తిన దుర్గారావు, పంచాయతీ కార్యదర్శి కసిన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



## 300 మందికి వైద్య పరీక్షలు

దుర్గి, అక్టోబర్ 4, ప్రభాతవార్త : ధర్మవరంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 300 మందికి వైద్యపరీక్షలు జరిగాయి. దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన వైద్యశిబిరంలో రోగులకు అన్ని రకముల పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్యపరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతి నిధులు మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందించటంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఇంటివద్దకే వైద్యసేవలు అందిస్తూ ప్రతి ఒక్కరిని ఆరోగ్యవంతులుగా చేసే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలందరి ఆరోగ్యానికి రక్షణగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఏచూరి సునీతాసాయిశంకర్, గ్రామసర్పంచ్ గంగవరపు లక్ష్మీవెంకటరెడ్డి, జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద, మాజీ సర్పంచ్ కొత్తా వెంకటేశ్వర్లు, జానకి రాము, ఎంపిటిసి సభ్యులు అరిగెల గోవిందమ్మ కొండలు, ఎంపిడిఓ సమతావాణి, పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సతీష్, ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా విజిలెన్స్‌కమిటీ సభ్యురాలిగా రాణి

దుర్గి, అక్టోబర్ 4, ప్రభాతవార్త : పల్నాడు జిల్లా విజిలెన్స్‌కమిటి వినియోగదారుల సంఘం మెంబర్‌గా తిప్పాబత్తుల రాణి నియమితులయ్యారు. చైతన్య వినియోగదారుల సేవా సంఘం అధ్యక్షులుగా దళిత బహుజన ఫ్రంట్ పల్నాడు జిల్లా మహిళా కన్వీనర్‌గా హ్యూమన్‌రైట్స్ డిఫెండర్‌గా పనిచేస్తున్న దుర్గికి చెందిన రాణిని జిల్లా విజిలెన్స్‌కమిటి వినియోగదారుల సంఘం మెంబర్‌గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా కలెక్టర్ ఇతర అధికారులకు రాణి ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటి యాక్ట్ 2013 క్రింద అమలవుతున్న అన్ని పథకాలు సక్రమంగా అమలయ్యేలా, వాటిలో చూస్తూ వాటిలో లోపాలను ఎప్పటికప్పుడు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.



## పల్నాడు కవితోత్సవం వేదిక మార్పు

నకరికల్లు, అక్టోబరు4 ప్రభాతవార్త : శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ 8న ఆదివారం నిర్వహించే పల్నాడు కవితోత్సవం వేదికమార్పు జరిగిందని వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి గుండాల రాకేష్ బుధవారం తెలిపారు. పట్టణంలోని రామిరెడ్డిపేట రాధా సుందరకళ్యాణ వేదికలో కవితోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ ఉత్సవానికి ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన కవులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని సాహితీవేత్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర సహాయ కార్యదర్శి గుండాల రాకేష్ కోరారు.

# 'జనగణన స్ఫూర్తిదాతలు ములాయం,అఖిలేష్ యాదవ్'

బాపట్ల,ఆక్టోబర్ 4,ప్రభాతవార్త : జనగణన స్ఫూర్తి దాతలు ములాయం సింగ్ యాదవ్,అఖిలేష్ యాదవ్ లు అని సమాజవాదీపార్టీ జిల్లా అద్యక్షులు గొర్ల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక చీల్‌రోడ్డులోని బుధవారం నీతీష్,తేజస్వీ యాదవ్‌ల చిత్రపటానికి సమాజవాదీపార్టీ అద్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1931 బ్రీటీష్ భారత్ కుల జనగణన తరువాత సుమారు 92 సంవత్సరాల తరువాత బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్,ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌లు ఎంతో సాహసోపేతంగా ఆరు నెలలో ప్రత్యర్థి



వర్గాలు కోర్టు కేసులు ద్వారా అనేక ఇబ్బ ందులు పెట్టినప్పగికి ఎంతో సమన్వయంతో కులజనగణన ప్రక్రియను పూర్తి చేశారన్నారు. కుల జనగణన ప్రక్రియ గాంధీ జయంతి రోజున విడుదల చేయడం ఎంతో హార్షనీయమన్నారు. నేటికి భారత ప్రభుత్వం ఓబిసి రిజర్వేషన్‌లు అమలుకు ప్రాతిపధికగా 1931 బ్రీటీష్‌ప్రభుత్వం వారిచే భారత దేశ జనాభా 30 కోట్లు ఉన్నప్పటికి కులజనగణన వివరాలు ఇప్పటికి అదే విధంగా ఉన్నాయన్నారు.దేశ ప్రధాని నరేంద్రమోడి సారధ్యంలో ని కేంద్ర ప్రభుత్వం కుల జన గణన చాలా సంక్లిష్టమైన కార్యక్రమం,సమాజంలో సంఘర్షణకు దారి తీసు ్తందంటూ దాట వేశారన్నారు. అటువం కులజణనను ఎంతో సమర్ధవంతంగా,ధైరసాహాసాలతో అఖిలేష్ యాదవ్ ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడం హార్షనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సమాజ్‌వాదీపార్టీ రాష్ట్ర నాయకులు యెనుమల భాస్కర్‌గౌడ్,బిసి నాయకులు నక్కల రాంబాబు,ఉప్పాల మురళీ ,భాస్కరరావు,గడ్డం ఏలియా,తోట నాగేశ్వరరావు,చీమయికుర్తి కృష్ణచైతన్యం దుర్గారావు,నాగూర్,గవిని కోటేశ్వరరావు,చిట్టిబాబు,బత్తుల బాబూరావు,చిన్నవెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్నిసద్వినియోగం చేసుకోవాలి

బాపట్ల(కర్లపాలెం),ఆక్టోబర్ 4,ప్రభాతవార్త : జగనన్న ఆరోగ ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. కర్లపాలెం మండలం పేరలీ గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అన్ని పంచాయితీలలో



నిర్వహించటం జరుగుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన ఆరోగ్య పరిక్షలు నిర్వహించి మందులు పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జగనన్న సురక్ష కిట్‌లను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు కోనా రఘుపతి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ,పంచాయితి అధికారి దాసరి రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# పట్టణశోభ కల్పించిన...వెలగపూడి

బాపట్లరూరల్,అక్టోబర్4,ప్రభాతవార్త : బాపట్లకు పట్టణశోభ కల్పించినవారిలో ప్రథమ మున్సి పల్ ఛైర్మన్ వెలగపూడి సుబ్బారావు అగ్రగణ్యులని ఫోరంఫర్‌బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు తెలిపారు. స్థానిక చంద్రకళాపార్కులో బుధవారం వెలగపూడి 66 వ వర్ధంతి సందర్భంగా ఫోరంఫర్‌బెటర్‌బాపట్ల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలువేసి ఘననివాళులు



అర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ బాపట్ల పట్టణానికి రోడ్లు, విద్యుత్ వీధిదీపాలు పలు మౌళిక వసతుల కల్పనకు వెలగపూడి పాటుపడ్డారన్నారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ ప్రథమ వార్షికోత్స వం సందర్భంగా 1954 1వ తేదీన చంద్రకళాపార్కులో జయస్థూపాన్ని వెలగపూడి నెలకొల్పారన్నారు. సరస్వతి స్మారక విద్యాసంస్థల అభివృద్ధికి పట్టణం నడిబొడ్డున అరెకరం స్థలం, భవనాలను దానంచేసిన వితరణశాలి సుబ్బారావు అని అన్నారు. పట్టణంలో అర్బన్‌బ్యాంక్, రోటరీక్లబ్, ఏవీవీ పాఠశాల వంటి పలుసంస్థల స్థాపనలో, వాటి అభివృద్ధిలో విశేషకృషిచేశారన్నారు. వెలగపూడి సుప్రసిద్ధ న్యాయవాదిగా, విలువలకు ప్రాధాన్యత ఇస్తూ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఏవివి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, నాగేశ్వరరావు,విద్యార్థులు పాల్గొన్నారు

# 'మత్స్యకారుల అభివృద్ధి వైకాపాతోనే సాధ్యం'

బాపట్లరూరల్,ఆక్టోబర్ 4,ప్రభాతవార్త : మత్స్యకారుల అభివృద్ధి వైసిపితోనే సాధ్యమని మత్స్యకార స్టేట్ డైరెక్టర్ కన్నా మామిడయ్య తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ అవరణలో బుధవారం తోమ్మిది మత్స్యకార గ్రామాల మత ్స్యకారులకు వైఎస్ఆర్ మత్స్యసాగుబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ఇస్తున్న 75 శాతం సబ్బీడీని మత్స్యకారులందరూ వినియోగించుకుని జీవన ప్రమాణాలు మెరుగు పర్చుకోవాలన్నారు. మత్స్యకారులకు గతంలో 40 శాతం ఉన్న సబ్బీడీని తీసుకోవడానికి ఎవ్వరూ



సుముఖత చూపలేదన్నారు. వైసిపి పాలనలో ఈ సబ్బీడీ 40 శాతం నుంచి 70 శాతం పెంచడానికి ఫిషరీస్ మినిస్టర్ ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రభుత్వం మత్స్యకారులకు సబ్బీడీ పై అందిస్తున్న సముద్ర రక్షణ పరికరాలను తీసుకుని వాటిద్వారా సురక్షితంగా వేట చేసుకుని జీవనోపాధిని మెరుగు పర్చుకోవాలన్నారు.ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో ఉన్న ఇంజన్,బోటు,వల రూ.5లక్షల పథకాన్ని పిఎంఎంఎస్‌వైలో 40 సబ్బీడీతో పాటు ఎఫ్‌డిఎస్ పదకం ద్వారా 35 శాతంతో కలిపి మొత్తం 75శాతం సబ్బీడీతో ఇస్తున్నారన్నారు. అందువలన మత ్స్యకారులందరూ ఈ అవకాశాన్ని సద్వీనియోగం చేసుకుని జీవన ప్రమాణాలు పెంపొందించుకో వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫిష్ కాపడ్ కన్సల్‌టెంట్ గవర్నమెంట్ అఫ్ ఇండియా అనంత నగేష్,మెరైన్ సిఐ సుబ్బారావు,మత్స్యకార సోసైటీ ప్రసిడెంట్ చాపల సోమయ్య, గ్రామ మత్స్య సహాయకులు,.జి.మరియదాసు,అంకిరెడ్డి,మత్స్యకార మహిళలు,సహకార మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



# 'వైకాపా రాక్షస పాలనను అంతమొందిస్తాం'

బాపట్ల,ఆక్టోబర్ 4,ప్రభాతవార్త : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి రాక్షసన పాలనను అంతమోందించడానికి ప్రజలు సిద్దంగా ఉనా ్నరని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మఅన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం చంద్రబాబు అక్రమ అరెస్టుకు




నిరసనగా పార్టీ పిలుపు మేరకు రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్ ్ట అని అన్నారు. పేద ప్రజలకోసం అనేక సంక్షేమ పదకాలు అమలు చేసిన పార్టీ టిడిపి అని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతి కాలనీలో సిమెంట్ రోడ్లు ,పక్కా గృహ నిర్మాణాలు,విదేశీ విద్య వంటి పథకాలతో చంద్రబాబు ప్రజాభిమానం పోందారన్నారు. గత నాలుగేళ్ళలో వైసిపి పాలనలో రాష్ట్రం అభివృద్ధి విషయంలో కుంటు పడిందన్నారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి అక్రమ కేసులేనన్నారు. చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసులను రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. అనంతరం జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి హుస్సేన్‌రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ,జనసేన కలిసి రాబోయే ఎన్నికల్లో వైసిపి పాలననే చిత్తుగా ఒడిస్తామన్నారు. చంద్రబాబు నాయుడుపై ఎటువంటి అధారాలు లేకపోయినా ఆయనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించటం జరిగిందన్నారు. ఈ విషయం ప్రజలు గమనిస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వానికి త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమలో నియోజకవర ్గ టిడిపి నాయకులు మహిళలు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని గంజాయి హబ్‌గా మార్చిన ఘనత జగన్‌దే

## -ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

పొన్నూరు, అక్టోబర్ 4,ప్రభాతవార్త: మచ్చలేని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిపై అక్రమ కేసులు పెట్టి సైకో జగన్ సునకానందం పొందుతున్నారని రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఆచార్య ఎన్జీ రంగా విగ్రహం వద్ద జరుగుతున్న రిలే దీక్షా శిబిరాన్ని బుధవారం అనగాని సందర్శించి మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌తో కలిసి దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయాక ఈ ప్రాంతంలో వ్యవసాయంతోపాటు పారిశ్రామిక అభివృద్ధి జరగాలని రోబోటిక్ ఇంటెలిజెన్స్ లాంటి మరెన్నో సాంకేతిక విద్యను యువత నేర్చుకొని నైపుణ్యం సంపాదించాలనే ఆలోచనతో చంద్రబాబు పనిచేశారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు కూడా ఉన్నత వర్గాల లాగా మంచి చదువు నేర్చుకుని ఉన్నత ఉద్యోగాలు చేయాలని అభిలాషతో స్కిల్ డెవలప్‌మెంట్



కార్పోరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నారు. కేంద్ర సంస్థలైన ఈడి, సిబిఐ, 43వేల కోట్ల అవినీతి జరిగిందని తేల్చారన్నారు.జగన్‌పై 38కేసులు నమోదు చేసి దర్యాప్తు చేశారన్నారు. ఐదువేల కోట్ల రూపాయలు నగదును సీజ్ చేశారన్నారు. ఇలాంటి జగన్ అక్రమంగా చంద్రబాబును అరెస్ట్ చేయించడం కుట్రపూరితమేనన్నారు.అబద్ధా పునాదులపై పార్టీని స్థాపించి ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దోచుకొన్నారన్నారు. వై నీడ్స్ జగన్ నీడ్స్ ఏపి అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు.జగన్ మరోసారి సిఎం ఎందుకు కావాలో చెప్పాలన్నారు.పేద ప్రజలకు అన్నం పెడుతున్న అన్నా క్యాంటిన్ మూసినందుకా....16సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచినందుకా....భారతదేశంలో గంజాయి ఎవరికి కావాలన్నా ఏపి నుంచి ఎగుమతి చేస్తున్నందుకా...కుటీర పరిశ్రమలాగా గంజాయితో యువత భవిష్యత్తు నాశనం చేస్తున్నందుకా....దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచినందుకా అని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో టిడిపి, జనసేన కలిసి రాష్ట్రంలో 150సీట్లు పైచిలుకు సాధించే విధంగా యువత పనిచేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలపై కక్షసాధింపు చర్యలను మానుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ప్రశ్నించే హక్కు ఉందని, ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను ప్రశ్నిస్తే కేసులు బనాయించడం, గొంతు నొక్కడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై ఆరోపణలు చేసినప్పుడు, ప్రభుత్వ నిర్ణయాలు తప్పని చెప్తున్నప్పుడు ప్రభుత్వాలు ఒకసారి వాటిని పరిశీలించి సరైన మార్గంలో వెళ్ళే విధంగా చూడకుండా ప్రశ్నిస్తున్నవారిపై, ప్రభుత్వ నిర్ణయాలు తప్పని చెప్తున్నవారిపై కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి రాష్ట్ర గౌడ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ తాతా జయప్రకాష్, టిడిపి గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌గౌడ్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు వీరంకి రంగారావు, జనసేన నాయకులు బండారు హుస్సేన్‌రావు, జిల్లా బీసి సెల్ అద్యక్షుడు వేముల కొండ శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అధికారులను హడలెత్తించిన కొండముచ్చు!

పొన్నూరు, అక్టోబర్ 4,ప్రభాతవార్త: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలోని కార్యాలయ సూపరింటెండెంట్ టేబుల్‌పై ఓ కొండముచ్చు కూర్చుని అధికారులను లోనికి రానీయకుండా హడలెత్తిస్తుంది. దీంతో సిబ్బంది, అధికారులు, వివిధ పనులపై వచ్చే ప్రజానీకం బెంబేలెత్తుతున్నారు. కార్యాలయంలోపలకు వచ్చిన కొండముచ్చును బయటకు తరిమేందుకు సిబ్బంది చేసిన ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. సిబ్బంది



కొండముచ్చును బయటకు పంపేందుకు కర్రతో ప్రయత్నం చేస్తుంటే వారిపై కోపంతో చూస్తూ భయభ్రాంతులకు గురి చేస్తుంది. దీంతో కార్యకలాపాలకు ఆటంకంగా మారుతుంది. సుమారు రెండు, మూడు గంటల పాటు సూపరింటెండెంట్ టేబుల్‌పై ఉండి అక్కడే నిద్రపోతున్నట్లు కూడా సిబ్బంది చెప్తున్నారు. ఇదే కొండ ముచ్చు తహశీల్దార్ కార్యాలయం నుంచి బయటకు వచ్చాక దారినపోయే ప్రజలను కూడా భయభ్రాంతులకు గురి చేస్తుంది. కొంత మంది ఇండ్లలోకి కూడా వెళ్ళి వారిని కూడా బెదిరిస్తుందని పలువురు చెప్తున్నారు. ఇప్పటికే పట్టణంలో కోతులు, కుక్కలు, పందులు బెడదతో ప్రజలు భయాందోళనలు చెందుతుంటే ఇప్పుడీ కొండముచ్చు కూడా తయారైందని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు వీటిపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని ప్రజానీకం కోరుతున్నారు.

# 'జనసేన, టిడిపితోనే దివ్యాంగుల సమస్యలకు పరిష్కారం'

బాపట్లరూరల్,,ఆక్టోబర్ 4,ప్రభాతవార్త : రా ష్ట్రంలోని దివ్యాంగుల సమస్యల పరిష్కారం జనసే,టిడిపితో నే సాద్యమని జనసైనికుడు గోగిన అధిశేషు అన్నారు. స్థానిక చీల్‌రోడ్డులోని జనసేన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 3వ తేదిన మచిలీపట్నంలో జరిగిన జనవాణీ కార్యక్రమంలో దివ్యాంగుల సమస్యలను పవన్‌కళ్యాణ్‌దృష్టికి తీసుకువెల్లామన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన టిడిపి పొత్తుల ద్వారా



విజయ సాధించి న తదుపరి దివ్యాంగుల సమస ్యలు అన్ని పరిష్కారమవుతాయన్నారు. దివ్యాంగులుఅ ందరూ ఎకతాటిపై రానున్న ఎన్నికల్లో జనసేన టిడిపి అభ్యర్థులకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు ఇమ్మడిశెట్టి మురళీ కృష్ణ,కె.వెంకటరెడ్డి, జి.నాగమల్లేశ్వరరావు,శ్రీనివాసరావు,వీర్రాజు,షేక్ సుభాని,తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష చారిత్రాత్మకమైన కార్యక్రమం

## -జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

పొన్నూరు, అక్టోబర్ 4,ప్రభాతవార్త: ప్రజల ముంగిటకే మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష అనే చారిత్రాత్మకమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దొప్పలపూడి గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి గ్రామాన్ని, ప్రతి ఇంటిలోని ప్రతి ఒక్కరికి ప్రాథమిక వైద్య పరీక్షల ద్వారా అనారోగ్య సమస్యలను గుర్తించి వారికి ఉచితంగా వైద్యం, మందులు అందించడంతోపాటు వారికి అవసరమైన సూచనలు అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. గ్రామంలో విలేజ్



క్లినిక్‌లు ఏర్పాటు చేసి అందుబాటులో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా డాక్టర్లు ఆశా వర్కర్లు, ఎఎన్ఎం, వాలంటీర్ల సహకారంతో మీ ఇంటి వద్దనే ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదలకు ఇంటి వద్దనే వైద్యం అందించే అరుదైన అవకాశాన్ని జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో సీఎం జగన్మోహనరెడ్డి ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం నుండి ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సహాయం పొందినా కూడా ఆరోగ్యం విషయంలో మెరుగైన వైద్యం చేయించుకోలేకపోతున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఇటువంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా వైద్యం అందించే ఇంత గొప్ప కార్యక్రమంలో అందరూ భాగస్వాములను చేసినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ పేద ప్రజలకు మంచి చేయాలని, అర్హత గల కుటుంబాలకు సంక్షేమ పథకాల లబ్ధి అందించి చేయూత అందిస్తున్నారన్నారు. పేద కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలని, అందుకు పిల్లలను చదివించాలని, అమ్మఒడి ద్వారా చేయూత అందించడం జరుగుతుందన్నారు రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన మార్పులు దేశంలోని మిగిలిన రాష్ట్రంలోనూ ప్రవేశపెడుతున్నారన్నారు. పిల్లలు చదువుకుంటే కుటుంబం అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార ్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. విద్యా, వైద్యం సచివాలయాలు, రైతే సేవలను గడప గడపకు తీసుకొని వచ్చిన ఘనత సీఎం జగన్‌కే సాధ్యమైందన్నారు. కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంపిపి ఇరువురు వైద్య శిబిరంలో రిజిస్ట్రేషన్ కౌంటర్, డాక్టర్ కన్సల్టేషన్ గదులు, ల్యాబ్ పరీక్షలు, మందులిచ్చే గదులు, కంటి పరీక్షల విభాగాలలో సేవలు అందిస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది నుంచి వివరాలను అడిగి తెలుసుకొన్నారు. కౌంటర్ల వద్ద ప్రజలు గుమిగూడకుండా ఐదుగురిని మాత్రమే అనుమతించాలని మిగిలి వారికి కేటాయించిన ప్రాంతంలో కూర్చునేలా వాలంటీర్లు, సచివాలయ, ఇతర సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. వైద్య శిబిరంలో చివరి పేషెంట్ వరకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించే వరకు వైద్య సిబ్బందితోపాటు ఇతర ఉద్యోగులు శిబిరంలో ఉండాలన్నారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రావణబాబు, తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్,ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు, ఎంపిపి భవనం పద్మలీల, మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి, పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, దొప్పలపూడి సర్పంచి కె.రమేష్, వైద్యాధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎలుకల నివారణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

## -వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల


పొన్నూరు, అక్టోబర్ 4,ప్రభాతవార్త: ఎలుకల నివారణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తద్వారా పంటలను కాపాడుకోవచ్చని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు సూచించారు. సామూహిక ఎలుకల నివారణా కార్యక్రమంలో భాగంగా బుధవారం అన్ని గ్రామాల్లో ఎలుకల నివారణకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఎలుకలు పంటలను దెబ్బతీస్తున్నాయని, వీటిన నివారణకు అందరూ సామూహికంగా ఎలుకల నివారణలో భాగస్వాములు కావాలన్నారు. ఎంపిపి భవనం



వ ద్మ లీ ల వ మా ట్లా డ ు త ూ అధికారులు సూచించిన విధంగా ఎలుకల నివారణా మందును వాడాలన్నారు. రైతులంతా వ్యవసాయశాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఎం జగన్మోహనరెడ్డి రైతుల ప్రయోజనం కోసమే ప్రతి సచివాలయం పరిధిలో రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవలను అందిస్తునా ్నరన్నారు. ఆర్బీకెల ద్వారా నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, ఎడిఎలు సిహెచ్ తిరుమలాదేవి, వి.రామకోటేశ్వరి, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ లంకపోతు పిచ్చిరెడ్డి, పంచాయితీ కార్యదర్శి రవి,రైతు భరోసా కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులున్నారు.

## 'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రజారోగ్యానికి ప్రాధాన్యం: -ఎంపిపి మోపిదేవి నిర్మలా హరినాథ్‌బాబు

రేపల్లె, అక్టోబర్ 4, ప్రభాతవార్త :ప్రజారోగ్యమే లక్ష్యంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేరిట రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్యశిబిరాలకు ప్రజల నుండి విశేషణ స్పందన లభిస్తుందని నిజాంపట్నం ఎంపిపి మోపిదేవి నిర్మలాహరినాద్‌బాబు అన్నారు.బుధవారం నిజాంపట్నంలో షాదీఖానా



వద్ద ఉన్న సచివాలయ ప్రాంతంలో ప్రజలకు వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు వైదు ్యలు, ఆరోగ్య తనిఖీలు చేసి 200 మందికి ఉచితంగా మందులు అందచేశారు. శస్త్ర చికిత్సలు అవసరమున్నవారికి హాస్పటల్‌కు రిఫరల్ చేశారన్నారు. ఎంతోమంది సంపన్నమైన కుటుంబాలు,ఆర్థికంగా స్థిరపడిన కుటుంబాలు కూడా వ్యాదుల బారిన పడి అనారోగ్యంతో ఆస్పత్రుల పాలై నిరుపేద కుటుంబాలాగా తల్లక్రిందులైన కుటుంబాలు ఎన్నో చూశామన్నారు. నిజాపట్నం పట్టణ సచివాలయ కన్వీనర్ నాజర్‌ఖాన్, సర్పంచ్ ఎంపిటిసి సభ్యులు, వైద్యులు ఆరోగ్య సిబ్బంది ఏపాల్గొన్నారు.

# 'నడికర్ తిలకం' రెండో షెడ్యూల్

సూపర్‌హిట్ చిత్రాల తర్వాత హీరో భోవినో థామస్ ఇపుడు నడికర్ తికం షూటింగ్ షెడ్యూల్‌లో బిజీగా ఉన్నారు.. ఆయన నటించిన మరో చిత్రం 'అజయంతే రందం మోషణం' కూడ త్వరలో విడుదల కాబోతోంది.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని వై.రవిశంకర్ , ఆ్టన్ అంటోనీ, అనూప్ వేణుమాధవ్ నిర్మాతలుగా లాల్ జూనియర్ దర్శకత్వంలో రూపొందుతున్న



చిత్రం నడికర్ తిలకం. మైత్రీ మూవీస్ నిర్మిస్తున్న తొలి మలయాళ చిత్రమిది.. ఇటీవల తొలి షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది. ఈ సినిమా ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. రామోజీ ఫిల్మ్‌సిటీ, గోల్కొండ ఫోర్ట్, బంజారా హిల్స్‌లో జరుగుతోందని మేకర్స్ తెలిపారు.. తర్వాతి షెడ్యూల్స్‌లో కొచ్చి, దుబాయ్, కాశ్మీర్ లొకేషన్స్‌లో షూటింగ్ జరుపుకోనుంది.. దాదాపు రూ.40 కట్లో బడ్జెట్‌తో రూపొందుతోంది.. 120 రోజులపాటు వివిధ లొకేషన్స్‌లో షూటింగ్ జరుపుకోనుంది.. బివినో థామస్ ఈచిత్రంలో సూపర్‌స్టార్ డేవిడ్ పడిక్కల్ పాత్ర పోషిస్తున్నారు.. ఈసినిమాలో బాలా పాత్రలో సౌభిన్‌షాహిర్ కన్పించనున్నారు.. భావన హీరోయిన్‌గా నటిస్తోంది. ధ్యాన్ శ్రీనివాసన్, అనూప్ మీన్ తదితరులు నటిస్తున్నారు.

# ఓంకార్ హారర్ థ్రిల్లర్ 'మాన్షన్ 24'

రాజుగారి గది సిరీస్ సినిమాలతో ప్రేక్షకులను హారర్ కామెడీతో ఆకట్టుకున్న దర్శకుడు ఓంకార్,.. ఈసారి మాన్షన్ 24 అనే సరికొత్త హార్ వెబ్‌సిరీస్‌తో రాబోతున్నారు. హాట్‌స్టార్ స్పెషల్స్‌గా డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ లో ఈ వెబ్‌సిరీస్ స్ట్రీమింగ్‌కానుంది.. ఇందులో వరలక్ష్మీశరత్‌కుమార్, అవికాగోర్, బిందుమాధవి , నందు తదితరులు నటిస్తున్నారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు.. దర్శకుడు ఓంకార్ మాట్లాడుతూ, వెబ్‌సిరీస్ అంటే టివి ప్రోగ్రామ్‌కు క్కువ సినిమాకు తక్కువ అనే ఇంప్రెషన్ ప్రేక్షకుల్లో ఉందనానవరు. అయితే ఇపుడు



ట్రెండ్ మారిందనానవరు.. కొద్దిరోజుల్లోనే ఓటిటి రీచింగ్ మరింత పెరుగుతుందన్నారు. నాకు బలం నా తమ్ముళ్లు కల్యాణ్, అశ్విన్‌అని వారు లేకుంటే సినిమా లేదన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకఉడు వికాస్ బాడిన, ఆర్ట్ డైరెక్టర్‌అశోక్‌కుమార్, డిఓపి రాజశేఖర్, ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి, హీరో అశ్విన్‌బాబు, నటి వరలక్ష్మి శరత్‌కుమార్ తదితరులు మాట్లాడారు.

# 'తంతిరం' రిలీజ్ డేట్ ఫిక్స్

మంచి కంటెంట్‌ను నమ్మి క్వాలిటీకి బడ్జెట్‌కి ఏ మాత్రం రాజీపడకుండా తీసిన చిత్రం 'తంతిరం'. ఈచిత్రంనుంచి విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ భారీ స్పందన వచ్చింది. అంతేకాదు ట్రైలర్‌కి దాంట్లో వచ్చి రీరికార్డింగ్‌కు థ్రిల్ అయ్యార. శ్రీకాంత్ గుర్రం , ప్రియాంకశర్మ వంటి అందమైన జంటను తీసుకుని దర్శకఉడు ముత్యాల మోహన్ దీపక్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ , సినిమా బండి బ్యానర్‌లో శ్రీకాంత్ కంద్రుగల నిర్మాతగా వ్యవహరస్తున్నారు. ఈచిత్రం అక్టోబర్ 13న విడుదల కానుంది., ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు..హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ,ఈచిత్రం తీయటానికి మా నిర్మాత, దర్శకుడు ఎంతోకష్టపడ్డారని తెలిపారు.



ఇపుడు ఈచిత్రాన్ని రిలీజ్ చేయటానికి దానికిమించి కష్టపడుతున్నారని తెలిపారు. తొలుత ఈచిత్రాన్ని సెప్టెంబర్ 25అనుకున్నామని, తర్వాత అకోస్టబర్ 6 అనుకున్నామని తెలిపారు. కానీ ఇపుడు అక్టోబర్ 13న కచ్చితంగా వస్తున్నామన్నారు. ఎపుడు వచ్చినా తంతిరం చాలా మంచి చిత్రమని అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు అజయ్ అరసడ, రచయితలు సారాజ్,వినీత్, దర్శకుడు ముత్యాల మెహర్‌దీపక్, హీరో శ్రీకాంత్, నిర్మాత శ్రీకాంత్ కంద్రగుల తదితరులు మాట్లాడారు.




# మామా మశ్చీంద్ర మంచి అనుభూతి నిస్తుంది...

సుధీర్‌బాబు, హర్షవర్ధన్ దర్శకత్వంలో చేస్తున్న చిత్రం మామా మశ్చీంద్ర.. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పిపై నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ నిర్మించారు.. టీజర్, ట్రైలర్‌కుమంచి స్పందన వచ్చింది. ఈనెల 6న ఈచిత్రం విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరో సుధీర్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. నా కెరీర్‌లోఇప్పటి వరకు నా వద్దకు వచ్చిన కథల్లో నాకు నచ్చినవి ఎంపిక చేసుకుని చేసినవే.. పలానా కథను చేయాలని ఎపుడూ అనుకోలేదు.,. అయితేతొలిసారిగా హర్షపై నమ్మకంతో తనతో వర్క్ చేయాలని నిర్ణయించాను.. తను చెప్పిన కథ నాకు నచ్చింది.. చాలా డిఫరెంట్‌గా ఉంది.. ఇందులో నన్ను



ఎక్సయిట్ చేసింది ఇదే . ఇప్పటి వరకు చాలా డిఫరెంట్ సినిమాలు చేసుకుంటూ వచ్చాను.. నేను ఇలాంటి పానరతలు కూడ చేయగలను... అని ప్రేక్షకులు యాక్సెప్ట్ చేశారు.. మామా మశ్చీంద్రలో ట్రిపుల్ రోల్ ఒక అవకాశంగా భావించాను.. ఇందులో మూడు పాత్రలకు మూడు డిఫరెంట్ యాసలు ఉంటాయి.. చాలా మలుపులు ట్విస్టులు ఇందులో ఉంటాయి. ఇది డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. ఇది మల్టీలేయర్ ఉన్న కథ.. సెంట్రల్ లేయర్ పరశురామ్ పాత్ర.. పరశురామ్ జీవితంలో ఒక సంఘటన జరుగుతుంది.. ఈ సంఘటనలో జైలుకి కూడ వెళ్తాడు.. బయటకు వచ్చిన తర్వాత తన జర్నీ ఎలా ఉంటుంది? తన పాత్ర మిగతా పాత్రలపై ఎలాంటి ప్రభావం చూపుతుంది.. తన జీవితాన్ని మార్చింది ఎవరు? ఇలా చాలాకోణాల్లో కథ ఆసక్తికరంగా సాగుతుంది. తదుపరి చిత్రాల విషయానికొస్తే మా న్నా సూపర్ హీరో డబ్బింగ్ దశలో ఉంది.. అలాగే నా కెరీర్‌లోబిగ్గెస్ట్ ప్రాజెక్టు హరోం హర.. కూడ జరుగుతోంది.

# రష్మికచే 'గంగం గణేషా' లిరికల్ సాంగ్

బేబి సిఇమా బ్లాక్‌బస్టర్‌తో హ్యాపీగా ఉన్న ఆనంద్‌దేవరకొండ , అదే ఉత్సాహంతో గంగం గణేశా మూవీతో రాబోతున్నారు.. యాక్షన్ కామెడీ జోనర్‌తో ఈ చిత్రం ఉంటుందని అంటున్నారు. హైలైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై కేదార్ సెలగం శెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ బొమ్మిశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.



# సమాజానికి ఉపయోగపడే మంచి కాన్సెప్ట్...థర్టీఫెలో

ఒక తండ్రి ..తనకొడుకుని సరైనా మార్గంలో పెట్టబోతే ఆ కొడుకు విచ్చలవిడిగా సమాజానికి హానికరంగా మారితే ..ఆ తండ్రి తీసుకునే నిర్ణయం ఏంటి? తండ్రి కొడుకులమధ్య జరిగే యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా థర్టీఫెలో చిత్రం ఉంటుందన్నారు.గూడూరి భద్రకాళీ సమర్పణలో రాజ్



ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై శాంతి చంద్ర దీపిక సింగ్, మిస్‌ఇండియా 2022 స్మ్రితి హీరో, హీరోయిన్లుగా నటించారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోందఇ.. ఈచిత్రాన్నిచాలా బాగా తీశారని అన్నారు. కార్యక్రమంలో హీరో శ్రీకాంత్, చిత్ర హీరో శాంతి చంద్ర, ఆడారి మూర్తి,హీరోయిన్ దీపికా సింగ్, హీరోయిన్ స్మ్రిత్ బలీజా మాట్లాడారు.

# 'మా ఊరి సిన్మా ' రిలీజ్‌కు రెడీ



శ్రీ మంజునాథ సినిమాస్ పతాకంపై రూపొందుతున్న చిత్రం మాఊరి సిన్మా..పోస్ట్‌ప్రొడక్షన్స్ పనులు పూర్తిచేసుకుంది. అక్టోబర్ 12న విడుదలకుసిద్ధమైంది.. నిర్మాత మాట్లాడుతూ, మా సినిమా

# రూల్స్‌రంజన్ ..అన్‌లిమిటెడ్ కామెడీ

కిరణ్ అబ్బవరం నేహాశెట్టి నటిస్తున్న చిత్రం రూల్స్ రంజన్.. ఈనెల 6న విడుదల కానుంది. ఈనేపథ్యంలో బుధవారం హీరో కిరణ్ అబ్బవరం మీడియాతో మాట్లాడారు. తొలినుంచి నేను ఇలాంటి టైటిల్‌ను బట్టి ఇది మాల్స్‌కు సంబంధించిందని తెలుస్తోంది. కార్యక్రమంలో



రూల్స్ రంజన్‌చిత్రానికి నిర్మాత ఏఎం రత్నం కుమారుడు రత్నం కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. స్టార్‌లైట్‌ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై.లి. బ్యానర్‌పై మురళీకృష్ణ వేమూరి , దివ్యాంగ్ లావానియా నిర్మించారు.

# 'నవంబర్‌లో 'తలకోన'

అక్షర క్రియేషన్ పతాకంపై స్వప్న శ్రీధర్‌రెడ్డి సమర్పణలో దేవర శ్రీధరరెడ్డి నిర్మాతగా నిర్మిస్తున్న చిత్రం తలకోన.. నగేష్ నారదాసి దర్శకత్వం వహిస్తున్నారు.. టాలీవుడ్ బాలీవుడ్‌లో సుపరిచితులైన నటీనపటులు నటిస్తున్నారు. భూమిక ప్రధానపాత్రలో నటిస్తున్నారు..నిర్మాత



మాట్లాడుతూ, తలకొన నిర్మాతగా నా మొదటి చిత్రం అన్నారు. షూటింగ్ అద్భుతంగా జరిగిందన్నారు. ఈచిత్రం తప్పకుండా అందరినీ అలరిస్తుందని అన్నారు.

# 1000 సోదాలు చేసినా ఒక్క పైసా దొరకలేదు



## అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ, అక్టోబరు 4: మద్యం కుంభకోణం కేసుపకు సంబంధించి ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు బుధవారం సోదాలు చేపట్టారు. ఈ తనిఖీలపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పందిస్తూ, బిజెపి, కేంద్ర ప్రభుత్వంపై పరోక్షంగా ఘాటు విమర్శలు గుప్పించారు. 2024 ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే ఇలాంటి తీవ్ర చర్యలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటివరకు 1000సార్లు సోదాలు జరిపినా, ఒక్క పైసా కూడా అక్రమమని తేల్చలేకపోయారని ఎద్దేవా చేశారు. 'గత యేడాది కాలంగా మద్యం కుంభకోణం జరిగిందంటూ దర్యాప్తు చేస్తూనే ఉన్నారు. ఇప్పటి వరకు వెయ్యికిపైగా సోదాలు జరిగాయి. కానీ ఎందులోనూ వారికి ఏదీ లభించలేదు. అక్రమంగా ఒక్క పైసాను కూడా గుర్తించి స్వాధీనం చేసుకోలేదు. ఇప్పుడు సంజయ్ సింగ్ నివాసంలోనూ వారికి ఏమీ దొరకదు. ఓటమి ఎదురవుతున్నప్పుడే ఇలాంటి తీవ్ర చర్యలకు పాల్పడుతారు. ఇప్పుడు జరుగుతున్నది అదే' అంటూ బిజెపిపై కేజ్రీవాల్ పరోక్షంగా విమర్శలు చేశారు. 'ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ సిబిఐ, ఇడి, ఐటి, పోలీసులు ఇలా అన్ని విభాఇగాలు మరింత యాక్టివ్‌గా పనిచేస్తాయి.

మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసులో ఇప్పటికే ఢిల్లీ మాజీ ఉపముఖ్య మంత్రి మనీశ్ సిసోడియాను అరెస్టు చేసిన విషయం విదితమే. అటు కేజ్రీవాల్‌ను కూడా ఈ కేసులో తొమ్మిది గంటల పాటు విచారించారు., తాజాగా ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ నివాసంలో ఈడీ అధికారులు బుధవారం తెల్లవారు జాము నుంచి సోదాలు జరుపుతున్నారు.

# ఇడి ప్రతీకార చర్యలకు పాల్పడకూడదు

## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, అక్టోబరు 4: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై సుప్రీంకోరన్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేసుల దర్యాప్తుల సమయంలో ఈడీ ప్రతీకార చర్యలకు పాల్పడకూడదని, చట్టప్రకారం వ్యవహరించాలని సూచించింది. గురుగావ్‌కు చెందిన ఎం3ఎం కంపెనీపై మనీలాండరింగ్ కేసులో ఆ కంపెనీ డైరెక్టర్లు బసంత్ బన్సల్, పంకజ్ బన్సల్ అరెస్టును కొట్టివేస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఓ అవినీతికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎం3ఎం డైరెక్టర్లు బసంత్ బన్సల్, పంకజ్ బన్సల్‌పై ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే జూన్ 1వ తేదీన ఈడీ అధికారులు ఎం3ఎం గ్రూప్, బన్సల్ సోదరుల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు జరిపారు. దీంతో వీరు జూన్ 9న పంజాబ్-హర్యానా హైకోర్టును ఆశ్రయించగా, జులై 5 వరకు వారికి అరెసుటన నుంచి మధ్యంతర రక్షణ కల్పించింది. అయితే జూన్ 14న వారిని ఈడీ అరెస్టు చేసింది. ఆ తర్వాత కోర్టు ఆదేశాలతో కస్టడీలోకి తీసుకుంది. ఈ అరెస్టును సవాలు చేస్తూ బన్సల్ సోదరులు పంజాబ్, హర్యానా హైకోర్టును ఆశ్రయించగా, వారి పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో వారు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం మంగళవారం విచారణ జరిపి వీరికి బెయిల్ మంజూరు చేసింది. ఆ ఉత్తర్వులు కాపీ తాజాగా బయటికొచ్చింది. కాగా విచారణ సమయంలో ఈడీ అధికారుల చర్యలపై సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది.' ఈడీ ప్రతి చర్య పాదర్శకంగా, ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. కానీ ఈ కేసులో దర్యాప్తు సంస్థ తన అధికారులను, విధులను అనుసరించడంలో విఫలమైనట్లు తేలింది. ఈడీ ప్రతీకారపూరిత చర్యలకు పాల్పడకూడదు. అత్యంత పాదర్శకంగా, న్యాయంగా వ్యవహ రించాలి. ఈడీ అడిగిన ప్రశ్నలకు నిందితులు సమాధానాలు చెప్పలేదన్న కారణంతో వారిని అరెస్ట్ చేయడం సరికాదు. మనీలాండరింగ్ చట్టం కింద వారు నేరానికి పాల్పడ్డారని చెప్పేందుకు కచ్చితమైన ఆధారాలను సేకరించి అరెస్టు చేయాలి. అంతేకానీ, సమన్లకు సరిగా స్పందించలేదని ఎవరినీ అరెస్టు చేయకూడదు. అంతేకాకుండా అరెస్టు సమయంలో అందుకు గల కారణాలను కూడా నిందితులకు లిఃతపూర్వకంగా అందించాలి' అని ధర్మాసనం ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది.



## అంతరిక్షంలో చెత్త వదిలినందుకు

# రూ.1.24 కోట్ల పెనాల్టీ

వాషింగ్టన్, అక్టోబరు 4: అంతరిక్షంలో చెత్తను వదిలేసినందుకు డిష్ నెట్‌వర్క్ కంపెనీకి అమెరికా ప్రభుత్వానికి చెందిన ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్ (ఎఫ్‌సిసి) 1,50,000 డాలర్ల అంటే రూ.1.24 కోట్లు పెనాల్టీ విధించింది. అంతరిక్షంలో ప్రమాదకరమైన చెత్త వదిలినందుకు ఇలా జరిమానా విధించడం అమెరికాలో ఇదే మొదటిసారి కావడం విశేషం. డిష్ నెట్‌వర్క్ కంపెనీ 2002లో ఎకోస్టార్-7 అనే ఉపగ్రహాన్ని ప్రయోగించింది. భూమి నుంచి 36వేల కిలోమీటర్ల ఎత్తులో కక్ష్యలోకి చేరుకున్న ఈ ఉపగ్రహం కాలపరిమితి 2022లో ముగిసింది. నిరుపయోగంగా మారిన ఉపగ్రహాన్ని కక్ష్య నుంచి 299 కిలో మీటర్ల దూరం పంపించాల్సి ఉంది. 122 కిలోమీటర్లు వెళ్లాక ఇంధనం నిండుకోవడంతో అక్కడే ఆగిపోయింది. ప్రస్తుతం భూమిచుట్టూ పరిభ్రమిస్తోంది. ఇతర ఉపగ్రహాలకు ప్రమాదకరంగా మారింది. అంతరిక్షంలో కాలం చెల్లిన ఉపగ్రహాలను చెత్తగానే పరిగణిస్తారు. 1957 నుంచి ఇప్పటి వరకూ 10వేలకుపైగా శాటిలైట్లను అంతరిఓంలోకి ప్రయోగించారు. వీటిలో సగం శాటిలైట్లు పనిచేయడం లేదు.

# సిక్కింలో వరదలు - 23 మంది ఆర్మీ సిబ్బంది గల్లంతు



గ్యాంగ్‌టక్, అక్టోబరు 4: ఈశాన్యరాష్ట్రం సిక్కింలో ఆకస్మిక వరదలు సంభవించాయి. మంగళవారం అర్థరాత్రి కురిసిన కుండపోత వర్షానికి లాచెన్ లోయలో గల తీస్తా నది ఉప్పొంగడంతో ఈ వరదలు చోటు చేసుకున్నాయి. ఇందులో 23 మంది ఆర్మీ సిబ్బంది గల్లంతైనట్లు రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఉత్తర సిక్కింలోని లోనాక్ సరస్సు ప్రాంతంలో మంగళవారం రాత్రి కుండపోత వర్షం కురిసింది. దీంతో తీస్తా నది నీటిమట్టం ఒక్కసారిగా పెరిగింది. అదే సమయంలో చుంగ్‌థాంగ్ డ్యామ్ నుంచి నీటిని విడుదల చేయడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. ఫలితంగా దిగువ ప్రాంతంలో నీటిమట్టం 15-20 అడుగుల మేర పెరిగింది. దీంతో అర్థరాత్రి 1.30 గంటల ప్రాంతంలో ఈ మెరుపు వరదలు సంభవించాయి. వరదల తీవ్రతకు లాచెన్ లోయలోని ఆర్మీ పోస్టులు నీట మునిగాయి. సింగ్తమ్ ప్రాంతంలో ఆర్మీ వాహనాలు కొట్టుకుపోయాయి. అందులోని 23 మంది సిబ్బంది గల్లంతైనట్లు ఈస్ట్రన్ కమాండ్ ఓ ప్రకటనలో వెల్లడించింది. 41 వాహనాలు నీటమునిగినట్లు తెలిపింది. గల్లంతైన సిబ్బంది కోసం గాలింపు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. వరదలు సంభవించిన ప్రాంతంలో ఇంటర్నెట్ సదుపాయం సరిగా లేదు. దీంతో అక్కడి ఆర్మీ సిబ్బందిని కమాండ్ స్థాయి అధికారులు సంప్రదించడం కష్టంగా మారిందని సైనిక వర్గాలు వెల్లడించాయి. ఇక తీస్తా నది ఉగ్రరూపం దాల్చడంతో సింగ్తమ్ ఫుట్ బ్రిడ్జ్ కుప్పకూలింది. అటు పశ్చిమ బెంగాల్, సిక్కింను కలిపే 10వ నంబరు జాతీయ రహదారి చాలా చోట్ల కొట్టుకుపోయింది. మెరుపు వరదలతో అనేక లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు చోట్ల రహదారులు నీటమునిగాయి. వరదలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమంగ్ స్పందించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి, అవసరమైన సహాయక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అటు తీస్తా నది పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది.

## దేశంలో కరోనా తాజా కేసులు - 42

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్4: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 42 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,916కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,458మంది కోలుకోగా 426మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,032కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,632కి చేరగా,80,22,933మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,311కి చేరింది.అందులో 68,35,249మంది కోలుకున్నారు.72,043మంది మరణించారు.

## భూ కుంభకోణం కేసులో లాలూకు ఊరట

న్యూఢిల్లీ, అక్టోబరు 4: భూ కుంభకోణం కేసులో రాష్ట్రీయ జనతా దళ్ పార్టీ అధినేత, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఢిల్లీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇదే కేసులో ఆయన సతీమణి రబ్రీదేవి, ఆయన కుమారుడు, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్, కుమార్తె, ఆర్జేడీ ఎంపి మీసా భారతీలకు కూడా బెయిల్ ఇస్తూ ఉత్తర్వులు జారీచేసింది. లాలూ కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిం చేందుకు కొందరు అభ్యర్థుల నుంచి భూములు తీసుకున్నారన్న అభియోగాలపై ఆయనతోపాటు మరో 15 మందిపై గతేడాది మే 18న సిబిఐ కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. అదే యేడాది అక్టోబరులో తొలి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేయగా, ఈ యేడాది జులై 3న మరో ఛార్జ్‌షీట్‌ను సమర్పించింది. ఈ యేడాది సెప్టెంబరు 22న ఈ కేసులో విచారణకు హాజరుకావాలని నిందితులకు సమన్లు జారీచేసింది. ఈ నేపథ్యంలో లాలూ ప్రసాద్ ఢిల్లీలో రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. బుధవారం లాలూ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ గీతాంజలి గోయల్ బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. 2004 నుంచి 2009 వరకు కేంద్రంలో యుపిఎ హయాంలో లాలూ రైల్వే మంత్రిగా ఉన్నారు.





# వాయుసేన చేతికి తొలి తేజస్ ట్విన్ సీటర్ విమానం

బెంగళూరు, అక్టోబర్ 4: పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్ ట్విన్ సీటర్ తొలి విమానాన్ని హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ భారత వాయుసేనకు అందచేసింది. బెంగళూరులోని హాల్ ప్రధాన కార్యాలయంలో కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్‌భట్, ఎయిర్ చీఫ్ మార్షల్ వీర్ చౌధరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వాయుసేన శిక్షణ అవసరాల అనుగుణంగా ఇద్దరు కూర్చునేలా దీన్ని అభివృద్ధి చేశారు. అత్యవసర సమయంలో పూర్తిస్థాయి యుద్ధ విమానంగా పనిచేసే సామర్థ్యం తేజస్ ట్విన్ సీటర్‌కు ఉందని హాల్ తెలిపింది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న ఈ విమానాలు భారత ఏరోస్పేస్ సామర్థ్యానికి ప్రతీకని హాల్ పేర్కొంది. వీటిలో స్టాటిక్ స్టెబిలిటీ, క్వాడ్రాప్లెక్స్ ఫ్లైబైవైర్ ఫ్లైట్ కంట్రోల్, కేర్‌ఫ్రీ మేనొవరింగ్, ఆధునిక గ్లాస్ కాక్‌పిట్, ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఏవియోనిక్స్ సిస్టమ్స్, అత్యాధునిక ఎయిర్‌ఫ్రేమ్ వంటి ఫీచర్లు ఉన్నాయని తెలిపింది. ఇలాంటి ఫీచర్లు కలిగిన యుద్ధ విమానాలు ప్రపంచంలో కొన్ని దేశాలు వద్ద మాత్రమే ఉన్నాయని, తేజస్ రాకతో వాటి సరసన భారత్ కూడా నిలిచిందని వెల్లడించింది. వర్ధమాన పైలట్లను ట్విన్ సీటర్ పైలట్ల నుంచి పూర్తిస్థాయి ఫైటర్ పైలట్లుగా మార్చాలనే వ్యూహాత్మక లక్ష్యంతో వీటిని డిజైన్ చేసినట్లు తెలిపింది. మొత్తం 18 ట్విన్ సీటర్ తేజస్ యుద్ధ విమానాలను వాయుసేన కోసం కంపెనీ తయారుచేయనుంది. తొలి విడతలో భాగంగా 2023,24 మధ్య కాలంలో ఎనిమిది విమానాలను వాయుసేనకు అందివ్వనుంది. 2026,27 మధ్య మిగిలిన రెండు విమానాలను సిద్ధం చేయనుంది.

## సముద్రం ఉచ్చులో చైనా అణు జలాంతర్గామి

# 55 మంది సబ్‌మెరైనర్ల మృతి!

బీజింగ్, అక్టోబరు 4: చైనాకు సమీంపలోని ఎల్లో సముద్ర జలాల్లో భారీగా అణుప్రమాదం జరిగింది. చైనాకు చెందిన ఓ అణు సబ్‌మెరైన్ ఇక్కడ ఏర్పాటు చేసిన ఓ ఉచ్చులో చిక్కుకుపోయింది. ఫలితంగా డజన్ల సంఖ్యలో సబ్‌మెరైనర్ల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. ఈ విషయాన్ని బ్రిటిష్ మీడియా సవివరంగా కథనాలు ప్రచురించింది. చైనా నోరు మెదపకపోవడంతో అణులీకులు ఏమైనా జరిగాయా? అనే విషయం వెల్లడి కావడం లేదు. చైనాకు చెందిన అణుశక్తి సబ్‌మెరైన్' 093-417' ఆగస్టు 21న ఘోర ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాద ఘటనలో అణుసబ్‌మెరైన్‌లో ఉన్న 55 మంది సబ్‌మెరైనర్ల ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. ఆగస్టులో ఈ ప్రమాదం జరిగినా.. చైనా ఇప్పటి వరకు నోరు మెదపలేదు. తాజాగా బ్రిటన్ ఇంటెలిజెన్స్ వర్గాల నివేదికల ఆధారంగా 'డైలీ మెయిల్' బాంబులాంటి కథనాన్ని ప్రచురించింది. దీంతోపాటు ఆగస్టులోనే అమెరికా నౌకాదళ నిపుణులు ఈ సబ్‌మెరైన్ ప్రమాదం గురించి చెప్పగా.. అప్పట్లో తైవాన్, చైనా రెండూ ఈ ప్రచారాన్ని తోసిపుచ్చాయి. కానీ, తాజాగా బ్రిటన్ సబ్‌మైరైనర్లు కూడా ఈ ప్రమాదం విషయాన్ని ధ్రువీకరించారు.

**ఆరు గంటలపాటు ప్రాణవాయువు అందక:** చైనాలోని షాండాంగ్ ప్రావిన్స్‌లోని ఎల్లో సముద్రంలో ఆగస్టు 21వ తేదీ ఉదయం 8.21 గంటలకు పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీకి చెందిన అణుశక్తి సబ్‌మెరైన్ '093-417' యాంకర్ చైన్ సముద్రంలో చిక్కుకుపోయింది. ఈ అత్యాధునిక సబ్‌మెరైన్ దాదాపు 350 అడుగులకుపైగా పొడవు ఉంటుంది. దీంతో ఆ జలాంతర్గామిలో బ్యాటరీల శక్తి అయిపోయింది. ఫలితంగా అందులో ఉన్న ఎయిర్ ప్యూరిఫైయర్, ఎయిర్ ట్రీట్‌మెంట్ వ్యవస్థలు పనిచేయడం ఆగిపోయి ఉండొచ్చని బ్రిటన్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. దీంతో ప్రత్యామ్నాయ వ్యవస్థకు మార్చారు. కానీ, అది కూడా విఫలం కావడంతో గాలి కలుషితమై హైపాక్సియా అనే పరిస్థితి ఏర్పడింది. దీనికి మరమ్మతులు చేయడానికి దాదాపు ఆరు గంటల సమయం పట్టినట్లు బ్రిటన్ నివేదికలు చెబుతున్నాయి. ఈ సమయంలో 55 మంది ప్రాణాలు వదిలినట్లు తెలుస్తోంది. మృతుల్లో 22 మంది ఆఫీసర్లు, ఏడుగురు ఆఫీసర్ క్యాడెట్లు, తొమ్మిది మంది పెట్టీ ఆఫీసర్లు, 17 మంది నావికులు ఉన్నారు. మృతుల్లో సబ్‌మెరైన్ కెప్టెన్ కర్నల్ షూ యోంగ్ పెంగ్ ఉన్నారు.

**పశ్చిమదేశాల నౌకల కోసం వేసిన ఉచ్చులో చిక్కుకొని:** ఈ సబ్‌మెరైన్ ప్రమాదం జరిగిన ప్రదేశానికి సమీపంలో క్వింగ్ డావ్ నౌకాదళ స్థావరం ఉంది. ఇక్కడికి అమెరికా, బ్రిటన్ జలాంతర్గాములు కూడా రాకుండా ఎల్లో సముద్రంలో డ్రాగన్ ఏర్పాటు చేసిన 'చైన్, యాంకర్ ఉచ్చు'లో దాని సబ్‌మెరైనే



చిక్కినట్లు డైలీ మెయిల్ కథనంలో పేర్కొంది. బీజింగ్ నౌకాదళం ఇలాంటి ఉచ్చులను వినియో గిస్తూ ఉంటుంది. ఈ ప్రమాదంపై స్పందించేందుకు బ్రిటన్‌కు చెందిన రాయల్ నేవీ తిరస్కరించింది. మరోవైపు ఈ ఘటన జరిగిందని నమ్మేందుకు బలమైన కారణాలున్నాయని ఓ బ్రిటన్ సబ్‌మెరైనర్ వివరించారు. చైనా సబ్‌మెరైన్లలో విపత్కర పరిస్థితుల్లో కార్బన్‌డై ఆక్సైడ్‌ను తీసుకొని ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసే కిట్లు లేకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఆగస్టులో తోసిపుచ్చిన చైనా:** ఈ ఘటన జరిగిన వెంటనే పశ్చిమ దేశాలకు చెందిన పలు పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. అప్పట్లో చైనా, తైవాన్ అధికారులు ఇలాంటి ఘటన ఏదీ జరగలేదని తోసిపుచ్చారు. అమెరికాకు చెందిన నౌకాదళ నిపుణుడు హెచ్ఐ సట్టన్ ఆగస్టు 22న చైనా నౌకాదళంలో శిక్షణ సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

ఆ సమయంలో ప్రమాదం జరిగిన సబ్‌మెరైన్ నుంచి ఎన్‌క్రిప్టెడ్ ఆటోమేటిక్ సిగ్నల్స్ కూడా పొరుగు దేశాలకు అందినట్లు తెలుస్తోంది. అదే సమయంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొన్నారు. ఆయన ప్రసంగం నుంచి హఠాత్తుగా వైదొలిగారు. ఈ క్రమంలో చైనా వాణిజ్య మంత్రి వాంగ్ వాక్వింగ్ అధ్యక్షుడి ప్రసంగ పాఠాన్ని సదస్సుకు చదివి వినిపించడం చర్చనీయాంశంగా మారింది. ఈ సబ్‌మెరైన్ ప్రమాద వివరాలు తెలియడంతోనే జిన్‌పింగ్ ప్రసంగం నుంచి వైదొలిగినట్లు భావిస్తున్నారు.

# అమెరికా చరిత్రలో తొలిసారి స్పీకర్‌కు ఉద్వాసన

వాషింగ్టన్, అక్టోబరు:4:అగ్రరాజ్యం అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ కెవిన్ మెకార్థీని పదవి నుంచి దించేశారు. ఆయనకు వ్యతిరేకంగా రిపబ్లికన్ పార్టీ నేత మ్యాట్‌గేజ్ అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చారు. దీనిపై ఓటింగ్ చేపట్టి మెకార్థీని తొలగించారు. ఇలా ఓ స్పీకర్‌ను బలవంతంగా పదవీచుతిడిని చేయడం అమెరికా చరిత్రలో ఇదే తొలిసారి. కాగా సుదీర్ఘ ఓటింగ్ తర్వాత ఈ యేడాది జనవరిలోనే మెకార్థీ స్పీకర్ పదవి చేపట్టగా 10 నెలలు తిరగకుండానే ఆయన ఉద్వాసనకు గురవడం గమనార్హం. గతేడాది జరిగిన మధ్యంతర ఎన్నికల్లో అమెరికా కాంగ్రెస్ ఎగువసభ సెనెట్‌ను అధికార డెమోక్రటిక్ పార్టీ కైవసం చేసుకుంది. కానీ ప్రజాప్రతినిధుల సభలో మెజారిటీ సాధించలేకపోయింది.



దిగువసభలోని మొత్తం435 సీట్లకు డెమోక్రాట్లు 213 సీట్లు గెలిస్తే, ప్రతిపక్ష రిపబ్లికన్లు అంతకు తొమ్మిది సీట్లు ఎక్కువగా 222 సీట్లతో మెజారిటీ పక్షంగా నిలిచారు. అయినప్పటికీ సభాపతిని ఎన్నుకోవడానికి రిపబ్లికన్లు అపసోపాలు పడ్డారు. పార్టీలో అంతర్గత విభేదాల కారణంగా రిపబ్లికన్ల మధ్య అంత సులువుగా ఏకాభిప్రాయం కుదరలేదు. నాలుగు రోజులపాటు ఏకంగా 15 దఫాలు ఓటింగ్ నిర్వహించగా చివరకు కెవిన్ మెకార్థీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. అయితే ఆ సమయంలో మెకార్థీ పదవిని చేజిక్కించుకోవడం కోసం పార్టీ నేతలతో ఓ ఒప్పందం చేసుకున్నారు. తన ఉద్వాసనకు ఒక్క రిపబ్లికన్ సభ్యుడు డిమండ్ చేసిన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్‌కు సమ్మతిస్తానని అన్నారు. ఇప్పుడదే ఒప్పందంతో మెకార్థీపై రిపబ్లికన్ నేత మ్యాట్ గేజ్ అవిశ్వాసం తీసుకొచ్చారు. స్పీకర్ పదవి చేపట్టిన నాటి నుంచి మెకార్థికి పలుమార్లు వ్యతిరేకత ఎదురైంది. హామీలను నిలబెట్టుకోలేదన్న ఫిర్యాదులూ వచ్చాయి. ఈ క్రమంలోనే గత వారాంతంలో అమెరికా ఫెడరల్ ప్రభుత్వాన్ని షట్‌డౌన్ ముప్పు నుంచి తొలగించేందుకు ఆయన తీసుకున్న చర్యలు మెకార్థీని ఇబ్బందుల్లోకి నెట్టేశాయి. 45 రోజులపాటు నిధుల మంజైరుకు ఇబ్బందిలేకుండా చేసే స్వల్పకాల బిల్లులకు గతవారం ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టారు. అయితే ఈ బిల్లులను తొలుత రిపబ్లికన్లు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో బిల్లులు ఆమోదం పొందడం అసాధ్యమైన పరిస్థితుల్లో దిగువ సభ స్పీకర్ మెకార్థీ ప్రత్యేక చొరవ చూపారు. దేశ ప్రజలకు కలిగే ఇబ్బందులు నివారించేందుకు బిల్లులను ఆమోదించాలని సభ్యులను కోరారు. దీంతో స్పీకర్ మాటకు తలొగ్గి రిపబ్లికన్లు బిల్లుకు ఆమోదం తెలిపారు. అయితే ఈ పరిణామంతో మెకార్థీపై వ్యతిరేకత మరింత పెరిగింది. పదవిని కాపాడుకునేందుకు ఆయన డెమోక్రాట్లతో చేతులుకలిపారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే ఆయనపై రిపబ్లికన్లు అవిశ్వాసానికి సిద్ధమయ్యారు. స్పీకర్ పదవి కోసం ఈ ఏడాది జనవరిలో మెకార్థీతో తీవ్రంగాపోటీ పడిన రిపబ్లికన్ నేత మ్యాట్ గేజ్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తొలుత దీనిపై ప్రిసైడింగ్ అధికారి చర్చ చేపట్టారు. అనంతరం ఓటింగ్ చేపట్టగా 216,220 ఓట్లతో అవిశ్వాసం నెగ్గింది. ఫలితంగా మెకార్థీని పదవి నుంచి తొలగించి స్పీకర్ పదవి ఖాళీ అయినట్లు ప్రకటించారు. ప్రస్తుతానికి మరో రిపబ్లికన్ నేత పాట్రిక్‌హెన్రీకి తాత్కాలిక స్పీకర్ బాధ్యతలు అప్పగించారు. కొత్త స్పీకర్‌ను ఎన్నుకునేవరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. అయితే మెకార్థీ ఉద్వాసనతో ప్రతినిధుల సభలో రిపబ్లికన్ పార్టీలో మరోసారి గందరగోళం నెలకొంది. ఇప్పుడు కొత్త స్పీకర్‌ను ఎన్నుకోవడం రిపబ్లికన్లకు మరోసారి సవాల్‌గానే మారింది.



# 'న్యూస్‌క్లిక్' సోదాలు మీడియా స్వేచ్ఛపై అమెరికా కీలక వ్యాఖ్యలు

వాషింగ్టన్, అక్టోబరు 4: భారత్‌కు చెందిన ఆన్‌లైన్ వార్తల పోర్టల్ 'న్యూస్‌క్లిక్' ఆఫీసులు, ఆ సంస్థ పాత్రికేయుల నివాసాల్లో ఢిల్లీ పోలీసులు పెద్దఎత్తున సోదాలు చేపట్టిన విషయం విదితమే. ఈ తనిఖీలపై తాజాగా అమెరికా స్పందించింది. ఆ మీడియా సంస్థకు చైనాతో సంబంధాలున్నాయంటూ వచ్చిన కథనాలను తాము చూశామని అమెరికా సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. అయితే ఈ ఆరోపణల వాస్తవికతపై తాము ఇప్పుడే స్పందించలేమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియా స్వేచ్ఛపై కీలక వ్యాఖ్యలు చేశారు.' పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాతో ఆ మీడియా అవుట్‌లెట్‌కు సంబంధాలున్నాయంటూ వచ్చిన వార్తలను మేమూ చూశాం. కానీ ఆ ఆరోపణలు వాస్తవమా? కాదా? అన్నదానిపై స్పందించలేం' అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ విలేకరులతో అన్నారు. అయితే శక్తిమంతమైన, స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్యంలో మీడియా చేపడుతున్న బలమైన పాత్రకు తాము మద్దతిస్తున్నట్లు పేర్కొన్నారు. 'భారత్‌తో పాటు పలు దేశాల ప్రభుత్వాల వద్ద అమెరికా ఇలాంటి అంశాలను లేవనెత్తింది. దౌత్యపరమైన చర్యల్లో వీటిని ప్రస్తావించింది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో భావ వ్యక్తీకరణ స్వేచ్ఛతో పాటు జర్నలిస్టుల హక్కులను గౌరవించడం ఎంత అవసరమో గుర్తుంచుకోవాలని భారత్ సహా ఇతర దేశాలను కోరాం' అని వేదాంత్ పటేల్ వెల్లడించారు. ఇదిలా ఉండగా, సోదాలు అనంతరం వెబ్‌సైట్ వ్యవస్థాపకుడైన ఎడిటర్-ఇన్-చీఫ్ ప్రబీర్ పురకాయస్థ, హెచ్ఆర్ హెడ్ అమిత్ చక్రవర్తిని ఢిల్లీ పోలీసులు మంగళవారం అర్ధరాత్రి తర్వాత అరెస్టు చేశారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపర్చగా, వీరిద్దరిని న్యాయస్థానం ఏడు రోజుల పోలీసు కస్టడీకి అప్పగించింది. న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి రూ.కోట్ల నిధులు అందుతున్నాయంటూ ఈ యేడాది ఆగస్టులో న్యూయార్క్ టైమ్స్ సహా పలు అమెరికా పత్రికలు కథనాలు ప్రచురించాయి. అమెరికా కోటీశ్వరుడు నెవిల్లే రాయ్ సింగం, ఆయనకు చెందిన న్యూస్ క్లిక్, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనాకు చెందిన ప్రమాదకరమైన సాధనాలని పేర్కొన్నాయి. ఇటీవల దీనిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదు చేసి సోదాలు నిర్వహించింది. కొన్ని ఆస్తులను కూడా జప్తు చేసింది. ఈడీ సమాచారంతో ఉపా చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే మంగళవారం ఢిల్లీ సహా పలు ప్రాంతాల్లో న్యూస్‌క్లిక్ ఆఫీసులు, ఆ సంస్థ జర్నలిస్టుల ఇళ్లల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. వారి మొబైళ్లు, లాప్‌టాప్‌లు, కంప్యూటర్ల హార్డ్‌డిస్కులు తదితర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.



# 16న వరంగల్‌లో బిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటన

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్4: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తున్న వేళ అధికార బిఆర్ఎస్ పార్టీ స్పీడ్ పెంచింది. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో దిగే అభ్యర్థి జాబితాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికల మేనిఫెస్టోపై బిఆర్ఎస్ పార్టీ తాజాగా కీలక ప్రకటన చేసింది. అక్టోబర్ 16వ తేదీన వరంగల్‌లో బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను ప్లాన్ చేసింది. ఈ బహిరంగ సభలోనే సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేయనున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు. వరంగల్ సభలో మేనిఫెస్టోను ప్రకటిస్తున్నాం, శుభవార్త వినడానికి ప్రజలంతా సిద్ధంగా ఉండండీ, ఈసారి ప్రతిపక్షాలు మైండ్ బ్లాక్ అయ్యేలా బిఆర్ఎస్ మేనిఫెస్టో ఉంటుందని తెలిపారు.

# మేం ఫైటర్స్.. చీటర్స్ కాదు

## ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్

హైదరాబాద్, అక్టోబరు 4 ప్రభాతవార్త: తెలంగాణ ఏర్పడిన తరువాత తమ బాస్ ఎవరితోనూ పొత్తు పెట్టుకోలేదని ఆ అవసరం కూడా తమకు లేదని మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా బిజెపిపై మంత్రి కెటిఆర్ మండిపడ్డారు. రాష్ట్ర ఆవిర్భావం తరువాత మాతో పొత్తు కోసం ఎన్నో విజ్ఞప్తులు వచ్చాయన్నారు. కెసిఆర్‌ను ఓడిచేందుకు గతంలో ప్రతిపక్షాలు అన్ని కలిసి పనిచేసశారన్నారు. బిజెపి అంటే బిగ్గెస్ జూటా పార్టీ అన్నారు. 2018లో ఆ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ వచ్చి బిఆర్ఎస్‌కు మద్దతు ఇస్తామన్నారు.

# రవళి స్పిన్నింగ్ మిల్లు ప్రాసెస్ యూనిట్స్‌కు సిఎం జగన్ వర్చువల్ శంకుస్థాపన

## - పాల్గొన్న మంత్రులు సిహెచ్ శ్రీనివాస్, వేణుగోపాల్ కృష్ణ, తానేటి వనిత, కారుమూరి నాగేశ్వరరావు

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 4, ప్రభాతవార్త :** జిల్లాలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో తోడ్పాటు ఇవ్వడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లి నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వర్చువల్



విధానంలో రవళి స్పిన్నింగ్ మిల్లు విస్తరణ, కోరుకొండ మండలంలో హైటెక్ ఫార్మా మిల్లెట్ ప్రాసెస్ యూనిట్స్ శంకుస్థాపన చేశారు. బుధవారం పెరవలి మండలం ఖండవల్లిలోని రవళి స్పిన్నర్స్ ఆవరణలో జరిగిన జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి సిహెచ్ శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ,హోంమంత్రి డాక్టర్ తానేటి వనిత, పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, ఎమ్మెల్సీ వంకా రవీంద్ర, నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస నాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాకు చెందిన మూడు పరిశ్రమలకి శ్రీకారం చుట్టారని వాటిలో రూ. 150 కోట్లతో ఖండవల్లిలో రవళి స్పిన్నింగ్ మిల్లు విస్తరణ శంకుస్థాపన, కోరుకొండ మండలం కనుపూరులో రూ.4.5 కోట్లతో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు శంకుస్థాపన చెయ్యగా, 3 ఎఫ్ ఆయిల్ ఫామ్‌తో రూ.250 కోట్లతో అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందని, జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఉన్నట్లు పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం తరుపున అన్ని సహాయ సహకారాలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నూతన జిల్లా ఏర్పాటు చేసిన నాటి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్ని విధాలుగా అండగా నిలిచినట్లు పేర్కొన్నారు. జిల్లాలో పరిశ్రమలు అభివృద్ధి చేసే దిశలో గ్రాసం ఇండస్ట్రీస్ విస్తరణ,ఆసాగో పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి స్వయంగా హాజరవ్వడం జరిగిందని తెలిపారు. రూ.150 కోట్లతో విస్తరిస్తున్న రవళి ఇండస్ట్రీస్ ద్వారా 1000 మందికి ఉపాధి, రూ.4.5 కోట్లతో నిర్మిస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా 20 మందికి , 3 ఎఫ్ ఆయిల్ ఫామ్ ద్వారా 1000 మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలకు జిల్లా యంత్రాంగం తరుపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటామని కలెక్టర్ మాధవీలత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, రవళి పరిశ్రమ జాయింట్ ఎండి వంక రాజకుమారి, డైరెక్టర్ వంక రఘువీర్, ఆర్డీఓ ఎస్.మల్లిబాబు, జిల్లా పరిశ్రమల అధికారి బి.వెంకటేశ్వరరావు, జిల్లా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ అధికారి ఏ.స్వాతి, మండల తహసీల్దార్ టి.రాజరాజేశ్వరి, మండల పరిషత్ అధ్యక్షులు కార్చెర్ల సీతారామ ప్రసాద్, ఖండవల్లి సర్పంచ్ నాగరాజు, ముక్కామల సర్పంచ్ త్రిమూర్తులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీఎం క్యాంపు కార్యాలయంలో..

గుంటూరు జిల్లా తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రవళి స్పిన్నింగ్ మిల్లు డైరెక్టర్ సింహాద్రి రఘువీర్ రవళి మాట్లాడుతూ రవళి స్పిన్నింగ్ మిల్లు ద్వారా 70శాతం మంది స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. మహిళలు ఆధారితంగా రవళి పరిశ్రమ పనిచేస్తున్నట్లు, ఇక్కడ ఎక్కువ శాతం మహిళే పనిచేస్తున్నట్లు తెలిపారు. సిఎం ఆశయాలకు అనుగుణంగా ఈ పరిశ్రమలో 70శాతం మంది స్థానికులకే ఉపాధి ఉద్యోగావకాశాలు ఇచ్చినట్లు తెలిపారు. స్పిన్నింగ్ మిల్లు విస్తరణ పూర్తి అయితే ప్రత్యక్షంగా 500 మందికి, పరోక్షంగా 500 మందికి ఉపాధి అవకాశాలు కల్పుతాయని రవళి తెలిపారు.



షార్‌లో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభిస్తున్న మిథాని సిఎండి డాక్టర్ సంజీవ్‌కుమార్ ఝూ

# ఇస్రో అభివృద్ధిలో ఎన్నో పరిశ్రమల భాగస్వామ్యం

## - మిథాని సిఎండి సంజీవ్‌కుమార్ ఝూ
## - షార్‌లో ఘనంగా ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు -2023 ప్రారంభం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 4 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధనలో ఎన్నో పరిశ్రమల సహకారం ఉందని హైదరాబాద్‌కు చెందిన మిథాని గ్రూప్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంజీవ్‌కుమార్ ఝూ పేర్కొన్నారు. ఇస్రో రూపొందిస్తున్న రాకెట్ల నిర్మాణంలో ప్రతి పరికరం మన దేశంలోనే తయారవుతుందని ఆయన చెప్పారు. బుధవారం శ్రీహరికోటలోని ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు-2023ను సంజీవ్‌కుమార్ ఝూ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రయాన్-3 ప్రపంచ రికార్డు సాధించి భారతీయ శాస్త్రవేత్తలకు ఎంతో పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిందని చెప్పారు. ఆ ప్రయోగ సమయాన తాను షార్‌లోనే ఉన్నానని, మళ్లీ రెండోసారి ఈ రోజు ప్రతిష్టాత్మకమైన అంతరిక్ష వారోత్సవాలను ప్రారంభిస్తున్నానని చెప్పారు. అయితే దేశం మొత్తం చంద్రయాన్-3 ప్రయోగ విజయం చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ వంటి అంశాల గురించి మాత్రమే చెబుతున్నారని, ఇక్కడ ఈ రాకెట్ ఉపగ్రహాల నిర్మాణంలో పాలుపంచుకున్న పరిశ్రమలను విస్మరిస్తున్నారని పేర్కొన్నారు. రాకెట్ పరిజ్ఞానంలో ప్రతి మెటీరియల్ మన దేశంలోని పరిశ్రమల్లోనే రూపొందిస్తున్నారని ఆయన అన్నారు. దేశంలోని అనేక పరిశ్రమలకు ఇస్రో ఒక హాల్‌మార్కుగా మారిందన్నారు. ఇస్రో వల్ల ఇండస్ట్రీలకు గుర్తింపు వస్తోందని, అదే విధంగా పరిశ్రమల కారణంగా ఇస్రో అభివృద్ధి చెందుతోందని ఆయన స్పష్టం చేశారు. అంతరిక్ష పరిశోధన సంస్థ దేశంలోని పరిశ్రమలకు అందిస్తున్న సహకారం మరచిపోలేనిదన్నారు. ఏపిజె అబ్దుల్‌కలామ్ వంటి మహోన్నత వ్యక్తుల స్ఫూర్తితో రక్షణరంగ మెటీరియల్ తయారు చేసేందుకు తమ మిథాని సంస్థ 1973లో ప్రారంభించినట్లు సంజీవ్‌కుమార్ ఝూ పేర్కొన్నారు. అనంతరం తాము జలాంతర్గాముల నిర్మాణంలోనూ పాలుపంచుకున్నామని, ఆ తర్వాత అంతరిక్ష విభాగంలో కాలుమోపి ఎన్నో ప్రత్యేకమైన, విలువైన పరికరాలు అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ మాట్లాడుతూ చంద్రయాన్-3, ఆదిత్య ఎల్1 ప్రయోగాలతో ప్రపంచం దృష్టి షార్‌పై కేంద్రీకృతమైందన్నారు. అంతరిక్ష పరిశోధనలో మిథాని వంటి పరిశ్రమల సహకారం ఎంతో ఉందని కొనియాడారు. శాటిలైట్ల ప్రయోగాల వల్లే దేశంలో ఇంటర్నెట్ సేవల్లో వేగం పుంజుకుందని గుర్తు చేశారు. అసోసియేట్ డైరెక్టర్ ఎ.సయ్యద్ హమీద్, షార్ కంట్రోలర్ ఎం.శ్రీనివాసరెడ్డి, ఈ సారి వారోత్సవాల కమిటీ ఛైర్మన్, ఎంఎస్ఎ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.సెంథిల్‌కుమార్, శ్రీహరికోట, సూళ్లూరుపేట ప్రాంతాల కార్యక్రమాల సబ్ కమిటీ కన్వీనర్ ఎస్.శంభుప్రసాద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అంతరిక్ష విజ్ఞానాన్ని ప్రచారం చేయడం, యువతలో ఇస్రోపై అవగాహన కల్పించడం కోసం అంతరిక్ష వారోత్సవాలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు. 1957 అక్టోబర్ 4న స్పుత్నిక్ అనే రాకెట్‌ను తొలిసారి ప్రయోగించడం, అనంతరం ఐక్యరాజ్యసమితి

అంతరిక్ష ప్రయోగాలు మానవాళికి మాత్రమే ఉపయోగపడాలని అక్టోబర్ 10న తీర్మానించడం,

ఈ రెండు తేదీల మధ్య వారంరోజుల పాటు ప్రపంచంలోని రాకెట్ విజ్ఞానం ఉన్న దేశాలన్ని అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తున్నాయి. షార్‌తో పాటు బుధవారం ఒరిస్సాలోని పూరిజగన్నాథ్ సంస్కృత విశ్వవిద్యాలయంలో కూడా ఈ వారోత్సవాలు మొదలయ్యాయి.

# పవన్ కల్యాణ్ కామెంట్స్‌కు ఆధారాలు చూపాలని నోటీసులు జారీ

## - కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్త ప్రతినిధి:** పవన్ కల్యాణ్‌కు ఆయన చేసిన కామెంట్స్‌కు ఆధారాలు చూపాలని కోరుతూ నోటీసులు జారీ చేసినట్లు కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా తెలిపారు. తన సభలో దాడులు జరుగుతాయని పవన్ కల్యాణ్ ఆరోపించారు. అక్కడ పూర్తి విచారణ,పరిశీలన చేసామన్నారు. పవన్ కేడర్‌కు ఇచ్చిన సందేశంపైన పూర్తి పరిశీలన చేసామన్నారు. పవన్ కల్యాణ్ ఆరోపణలకు ఏవైనా సాక్ష్యాలున్నాయా అని ఆయనకు నోటీసు ఇచ్చామని ఎస్పీ జోసెఫ్ అన్నారు. అసాంఘిక శక్తులు ఉంటే చర్యలు కచ్చితంగా తీసుకుంటామన్నారు. ఎటువంటి సమాచారంతో అలాంటి వ్యాఖ్యలు చేసారు. మా నోటీసుకుఉ పవన్ కల్యాణ్ నుంచి రిప్లై రాలేదన్నారు. వారి వ్యాఖ్యలలో పస ఉంటే మాకు చెప్పండి. మేము యాక్షన్ అనుకోవాలా? పవన్ కల్యాణ్ సభకు పూర్తి స్థాయి బందోబస్తు ఏర్పాటు చేసామన్నారు. వ్యాఖ్యలు,ఆరోపణలు సరైన ఆధారాలు లేకుండా చేయకూడన్నారు. బాధ్యతారాహిత్యంగా ఆరోపణలు చేస్తే పర్యవసానాలు ఉంటాయన్నారు. మా సమాచార వ్యవస్థ తమకుందన్నారు. మాకు ఎటువంటి సమాచారం లేదన్నారు. మేము నాలుగు రోజులుగా స్పెషల్ బ్రాంచ్ పోలీసులతో జల్లెడ పడుతున్నామన్నారు. రెచ్చగొట్టే భాష, సైగలు, లా అండ్ ఆర్డర్‌కు భంగం కలిగించే అంశాలు వాడడం మానుకుని మాట్లాడాలని కృష్ణాజిల్లా ఎస్పీ జాషువా హెచ్చరించారు. ప్రముఖ వ్యక్తుకు, పోలీసు శాఖ, ఉన్నతాధికారుల మీద వ్యాఖ్యలు చేస్తే మేం రికార్డు చేసి పరిశీలిస్తామన్నారు. ఇలాంటి ఆరోపణలు రాజకీయ పార్టీలు చేయెద్దని ఆయన కోరారు. జనసేన సభకు ఎలాంటి ఆటంకాలు రాకుండా తగిన భద్రతా ఏర్పాటు చేసామని ఎస్పీ తెలిపారు.

# మళ్లీ అధికారం మనదే

## - ఎందుకు ఆంధ్రకు జగనే కావాలి కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త బ్యూరో** పేదల పక్షాన నిలబడ్డారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచారు. కోట్ల రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో జమా చేశారు. వారి అప్పులు తీర్చుతున్నారు. మరోవైపు వారికి ఆస్తులు కూడబెడుతున్నారు. పేద వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు పూర్తిస్థాయి ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లిస్తున్నారు. వసతిదీవెన అందిస్తున్నారు. అందుకోసమే మళ్లీ జగన్ కావాలని కోరుకుంటున్నారు అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం బళ్లారి రోడ్డులోని ఎంవైఆర్ కళ్యాణమండపంలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమాన్ని చేపట్టారు. వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అధికారులే నేరుగా ఇంటింటికీ వెళ్తూ ప్రజల అవసరాలు తీర్చుతున్నారు. చంద్రబాబు తన హయాంలో ధనికుల పక్షాన నిలబడ్డారు. ప్రజాధనాన్ని వారి ఖాతాల్లో జమా చేసి అడ్డంగా దొరికి పోయారు. తన అనయాయుడు, బినామీల ఖాతాల్లో ప్రజాధనాన్ని జమా చేశారు. తప్పు చేసింది చంద్రబాబు నష్టపోయింది ప్రజలు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే అవకాశాన్ని చంద్రబాబుకు ఇచ్చినా విస్మరించి దోచుకున్నారు తప్ప ప్రజలను పట్టించుకోలేదు. కట్టుకథలు,



కాకమ్మ కథలు చెప్పి అమరావతి పేరుతో లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారు. తన హెరిటేజ్ కంపెనీతో పాడి రైతుల కష్టాన్ని దోచుకున్నారు. డ్వాక్రా మహిళలు, రైతుల రుణాలు మాఫీ చేస్తానంటూ నిలువునా మోసగించారు. యువతను నట్టేట ముంచారు.

**నిద్రలేవాలి కార్యకర్తల్లారా..!**

నిద్రపోతున్న కార్యకర్తల్లారా మేల్కొవాల్సిన సమయం వచ్చింది. అన్ని కేడర్ల నాయకులు, గృహ సారథులు, కార్యకర్తలు గడపగడపకు వెళ్లాలి. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేయాలి. జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలి, 2024 ఎన్నికలు సమీపిస్తున్నాయి. సైనికుల్లా పని చేయాలి, మరో 20 ఏళ్ల మనం అధికారంలో ఉండబోతున్నాం.

**చిన్నపిల్లల్లోనూ విషం నింపు తున్నారు..**

అధికారం కోసం తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్న పిల్లల్లోనూ విషం నిపుతున్నారు. చిన్నపిల్లలకు పచ్చ చొక్కాలు వేయించి మైకులు చేతికి ఇచ్చి ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రి గురించి నోటికివచ్చినట్లు మాట్లాడిస్తున్నారు. చివరకు నీచాతినీచంగా మహిళ జడ్జిలను దూషిస్తూ బరి తెగిస్తున్నారు. కనీసం గౌరవం లేకుండా ఇంత దుర్మార్గంగా మాట్లాడటం న్యాయమా..? ప్రజలే వారికి బుద్ది చెప్పాలి. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహ సారథులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, వాలీఎంటీర్లు, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి రోగుల అటెండర్లకు దేవస్థానం ప్రసాదం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 4 ప్రభాతవార్త** రోజు రోజుకు పెరుగుతున్న శ్రీకాళహస్తీశ్వరుని ఆదరణతో పాటు ప్రస్తుత చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవతో సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాముల్ని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల శ్రీకాళహస్తీశ్వరాలయానికి వెళ్ళి పరిశీలించిన చైర్మెన్ అంజూరు శ్రీనివాసులుకు అక్కడ రోగులు పలు సమస్యలను వివరించారు. అక్కడ బాలింతలకు వేడి నీళ్ళ సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నారని, ఇక్కడి పెషెంట్ల వద్ద ఉంటున్న అటెండర్లకు భోజన వసతి లేకుండా ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తెచ్చారు. ఈ అంశాన్ని చైర్మెన్ శ్రీనివాసులు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో చర్చించారు.





ఉచిత అన్న ప్రసాదాన్ని ప్రారంభిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**దేవస్థానం నుంచి రోజూ వంద మందికి:** శ్రీకాళహస్తీశ్వరాలయం దేవస్థానంలో ప్రతి రోజూ సుమారు పదివేల మందికి నిత్యాన్న ప్రసాదంను అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి ఏరియా ఆసుపత్రిలో రోగుల అటెండర్లకు ప్రతి రోజూ వంద మందికి భోజన వసతి కల్పించారు. ఈ పథకానికి 'ఉచిత అన్న ప్రసాదం' అని పేరు పెట్టారు. ఈ పథకాన్ని బుధవారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి అంటే ఎవరికైనా గుర్తుకొచ్చేది శివయ్య క్షేత్రం అన్నారు. ఇక్కడకు ప్రతి రోజూ కనీసం 20వేల మంది భక్తులు దర్శనానికి వస్తున్నారన్నారు. వారు స్వామి అమ్మవార్లకు భూరి విరాళాలను అందిస్తున్నారన్నారు. ఆ నిధులతో ప్రతి రోజూ దేవస్థానం పదివేల మందికి భోజన వసతి కల్పిస్తుందన్నారు. అన్ని సేవల కన్నా అన్నదానం మిన్న అని భావించి భక్తుల మనోభావాలకు కనుగుణంగా దేవస్థానం నిర్వహిస్తుందన్నారు. ఆసుపత్రిలో పరిస్తితి పరిశీలించిన మీదట ఇక్కడి రోగుల అటెండర్లకు భోజన వసతి కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో ప్రతి రోజూ దేవస్థానం నుంచి వంద మందికి భోజనం పంపే ఏర్పాట్లు చేసామని చైర్మెన్ వివరించారు. దీనికి శివయ్య ఉచిత అన్న ప్రసాదం అని నామకరణం చేసామన్నారు. ఏరియా ఆసుపత్రి పట్టణానికి కొంత దూరంలో ఉంది. ఎండలు మండుతున్నాయని కాబట్టి మధ్యాహ్నం ఎండలో వెళ్ళాలంటేఇబ్బంది పడటం గమనించామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆసుపత్రి సిబ్బంది, ధర్మకర్తల మండలి సభ్యుడు బుల్లెట్ జయశ్యాం, ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండు పాల్గొన్నారు.



గుంతకల్లు రైల్వే డివిజన్ ప్రధాన కార్యాలయం

# గుంతకల్లు రైల్వే డివిజన్ అభివృద్ధికి రూ.160.76 కోట్లు మంజూరు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 04 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమతోపాటు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల వరకు విస్తరించి మొత్తం 1,448.91 కిలోమీటర్లు కలిగియున్న దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ప్రయాణికుల, సిబ్బంది సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పన పనులను చేపట్టేందుకై రైల్వే బోర్డు రూ.160.76 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసింది. అనుబంధం-ఎలో చేపట్టనున్న పనులకై.. డివిజన్ పరిధిలోని గుంతకల్లు, రేణిగుంట, రాయచూరు, డోన్, ధర్మవరం రన్నింగ్ రూములలో మౌలిక వసతుల కల్పన పనులను చేపట్టేందుకై రూ.24.53 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. అలాగే గుంతకల్లు, డోన్, కడప, రేణిగుట, చిత్తూరు, ధర్మవరంలలోని టిటిఇల రెస్ట్ రూమ్‌లో అభివృద్ధి పనులకై రూ.18.04 కోట్లు, గుంతకల్లు, ధర్మవరంలలో రైల్వే ఆసుపత్రిలలో వైద్య సదుపాయాలకు సంబంధించిన సర్వీసు భవనాలకై అభివృద్ధికి రూ.5.84 కోట్లు, గుంతకల్లు రైల్వే కమ్యునిటీ హాల్ పునర్నిర్మాణం పనులకై తొమ్మిది కోట్ల రూపాయలు, డివిజనల్ రైల్వే గతి శక్తి యూనిట్ నూతన భవన నిర్మాణానికి సంబంధించి రూ.2.21 కోట్లు, గుంతకల్లు, కృష్ణా, రాయచూరు, ఆధోని, మంత్రాలయం, గుత్తి, డోన్, ధర్మవరం, పాకాల, పెండెకల్లు రైల్వే స్టేషన్లలో చేపట్టనున్న వివిధ విభాగాలకు సంబంధించిన అభివృద్ధి పనులకై రూ.27.57 కోట్లు అనుబంధం-ఎలో చేపట్టబోయే పనులకై మొత్తం రూ.92.74 కోట్ల రూపాయలను మంజూరు చేసింది.

అనుబంధం-బిలో.. డివిజన్ పరిధిలో ఉమ్మడిగా చేపట్టనున్న గుంతకల్లు రైల్వే జంక్షన్ కేంద్రంలో సమస్యాత్మక ప్రాంతాల్లో చతుర్భుజాకారంలో సరిహద్దు గోడలను నిర్మించేందుకు గాను రూ.5.70 కోట్లు, డివిజన్ పరిధిలోనిమంత్రాలయం, గుంతకల్లు, యాద్గీర్, రాయచూర్, ఆధోని, డోన్, గుత్తి, అనంతపురం, ధర్మవరం, కదిరి, కడప, నందలూరు, రేణిగుంట, చిత్తూరు, పాకాల రైల్వే స్టేషన్లలోని ఆర్‌పిఎఫ్ పోస్టేలలో సిసి కెమెరాల ఏర్పాటు, ఆర్‌పిఎఫ్ బారెకలతోపాటు కార్యాలయాల భవనాల అభివృద్ధి పనులకై రూ.24.21 కోట్లు అనుబంధం-బిలో మొత్తం రూ.68.02 కోట్లు, వెరసి మొత్తంగా అనుబంధం-ఎ,బిలలో పేర్కొన్న అభివృద్ధి పనులకై రైల్వే శాఖ రూ.160.75 కోట్ల రూపాయలను మంజూరు చేసింది.

# విన్నూత్న పథకాలు లబ్ధిదారుల ఇళ్లకు సహాయాలు

## మళ్లీ మళ్లీ జగనన్న ఎందుకు రావాలంటే బియ్యపు పవిత్రారెడ్డి

**శ్రీకాళహస్తిరూరల్,అక్టోబర్ 4 ప్రభాతవార్త** రాష్ట్రంలో రోజు రోజుకు విన్నూత్న పథకాలతో లబ్దిదారుల ఇళ్ళ వద్దకే,లబ్దిదారుల ఖాతాల్లోనే ప్రతి ఇంటికి లబ్ది చేకూర్చే పథకాలను రూపకల్పన చేసి అందజేస్తున్న ప్రపంచ చరిత్రలో ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని శ్రీకాళహస్తి నియోజకవర్గ వైకాపా నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. బుధవారం శ్రీకాళహస్తి మండలంలోని బివిపురం గ్రామంలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజల నుద్దేశించి ముఖ్యఅతిధిగా విచ్చేసిన పవిత్రారెడ్డి మాట్లాడుతూ 2019లో ఎన్నికల సమయం లోనూ, అంతకుముందు పాదయాత్ర చేసినపుడు జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల పేరుతో ఇచ్చిన హామీలనే కాకుండా ఎన్నో హామీలను అమలు చేస్తున్నారన్నారు.



జగనన్న సురక్షలో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న పవిత్రమ్మ

**కోరిన వరాలిచ్చే వాడు దేవుడు:కోరకనే వరాలిచ్చే వారు జగనన్న:**

సృష్టిలో మొక్కుకుంటే వరాలిచ్చే వాడు దేవుడు. అయితే రాష్ట్రంలో ఏ ప్రజలు కోరని వరాలిచ్చే ప్రత్యక్ష మనుషుల్లో దేవుడు జగనన్నగా జనం ఆరాధిస్తున్నారని పవిత్రారెడ్డి వివరించారు. ప్రతి కుటుంబానికి కనీసం రూ.5 నుంచి 10లక్షల ఆదాయాలను అందించిన నిరుపేదల దేవుడు జగనన్న అని పవిత్రమ్మ వివరించారు. నిరుపేదలను మహారాజులను చేయాలని చూస్తున్న దేవుడు జగనన్న పాలన మళ్ళీ మళ్ళీ రావాలని అందుకే ఆయన రాజ్యానికి మనం మద్దతుగా ఉండాలని పవిత్రారెడ్డి పిలుపు నిచ్చారు. అందరికి ఆరోగ్యం కల్పించాలనే లక్ష్యంతోనే 'జగనన్న సురక్ష' పథకాన్నిరూపొందించి 45 రోజుల పాటు వైద్యసేవలందించాలని నిర్ణయించారన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి రికార్డులు నమోదు చేస్తారని వివరించారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలోని ప్రజలు విజ్ఞులని ఎవరు సేవకులో ఎవరు స్వాహాకులో తెలుసునన్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల క్షేమాన్ని కాంక్షిస్తున్న మధుసూధనరెడ్డిని గెలిపించుకోవాలని పవిత్రమ్మ పిలుపునిచ్చారు. గహసారధులు, ఎఎన్ఎంలు, వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి ఆరోగ్య సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పవిత్రారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమాల్లో జడ్‌సిటిసి వెంకటసుబ్బారెడ్డి, ఎంపిపి భానుమూర్తి యాదవ్, మండల అధికారులు పాల్గొన్నారు.

# పివికెకె ఇంజినీరింగ్ కళాశాలకు ప్రతిష్టాత్మక ఎన్‌బిఎ గుర్తింపు

**అనంతపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త బ్యూరో** స్థానిక రుద్రంపేట, అనంతపురం పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ప్రతిష్టాత్మక నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్ సంస్థ (ఎన్‌బిఏ) గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ సాంకేతిక విద్యా బోధనలో అత్యంత అధునాతన ప్రమాణాలు, నియమ నిబంధనలు పాటిస్తున్న కళాశాలగా పేరు పొందిన పివికెకె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి ప్రతిష్టాత్మక నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బిఏ) సంస్థ వారు విచ్చేసి, కళాశాల యొక్క బోధనా సిబ్బంది, వారి బోధనా పద్దతులు, కళాశాల యొక్క భవన నిర్మాణాలు, ల్యాబులు, డిజిటల్ లైబ్రేరీ, ప్రాంగణ నియామకాలు ఇలా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి విధానం జాతీయ-అంతర్జాతీయ ప్రమాణాలకు తీసిపోకుండా నిర్వహిస్తున్నారని తెలిపి, కంప్యూటర్ సైన్స్, మెకానికల్, ఎలెక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగాలకు ఎన్‌బిఏ గుర్తింపు నిచ్చారని, దీనిని బట్టి పివికెకె ఐటి యొక్క సామర్థ్యం, విద్యార్థులు పట్ల అంకితభావం తెలుస్తోందని, ఈ గుర్తింపు రావడం కళాశాలకు ఒక గొప్ప మైలురాయి అని, దీని తరువాత మాపై మరింత బాధ్యత పెరిగిందని, అతి త్వరలో న్యాక్ గుర్తింపు కూడా లభించబోతోందని, తరువాత అటానమస్ హోదా కూడా లభించబోతోందని, దీని కోసం అహర్నిశలు కష్టపడిన బోధనా-బోధనేత సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల కరస్పాండెంట్ డా.పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా చేసుకొని శ్రీ బాలాజీ విద్యా సంస్థలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేశానని, వేలాది మందిని విద్యా వంతులుగా మార్చి ఉపాధి అవకాశాలు కల్పించి మరి వారి బంగారు భవితకు తోడ్పడుతున్నామని, దీన్ని గుర్తించి ఎన్‌బిఏ సంస్థ వారు గుర్తించి ప్రతిష్టాత్మక ఎన్‌బిఏ గుర్తింపు ద్వారా సత్కరించడం చాలా ఆనందాన్ని కలిగిందని తెలిపారు. పివికెకె ఐటిలకు లభించిన ఈ జాతీయ స్థాయి గుర్తింపునకు జెఎన్‌టియు అనంతపురం వైస్ ఛాన్సలర్ ఆచార్య రంగ జనార్ధన్, రిజిస్ట్రార్ ఆచార్య శశిధర్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి సింధూర, కేరళ మాజీ డిజిపి శంకర్‌రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.బండి రమేష్‌బాబు, డీన్ డా.సంతోష్‌రెడ్డి, డిప్లమో కళాశాల ప్రిన్సిపాల్ వైభవ్, బాలాజీ విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్ సంస్థ (ఎన్‌బిఏ) గుర్తింపు అందజేస్తున్న దృశ్యం

# ఈ తుగ్లక్ పాలన మాకొద్దు బాబోయ్.. చంద్రబాబు అరెస్టుపై వినూత్న నిరసన: మాజీ ఎమ్మెల్యే బండారు

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 4, ప్రభాతవార్త :** ఈ తుగ్లక్ పాలన మాకొద్దు బాబోయ్ అంటూ చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు నిరసనగా రావులపాలెంలో తుగ్లక్ వేషధారణలో ఉన్న వ్యక్తితో కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు నిరసన తెలియజేశారు. రావులపాలెం పార్టీ కార్యాలయం వద్ద 22వ రోజు క్లస్టర్ -10 (ఆలమూరు, కలవచర్ల, పెనికేరు, చింతలూరు, సూర్యారావుపేట, సంధిపూడి, పెదపళ్ల, పినపళ్ళ జొన్నాడ) గ్రామాల క్రిస్టియన్ విభాగం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రాష్ట్రాన్ని నాశనం చేస్తూ రాజధానిని ముక్కలు చేసి, అక్రమ అరెస్టులతో తుగ్లక్ పాలన నడుస్తుందన్నారు. ఈ పిచ్చి తుగ్లక్‌ను రాష్ట్రం నుండి ప్రజలు తన్ని తరిమేయాలని అలాంటి రోజులు వస్తాయని సత్యానందరావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బండారు అరెస్టు కరెక్టే - సిపిఐ నారాయణ

**నగరి, అక్టోబరు 4 ప్రభాతవార్త:** మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండారు సత్యనారాయణను అరెస్టు చేయడం తప్పేమీ కాదని సీపీఐ పార్టీ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. విమర్శలు, ప్రతి విమర్శలు చేసేటప్పుడు విమర్శ చేసేవారిని రాజకీయ ప్రత్యర్థులుగానే చూడాలి తప్ప వ్యక్తిగత ప్రత్యర్థులుగా చూడకూడదని సూచించారు. రాజకీయంగా ఎదుర్కోవాలే తప్ప క్యారెక్టర్ అసానియేషన్ చేయడం తగదన్నారు. మహిళా నాయకురాలిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీడీపీ నాయకులు నారాయణను అరెస్టు చేయడాన్ని అందుకే ఖండించలేదన్నారు.

# నారా భువనేశ్వరికి పలువురు సంఘీభావం



**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 4, ప్రభాతవార్త :** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని పలువురు నేతలు వివిధ వర్గాల వారు కలిసి సంఘీభావం తెలిపారు. రాజమహేంద్రవరంలో భువనేశ్వరి ఉంటున్న విడిది కేంద్రానికి పలు ప్రాంతాలకు చెందిన మహిళలు, నేతలు వచ్చి బుధవారం సంఘీభావం తెలిపారు. భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి హర్షకుమార్, ఆయన కుమారుడు శ్రీరాజ్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, గద్దె అనురాధ, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, బుద్దా నాగ జగదీశ్వర రావు, తెలంగాణాకు చెందిన పలువురు నేతలు కలిసి సంఘీభావం తెలిపారు.

# వైద్యవిద్యలోనూ తెలంగాణే నం.1



కండ్లకోయలో సిఎంఆర్ వైద్య కళాశాలను ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
## కండ్లకోయలో సిఎంఆర్ వైద్య కళాశాల ప్రారంభం

**మేడ్చల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** వైద్యంతోపాటు వైద్యవిద్యను పేదలకు అందించడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా ఉందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని కండ్లకోయ గ్రామంలో సీఎంఆర్ మెడికల్ సైన్సెస్ కళాశాలను బుధవారం ఆయన కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, గనులు, భూగర్భశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో కలిసి ప్రారంభించారు. హెలికాప్టర్ ద్వారా కళాశాల ప్రాంగణంలో దిగిన ఆయనకు బ్రహ్మాండంగా నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. కళాశాల ప్రారంభోత్సవ అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యవిద్యకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తు యాభై శాతం పేద విద్యార్థులను వైద్యులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. రాష్ట్రంలో గతంలో 2850 మెడికల్ సీట్లు ఉండగా నేడు నాలుగు రెట్లు అధికంగా తెలంగాణ రాష్ట్రం 10 వేల మంది డాక్టర్లను ప్రతి ఏటా తయారుచేస్తున్నదని అన్నారు. తెలుగు విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించడానికి ఇక్కడ సీట్లు లేక రష్యా, ఉక్రెయిన్, చైనాతో పాటు ఇతర దేశాలకు వెళ్లి నానా ఇబ్బందులు పడేవారని, కాని నేడు రాష్ట్రం దాటి వెళ్లకుండా స్వంత జిల్లాలోనే వైద్యులుగా మారుతున్నారంటే బిఆర్ఎస్ ప్రభుత్వం వైద్యవిద్యపై ఎంత అభివృద్ధి సాధించిందో గమనించాలన్నారు. హైదరాబాద్‌తోపాటు ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసి కేవలం వైద్యవిద్యకే కాకుండ పేదలకు అన్ని రకాల వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులే కాకుండ నూతన ప్రైవేట్ వైద్యవిద్యాలయాలతో 500 పడకల ఆస్పత్రులు ఏర్పాటవుతున్నాయన్నారు. కండ్లకోయలో సీఎంఆర్ వైద్య కళాశాల అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేయడం అభినంద నీయమని ఈ సందర్భంగా అన్నారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబ ఆధ్వర్యంలో మేడ్చల్ పరిసర ప్రాంతంలోనే నాలుగు వైద్య కళాశాలలు ఏర్పాటు చేశామని, ఈ కళాశాల ద్వారా నామమాత్రపు ఫీజుతో పేద విద్యార్థులను వైద్యులుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. తమ కళాశాల ద్వారా ఏర్పాటు చేసిన ఆస్పత్రుల్లో పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నామని తాను అనుకున్నవన్నీ సాధించామని, తన చివరి క్షణం వరకు పేదలకే తన జీవితాన్ని అంకితం చేస్తానని, ఇప్పటికే పేదలకు చేసిన సేవతో తన జీవితం ధన్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ వైద్య కళాశాల చైర్మన్ గోపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, ఫిర్జాదిగూడ కార్పోరేషన్ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, మేడ్చల్ జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, మల్లికార్జున్ ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్ రాములు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్‌లో సిఎంఆర్ షాపింగ్‌మాల్ ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు

## ఉప్పల్‌లో సిఎంఆర్ షాపింగ్‌మాల్ ప్రారంభం

సందడి చేసిన నటి కృతిశెట్టి.. హాజరైన నేతలు

**హైదరాబాద్ (ఉప్పల్), అక్టోబరు 4, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ, సిఎంఆర్ షాపింగ్‌మాల్‌ను బుధవారం రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మంత్రి తలసానితో పాటు ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి, మొదటి కొనుగోలుదారుడు, వాసవి గ్రూప్ సిఎండి యర్రం విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ సిఎంఆర్ లాంటి పెద్ద గ్రూప్ మన ఉప్పల్‌లో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. వస్త్రవ్యాపార రంగంలో సిఎంఆర్ సేవలు అభినందనీయమన్నారు. సిఎంఆర్ అధినేత, ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి వస్త్ర సౌరభం ఉప్పల్‌లో లభిస్తుందని, ప్రజలు తమకు కావాల్సిన అన్ని రకాల వేడుకలకు సిఎంఆర్ తగు విధంగా అన్ని మోడల్స్‌లో కుటుంబం అందరికి నచ్చే విధంగా వస్త్రాలు అతి తక్కువ ధరలకే అందించడం సిఎంఆర్ ప్రత్యేకత అన్నారు. ప్రతి వారికి అతి తక్కువ ధరలలో అన్ని రకాల వస్త్రాలు సిఎంఆర్‌లో లభిస్తాయన్నారు. సిఎంఆర్ మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ తమ 25వ షోరూమ్‌ను ఉప్పల్‌లో ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సిఎంఆర్ అంటే దివన్‌స్టాఫ్‌షాప్ అని, అందరికి నచ్చే విధంగా అన్ని రకాల స్టైల్స్, డిజైన్స్ లభిస్తాయన్నారు.

తమ వద్ద అన్ని వర్గాలకు అందుబాటు ధరలలో లభించే విధంగా లక్షలలో డిజైన్లు, వేలలో వెరైటీలు లభిస్తాయన్నారు. సినీతార కృతిశెట్టి సందడి చేసి ప్రత్యేక అకర్షణగా నిలిచారు. అన్ని ఫోర్లలో కలియ తిరుగుతూ తన శైలిలో ప్రజలను, అభిమానులను ఆకట్టుకునే విధంగా హావభావాలతో సందడి చేశారు. కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, తలసాని సాయికిరణ్ యాదవ్, దైవజ్ఞశర్మ, పలువురు పార్టీ నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రకాశ్ అంబేద్కర్‌తో కోదండరాం భేటీ

దేశ, రాష్ట్ర రాజకీయాలపై చర్చ

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** హైదరాబాద్ విచ్చేసిన అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్‌ను తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ. కోదండరామ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం దేశంలో, రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు పౌరసంఘాల పాత్ర తదితర అంశాలపై చర్చించారు. కేంద్రంలోని ఎన్డీయే, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు అప్రజాస్వామిక, అనైతిక పాలన సాగిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ రెండు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక పద్ధతిలో పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందనీ, ఇందుకోసం సుదీర్ఘ ప్రజా ఉద్యమాలను నిర్మించాలనీ, ఈ దిశగా మేధావులు, పౌరసంఘాలు కలసి రావాలని ప్రకాశ్ అంబేద్కర్, కోదండరామ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా, కోదండరాం వెంట టీజేఎస్ నేత బైరి రమేశ్ ఉన్నారు.

## టెంపుల్ ఆర్కిటెక్చర్‌లో బిఎ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** ఆలయ నిర్మాణంలో మూడు సంవత్సరాల బీఏ డిగ్రీలో ప్రవేశానికి ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ (వైటీడీఏ) ప్రకటించింది. బీఏ (ట్రెడిషనల్ స్కల్ప్చర్, ఆర్టిటెక్చర్) కోర్సులో ప్రవేశానికి ఈనెల 16 సాయంత్రం 4.30 లోగా దరఖాస్తులు సమర్పించాలని కోరింది. మరిన్ని వివరాలకు డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు. వైటిడీఏ.ఇన్, లేదా 040 23400616, 9705887664 నంబర్లలో సంప్రదించాలని వైటీడీఏ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

## కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరు

టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణలో జరిగే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఆపలేరు అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి ఒక ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు. బి ఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌ను పాతరేస్తామని అనడం అవివేకం అని పేర్కొన్నారు. బిజెపి బిఆర్ఎస్ కలిసి కాంగ్రెస్ ఓటమికి కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజలంతా కలిసి బిజెపి బిఆర్ఎస్‌ను కలిపి పాతరేస్తాయని ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ భారత్‌జోడోయాత్ర, ఆరు గ్యారెంటీలు, కర్ణాటక రాష్ట్రట విజయాలు కాంగ్రెస్‌పార్టీని తెలంగాణలో విజయదిశగ నడిపిస్తాయి. బిజెపి బిఆర్ఎస్ చీకటి ఒప్పొందాలు బయటపడ్డాయి దీనితో ప్రజలు కాంగ్రెస్‌పార్టీవైపు చూస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తుండటంతో దేశంలో రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

## 2004లోనే ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ పార్టీ సంతకం

కాంగ్రెస్‌కు వారంటీ లేనిదే తెలంగాణ ఇచ్చిందా?
విద్యా హక్కు చట్టం తెచ్చింది
కాంగ్రెస్ కాదా?: ఎమ్మెల్సీ టి జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** 2004లోనే కాంగ్రెస్ రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిం దని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మంత్రి కెటిఆర్‌పై మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపి,టిఆర్ఎస్ ఇద్దరు తోడు దొంగలేనని మోడీ, కెసిఆర్ ఇద్దరూ ఒక్కటేనని అన్నారు. నీతి నియమంలేని నాయకులు, సమయానుకూలంగా ఎవరితోనైనా కలుస్తారని విమర్శించారు. యావర్‌రోడ్డును గత ఎన్నికల్లో ప్రధాన అంశం చేశారు కాని పరిష్కారం కోసం రూ.100 కోట్లు ప్రకటించలేదన్నారు.

పాలన వికేంద్రీకరణలో భాగంగా ఏ రాష్ట్రంలోనైనా జిల్లాలు ఏర్పాటు చేయడం సహజమన్నారు. ములుగు, భూపాలపల్లి, అసిఫాబాద్, నారాయణపేట్ జిల్లాలుగా ఏర్పాటు చేసినప్పుడు ఒకప్పుడు జగిత్యాల సబ్ డివిజన్లో భాగంగా ఉన్న సిరిసిల్ల కన్నా జగిత్యాల ఏ విధంగా తీసిపోయిందో మంత్రి కెటిఆర్ చెప్పాలన్నారు. కాలువలకు మోటార్లు పెట్టించామని చెప్పుకోవడం హాస్యాస్పదమని, తాటిపల్లి గ్రామానికి వెళ్లి రైతులను అడిగితే తెలుస్తుందని అన్నారు. మంత్రి కెటిఆర్ మాట మాట్లాడితే అంతూ పొంతూ ఉండదని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఒక్క గుంట భూమి సేకరించారా అని ప్రశ్నించారు. బిజెపి,టిఆర్ఎస్ రెండు ఒక్కటేనని లోకమంతా తెలుసని అన్నారు. 2018లో కేంద్రంలో బిజెపి ప్రవేశపెట్టిన ప్రతిబిల్లును సిఎం కెసిఆర్ సమర్థించారు. కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు గిరి నాగభూషణం, బండ శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి, మండలాధ్యాక్షుడు జున్ను రాజేందర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, గుంటి జగదీశ్వర్,విసిసిఎ సెట్ కన్వీనర్ చాంద్‌పాషా,జిల్లా కాంగ్రెస్ కార్మిక విభాగం అధ్యక్షులు బొల్లి శేఖర్,వేణు,మహిపాల్,నరేష్ పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌కు బిజెపి మద్దతు వ్యవహారం..

## నాపై మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నా

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** 2018లో బిజెపి, బిఆర్ఎస్‌కు మద్దతిస్తుందని తాను చెప్పినట్లు మంత్రి కెటిఆర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, ఇది అసత్యపు ప్రచారం అని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది దురుద్దేశపూరితమైందన్నారు. బుకాయించడం, దబాయించడం, అబద్ధాలు చెప్పడం కల్వకుంట్ల కుటుంబానికి, అలవాటు అన్నారు. తమ తప్పులను, ఎత్తి చూపితే కళ్ల మంటలతో బట్టగాల్చి మీదేసేలా నిందలు, దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. నకిలీ హామీలు, వెకిలి చేష్టలు, అబద్ధపు ప్రచారాలు కెసిఆర్ ఫ్యామిలీకి, బిఆర్ఎస్ నాయకులకు పరిపాటే అన్నారు. బిజెపి ఒక సిద్ధాంతానికి కట్టుబడి, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకునే పార్టీ, అంతేకానీ, బిఆర్ఎస్ అవసరాల కోసం పక్కదారి తొక్కే పార్టీ కాదన్నారు. ఎన్నికలొస్తే చాలు, ఏదో ఒక పార్టీతో లాలూచీపడటం, కేవలం స్వార్థపూరిత రాజకీయాల కోసం పొత్తుల డ్రామాలతో ఓట్ల రాజకీయం చేయడమే వాళ్ల నైజం అన్నారు. టిఆర్ఎస్–బిఆర్ఎస్ వంచన అనే పునాదిపై స్థాపించబడింది. పార్టీ విధానాలతో, సిద్ధాంతాలతో సంబంధం లేకుండా నడుచుకునే పార్టీ అన్నారు. ఎంతో మంది అమర వీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణను కుటుంబ పాలనతో కబ్జా చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి బిఆర్ఎస్ పార్టీ పొత్తులతోనే కాలం వెల్లదీస్తుందన్నారు. ప్రతి ఎన్నికల్లో వివిధ పార్టీలతో తెరచాటు ఒప్పందాలు, పొత్తులు పెట్టుకున్న బిఆర్ఎస్ పార్టీకి బిజెపి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. వారసత్వ కుటుంబ రాజకీ యాలతో సంబంధం ఉన్న ఏ పార్టీని కూడా బిజెపి ప్రోత్స హించదు, దరిచేరనివ్వదన్నారు. ఎన్నికల్లో నైతికంగా గెలిచేవారినే యోధులు అంటారు, అవకాశవాద రాజకీయాలతో గట్టేక్కే పరాన్నజీవిగా బిఆర్ఎస్ ముద్ర వేసుకుందన్నారు.

తెలంగాణ ప్రజల కోసం

## కరెంటు తీగలు పట్టుకోవడానికి సిద్ధం

లాగ్‌బుక్‌లు తీసుకొచ్చి
24 గంటలు కరెంటు సరఫరా నిరూపించాలి
భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సవాల్

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల కోసం కరెంటు తీగలు పట్టు కోవడానికి సిద్ధం ఎక్కడ కూడా 24 గంటల కరెంటు ఇవ్వడం లేదు, సబ్‌స్టేషన్ లాగ్ బుక్ పట్టుకొని కెటిఆర్ చర్చకు రావాలని భువనగిరి ఎంపి,తెలంగాణ ఎన్నికల స్టార్‌కాంపైనర్ కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు కొమ్మి శెట్టి నర్సింలు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వంగల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ ఓంకార్ గౌడ్‌లు బిఆర్ఎస్ నుంచి రాజీనామాచేసి కాంగ్రెస్‌లో హైదరాబాద్‌లో కొమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా కొమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ పథకాలు కేవలం ఆయన పార్టీలో కార్యకర్తలకు మాత్రమే వర్తింప చేస్తున్నాడని ఆరోపించారు. సోనియమ్మ చెప్పిన ఆరు గ్యారెంటీలు చిన్న పథకాలైనా ప్రజలందరికి నిత్యవసరాలు అనిఆయన అన్నారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక పథకాలు ప్రవేశపెడుతాడు ఆచరించరు అలాంటిదే గృహలక్ష్మీపథకం సొంత స్థలం ఉన్నవారికి గృహనిర్మాణంకు 3లక్షల రూపాయలు ఇస్తామని ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. 60రోజులు కష్టపడితే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఆలేరులో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తామని చెప్పారు. బీర్ల ఐలయ్య గెలుపుకు అందరు కృషిచేయాలని వచ్చే రెండు రోజుల్లో అభ్యర్థుల ప్రకటన జరిగే అవకాశం వుందని ఆయన తెలిపారు. ఆలేరు ఎమ్మెల్యే కంటే నేనే ఎక్కువ సమయం ప్రజలతో ఉన్నానని ఆయన తెలిపారు. యాదగిరి గుట్ట నుంచి ఎన్నికల ప్రచారం మొదలు పెడుతానని ఆయన ప్రకటించారు. ముఖ్యమంత్రి సచివాలయం కూల్చి వందల కోట్ల ప్రజాధనం నష్టపరిచారు. వాస్తుకులేదని



సచివాలయంకొత్తది కట్టిండు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని పథకాలు అమలు చేస్తుందని మేనిఫెస్టోలో వున్న ప్రతి పథకం అమలు చేయకపోతే రాజీనామా చేస్తామని చెప్పారు. ప్రజలారా బిఆర్ఎస్ ఇచ్చే డబ్బులకు ఆశపడకండి ఆలోచించి ఓటు వేయండి అని ఆయన కోరారు.

## బిజెపి, బిఆర్ఎస్ అవినీతిని ఆధారాలతో ఎండగట్టండి

- టిపిసిసి అధికార ప్రతినిధుల సమావేశంలో మాణిక్‌రావ్ ఠాక్రే

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ బిజెపి అవినీతిని ఆధారాలతో సహా ప్రజాక్షేత్రంలో ఎండగట్టి ప్రజాభిప్రాయం కాంగ్రెస్‌కు అనుకూలంగా మలిచే కీలక బాధ్యత టిపిసిసి అధికార ప్రతినిధులదే అని ఏఐసిసి ఇంచార్జీ మానిక్‌ఠాక్రే తెలిపారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలనుఎప్పటికప్పుడు వివరించామని ఇపుడు ఎన్నికల సమయంలో వాటిని గుర్తుచేసి ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు వివరించి కర్నాటకలో అమలు చేస్తున్న విధానం తెలుపాలని చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టో లను డిక్లరేషన్‌లను ప్రజలకు వివరించాలని కోరారు.

సామాజిక మాధ్యమాలను ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాను ప్రచార కార్యక్రమం విస్తృతంగా చేపట్టాలి అని అన్నారు. అధికార ప్రతినిధులు అప్రమత్తంగా వుండాలని నిరంతరం రాజకీయ పరిణామాలను పరిశీలించాలని కోరారు. ఈ సమావేశంలో టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, మీడియా కమిటీ చైర్మన కుసుమకుమార్, ఏఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరీ, మన్సూర్ అలీఖాన రోహన్‌గుప్తా పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ఓటు చీల్చడానికి ఎంఐఎం, బిజెపి కుట్ర

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక ఓటను చీల్చడానికి బిజెపి ఎంఐఎం కుట్రలు చేస్తున్నదని ఏఐసిసి ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ చత్తీస్‌ఘడ్,రాజస్థాన్‌లో విచారణ సంస్థలు వుసిగొల్పుతున్న మోదీ తెలంగాణలో ఎందుకు అక్రమాలు జరుగు తున్నా కేసులు పెట్టడంలేదు అని ప్రశ్నించారు.

కాళేశ్వరంలో కేసిఆర్ దోచుకున్నాడని అన్న మోదీ సిబిఐ ఇడితో విచారణ జరిపంచవచ్చుకదా అని సందేహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో డిప్యూటి సిఎంను లిక్కర్ కేసులో అరెస్టు చేసిన బిజెపి కేంద్రప్రభుత్వం కవితను ఎందుకు అరెస్టుచేయలేదు.

బిజెపితో బిఆర్ఎస్‌తో ఎంఐఎంతో కాంగ్రెస్ కొట్లాడుతుందని రాహుల్ గాంధీ ప్రకటించిన వాస్తవం ప్రజలు గుర్తించాలని కోరారు. తెలంగాణలో బిఆర్ఎస్ ఎంఐఎం బిజెపి ఒకే జట్టుగా కాంగ్రెస్‌పై రాజకీయ పోరాటం చేస్తున్నాయని అన్నారు.

## ఓటరు లిస్టులో తప్పులు ఉంటే సరిచూసుకోండి: రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** హైదరాబాద్ జిల్లా పరిధిలో ఓటరు లిస్టులో తప్పు ఒప్పులు ఉంటే సరిచూసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ ప్రటకించారు. రెండవ స్పెషల్ సమ్మరి రివిజన్‌ను ప్రచురించినట్లు తెలిపారు. జిల్లా పరిధిలోని 15 నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఈ లిస్టులను ప్రకటించారు. లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఫాం.6, ఫాం.7, ఫాం.8లో తెలుపాలన్నారు. నామినేషన్‌ల చివరి తేది వరకు అభ్యంతరాలను పరిశీలించనున్నట్లు వెల్లడించారు.

## అర్చకులు, పురోహితులను తక్షణమే ఆదుకోవాలి

భాగ్యనగర అర్చక పురోహిత సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దేవాలయాలలో పనిచేస్తూ దుర్భర జీవనం గడుపుతున్న అర్చకులు, పురోహితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భాగ్యనగర అర్చక పురోహిత సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు బుధవారం భాగ్యనగర అర్చక పురోహిత సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గట్టు శ్రీనివాసాచార్యులు, గౌరవ అధ్యక్షుడు భాస్కరబట్ల రామశర్మ విడుదల చేసిన ప్రకటనలో తెలంగాణ ప్రభుత్వం అర్చకులు, ఆలయ ఉద్యోగులకు పే స్కేల్‌ను విజయవంతంగా అమలు చేస్తున్నదనీ, కానీ, ఆలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న అర్చకులు, ఉద్యోగులకు ప్రతీ నెలా సరైన తేదీన వేతనాలు అందక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని చెప్పారు. కొందరికి లోన్లు ఉండి వాటిని కట్టలేకపోతున్నారనీ, మరికొందరు లోన్లకు వెళ్లిన సమయంలో ప్రతీ నెలా సరైన తేదీన జీతాలు రాని కారణంగా లోను ఇవ్వడం ఇవ్వడం కుదరదని బ్యాంకర్లు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నం.577 ప్రకారం...రాష్ట్రంలో ఉన్న 5620 మంది అర్చక ఉద్యోగులకు కేవలం 3 వేల మంది అర్చక ఉద్యోగులకు మాత్రమే లభించిందని పేర్కొన్నారు. మిగతా వారందరికి సైతం గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇప్పించాలనీ, వారసత్వ నిబంధనల జీవో అమలు చేయడం ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అనువంశిక అర్చక సమస్యలు పరిష్కారం అవుతాయని అభిప్రాయపడ్డారు. వంశపరంపరాగత అర్చకుల పద్ధతులను తెలంగాణలో ముతవల్లి అనబడే వ్యవస్థలను ప్రభుత్వం నిలిపివేస్తే సంప్రదాయ దేవాలయాలు, గ్రామీణ దేవాలయాలు మూతపడతాయని 1996లో ఎంవీ సౌందరరాజన్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు సానుకూలంగా స్పందించిన విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం గమనించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు అనువంశిక అర్చకుల వారసత్వం, సర్వీస్ రూల్స్ ఇంకా అమలు కాలేదనీ, కానీ, ఆంధ్రప్రదేశ్‌కు 2019 నుంచే జీవో ఎం.439 ద్వారా అమల్లోకి వచ్చాయని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి గుడిలో పనిచేసి 65 ఏళ్లు దాటిన పెన్షన్ రాని పూజారులకు రూ.15 లక్షలు ఇవ్వాలనీ, లేనిపక్షంలో అర్యక సంక్షేమ నిధి నుంచి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా శ్రీనివాసాచార్యులు, రామశర్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ మోడల్ అంటే అవినీతి తప్ప మరేంలేదు

- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ మోడల్ అంటే అవినీతి మోడల్ అని అంతకు మించి ఏమీ లేదని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ ప్రధాని మోడిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే నాలుకను మడతపెట్టి కుట్టేస్తామన్నారు. బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్న మాటలను ఖండిస్తున్నామన్నారు. రూ.9లక్షల కోట్ల రూపాయయలను తెలంగాణ అభివృద్ధి కోసం మోడి కేటాయించారన్నారు. అది మీకు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. కెసిఆర్ అంటే కల్వకుంట్ల చీటర్‌రావు,కెటిఆర్ కంత్రి తారక్‌రామారావు అన్నారు. టిహెచ్ఆర్ అంటే తన్నీర్ అర్యాష్‌మెంట్‌రావు అన్నారు. వీరంతా అడ్డగోలుగా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. తెలంగాణ వచ్చింది కల్వకుంట్ల కుటుంబం కోసం అన్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. అబద్ధం తప్ప నిజం చెప్పని కెసిఆర్ కుటుంబ సభ్యులు, వారి బంధువులు అన్నారు. వాస్తవాలను ప్రజల ముందుకు మోడి తెచ్చారన్నారు. తెలంగాణ మోడల్ అంటే అవినీతి మోడల్ అంతకు మించి ఏమీలేదన్నారు. మోడి మాటలు భరించలేక అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు. పిచ్చికుక్కల మిమ్మల్ని కరిచాయన్నారు. ఎన్నికల షెడ్యూ వచ్చే వరకు దళిత బంధు, బిసి బంధు త్వరగా పూర్తిచేయాలన్నారు. లబ్దిదారుల లిస్ట్ తీసుకోండి, ఆ లోపు ఎన్నికల షెడ్యూల్ వస్తుందని మంత్రి చెప్పడలో పథకాల అమలులో వారి చిత్తశుద్ధి ఎంటో అర్థమవుతుందన్నారు.

తెలంగాణ మీ అబ్బజాగీరా? ప్రధాని ఎక్కడికైనా వెళ్తారు. తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదన్నారు. ఏ పార్టీలో ఉన్న పాలమూరు ప్రజల కోసం పనిచేశాం అన్నారు. పాలమూరు–రంగారెడ్డి డిజైన్లు మార్చి అడ్డగోలుగా లక్షల కోట్లు అంచనాలు పెంచారన్నారు. కేంద్రానికి ప్రాజెక్టు వివరాలు చెప్పకుండా ఇక్కడ వగల ఏడుపులు ఏడుస్తున్నారన్నారు. ఓట్ల కోసం కెసిఆర్ భూములు అమ్మకానికి పెడుతునా్రన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో కర్ణాటక ప్రజలకు మోసం చేశారన్నారు. కాంగ్రెస్–బిఆర్ఎస్ ఒక్కటే అన్నారు. రేవంత్‌రెడ్డి



బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

ఓటుకు నోటు కేసును పక్కన పెట్టారు. బిఆర్ఎస్–కాంగ్రెస్–ఎంఐఎం పార్టీలదన్నారు. పెవికాల్ బంధం మాది కాదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రజలను మోసం చేస్తేనే గెలుస్తామని చెబుతున్నారు. నరేంద్రమోడి పర్యటనతో ప్రత్యర్థి పార్టీల నేతలకు ముచ్చెమటలు పడుతున్నాయన్నారు. లోపాయికారి ఒప్పందంతోనే బిఆర్ఎస్ కాంగ్రెస్ పనిచేన్నాయన్నారు.

# నీరజ్‌కు స్వర్ణం

## 80కి చేరిన భారత్ పతకాల సంఖ్య



**హాంగ్జౌ:** ఏసియన్ గేమ్స్ 2023లో భారత్ ఖాతాలో మరో స్వర్ణం చేరింది. జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా గోల్డ్ మెడల్ సాధించాడు. ఇదే ఈవెంట్‌లో కిషోర్ జెనా రజత పతకం నెగ్గాడు. గత ఏషియన్ గేమ్స్‌లో ఇదే ఈవెంట్‌లో స్వర్ణం సాధించిన నీరజ్ ఈసారి జావెలిన్‌ను 88.88 మీటర్లు విసిరి స్వర్ణాన్ని నిలబెట్టుకున్నాడు. ఈ ఈవెంట్‌లో రజతం సాధించిన కిషోర్ 87.54 మీటర్లు జావెలిన్‌ను విసిరి, నీరజ్‌కు గట్టి పోటీ ఇచ్చాడు.

ఈ ప్రదర్శనతో నీరజ్, కిషోర్ ఇద్దరు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. కాగా, జావెలిన్ త్రోలో రెండు పతకాలతో భారత్ పతకాల సంఖ్య 80కి చేరింది. పతకాల పట్టికలో భారత్ నాలుగో స్థానంలో కొనసాగుతుండగా చైనా 312 పతకాలతో అగ్రస్థానంలో దూసుకుపోతుంది. జపాన్ 144 మెడల్స్‌తో రెండో స్థానంలో, రిపబ్లిక్ ఆఫ్ కొరియా 145 పతకాలతో మూడో స్థానంలో ఉన్నాయి.




# నేటి నుంచి ప్రపంచకప్ సమరం

**12 యేళ్ల తర్వాత ఆతిథ్యం ఇస్తున్న ఇండియా**

**నేడు గుజరాత్ నరేంద్రమోడీ స్టేడియంలో తొలిమ్యాచ్**

**మొదటిమ్యాచ్‌లో తలపడనున్న ఇంగ్లాండ్ -న్యూజిలాండ్ జట్లు**

**అక్టోబర్ 8న ఆస్ట్రేలియాతో భారత్ తొలిమ్యాచ్**

**14న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో ఢీ**

**హైదరాబాద్, అక్టోబరు 4,ప్రభాతవార్త:** ఐసిసి వన్డేప్రపంచ కప్ సమరానికి రంగం సిద్ధమవుతుంది. ఇప్పటికే టీంఇండియా మ్యాచ్‌లకు సంబంధించి షెడ్యూల్ రిలీజ్ అయ్యింది. భారత్ వేదికగా ఆక్టోబర్ -నవంబర్ నెలలో వరల్డ్‌కప్ జరగనుంది. మెయిన్ మ్యాచ్‌లకు ముందు క్యాలిఫయర్ మ్యాచ్‌లు జరగనున్నాయి. తొలిమ్యాచ్ గురువారం గుజరాత్ నరేంద్రమోదీ స్టేడియం వేదికగా ఇంగ్లాండ్ -న్యూజిలాండ్‌ల మధ్య జరగనుంది. అక్టోబర్ 8న చెన్నైలో భారత్ -ఆస్ట్రేలియా మధ్య మొదటి మ్యాచ్ జరగనుంది. 12ఏళ్ల తర్వాత ఇండియా ఆతిథ్యమిస్తున్న ఈమెగా టోర్నిలో కొన్ని వరల్డ్ రికార్డులు బ్రేకయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈటోర్నిలో ఫేవరెట్స్‌లలో ఒకటిగా ఇండియా బరిలోకి దిగుతుంది. అయితే రోహిత్ శర్మ సారథ్యంలోని భారతజట్టు మూడోసారి ప్రపంచ కప్ గెలవడంపై ఆశలు పెట్టుకుంది. నిజానికి గత 10ఏళ్లలో భారత జట్టు ఒక్కో ఐసిసి టోర్నిని కూడా గెలవలేకపోయింది. ఈపరంపరకు స్వస్తి పలకాలని ఇప్పుడుభావిస్తుంది. ఐసిసి వరల్డ్ వన్డే ర్యాంకింగ్‌లో భారత జట్టు ప్రస్తుతం టాప్ ప్లేసులో ఉంది. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేమ్యాచ్‌ల సిరీలో భారత్ 2-1తేడాతో విజయం సాదించింది. కాగా ప్రపంచ కప్ క్వాలిఫయర్స్‌లో మొత్తం 10జట్లు పాల్గొంటాయి. టాప్2లో నిలిచిన జట్లు ప్రపంచకప్‌కు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. మొత్తం 48 మ్యాచ్‌లు 10వేదికల్లో జరగనున్నాయి. చెన్నై, ఢిల్లీ, అహ్మదాబాద్, పుణే, ధర్మశాల, లక్నో, ముంబై, కోల్‌కత, బెంగళూరు, హైదరాబాద్‌లలో భారత్ తమ మ్యాచ్‌లు అడనుంది.

**వరల్డ్‌కప్‌లో టీమిండియా షెడ్యూల్ ఇదే ..**

వరల్డ్‌కప్‌లో భారత్ ఆడే మ్యాచ్‌ల విషయానికి వస్తే రోహిత్ సేన అక్టోబర్ 8న చెన్నై వేదికగా అసీస్‌తో తలపడనుంది.ఆ తర్వాత అక్టోబర్ 11న ఆఫ్ఘనిస్తాన్‌తో (న్యూఢిల్లీ) తమ రెండో మ్యాచ్ అడుతుంది. దీని తర్వాత అక్టోబర్ 14న చిరకాల ప్రత్యర్థి పాక్‌ను ఢీకొట్టనుంది. అహ్మదాబాద్ వేదికగా ఈమ్యాచ్ జరగనుంది. అలాగే అక్టోబర్ 19న పూణేలో బంగ్లాదేశ్‌తో..అక్టోబర్ 22న ధర్మశాలలో న్యూజిలాండ్‌తో..అక్టోబర్ 29న లక్నోలో ఇంగ్లాండ్‌తో ..నవంబర్ 2న ముంబైలో శ్రీలంకతో ..నవంబర్ 5న కోల్‌కతాలో సౌతాఫ్రికాతో ..నవంబర్ 12న బెంగళూరులో నెదర్లాండ్‌తో మ్యాచ్‌లు ఆడుతుంది. లీగ్ దశలో భారత్ ఆడబోయే మ్యాచ్‌లలో 5మ్యాచ్‌లు ఆదివారం జరగనుండగా మిగతావి వివిధ వారాల్లో జరగనున్నాయి.

**వరల్డ్‌కప్‌కు భారత జట్టు..**

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్, హార్థిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, మొహమ్మద్ షమీ ,మొహమ్మద్ సిరాజ్.



# భారత్ ఖాతాలో 18వ స్వర్ణం, ఆల్‌టైమ్ రికార్డు

**హాంగ్జౌ:** ఏషియన్ గేమ్స్ 2023 పతకాల వేటలో భారత్ దూసుకుపోతుంది. జావెలిన్ త్రోలో నీరజ్‌చోప్రా స్వర్ణం సాధించిన నిమిషాల వ్యవధిలోనే భారత పురుషుల రిలే టీమ్ 4,400 మీటర్ల రేసులో గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంది. ఈ రేసును భారత అథ్లెట్లు 3:01:.58 సమయంలో పూర్తి చేశారు. ఈ పతకంతో భారత్ పతకాల సంఖ్య 81కి చేరింది. ఇవాళ ఉదయమే పతకాల సంఖ్య విషయంలో గత రికార్డును అధిగమించిన భారత్, నీరజ్, పురుషుల రిలే టీమ్ స్వర్ణాలతో ఏసియన్ గేమ్స్ ఆల్‌టైమ్ రికార్డును నెలకొల్పింది. ఈ క్రీడల్లో స్వర్ణాల విషయంలో భారత్ గత రికార్డు 16గా ఉండింది. 2018 జకార్తా క్రీడల్లో భారత్‌అత్యధికంగా 16 పతకాలు సాధించింది. తాజా క్రీడల్లో భారత్ స్వర్ణాల విషయంలో ఆల్‌టైమ్ రికార్డు సాధించింది. ప్రస్తుత క్రీడల్లో భారత్ ఇదే జోరును కొనసాగిస్తే 100కు పైగా పతకాలు సాధించడం ఖాయంగా కనిపిస్తుంది. ఇదిలా ఉంటే, మెన్స్ రిలే టీమ్ స్వర్ణంతో భారత్ పతకాల సంఖ్యను 81కి పెంచుకుని, పతకాల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతుండగా, చైనా 316 పతకాలతో అగ్రస్థానంలో దూసుకుపోతుంది. జపాన్ 147 మెడల్స్‌తో రెండో స్థానంలో, రిపబ్లిక్ ఆఫ్ కొరియా 148 పతకాలతో మూడో స్థానంలో ఉన్నాయి.

## వాణిజ్యం

# డీమార్ట్ నికర లాభం రూ.12,308 కోట్లు


**ముంబై, అక్టోబరు 4:** ప్రముఖ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్, బిలియనీర్ రాధాకిషన్ దమానీ కంపెనీ భారీ లాభాలను నమోదు చేసింది. డీమార్ట్ పేరుతో దుకాణాలను నడుపుతున్న అవెన్యూ సూపర్‌మార్ట్స్ తన రెండవ త్రైమాసిక ఫలితాలతో ఇన్వెస్టర్లను సంతోషంలోకి నెట్టింది. సెప్టెంబరుతో ముగిసిన రెండవ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 18.51 శాతం పెరిగి రూ.12,307.72 కోట్లకు చేరుకుంది. యేడాది క్రితం జులై-సెప్టెంబరు త్రైమాసికంలో కంపెనీ ఆదాయం కేవలం రూ.10,384.66 కోట్లుగా ఉంది. పాజిటివ్ ఆదాయాల నేపథ్యంలో ఎన్‌ఎస్‌ఇలో 2 శాతం మేర లాభపడి రూ.3,800 రేటు వద్ద ట్రేడింగ్ కొనసాగిస్తోంది. డీమార్ట్ అధినేత రాధాకిషన్ దమానీ ప్రస్తుతం ప్రపంచంలోని టాప్-100 మంది కుబేరుల్లో ఒకరుగా కొనసాగుతున్నారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం దమానీ విలువ 17.4బిలియన్ డాలర్లుగా ఉంది. ప్రస్తుతం ఆయన 97వ అత్యంత సంపన్నుడిగా కొనసాగుతున్నారు. ఆయన నేతృత్వంలోని రిటైల్




దుకాణాల చైన్ దేశవ్యాప్తంగా 336 స్టోర్లను నిర్వహిస్తోంది. ప్రస్తుతం కంపెనీకి మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఎన్‌సిఆర్, తమిళనాడు, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో తన స్టోర్లను నిర్వహిస్తోంది. ప్రస్తుతం డీమార్ట్ షేర్లకు సిటీ బ్యాంకు సెల్ రేటింగ్ ఇచ్చింది. దీని కోసం టార్గెట్ ధరను రూ.3,060గా నిర్ణయించింది. పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఉందని బ్రోకరేజ్ వెల్లడించింది. ప్రతి చదరపు అడుగులు ఆదాయం నాసిరకం ఉత్పత్తి మిక్స్ ద్వారా ప్రభావితమవుతుందని భావిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుత త్రైమాసికంలో చిన్న పట్టణాల్లో 9 స్టోర్లను తెరిచింది. ఆదాయాల చుట్టూ ఉన్న రిస్క్ కారణంగా ప్రస్తుత వాల్యుయేషన్‌పై జాగ్రత్తగా ఉంటున్నట్లు వెల్లడించింది.

# మెటాలో మళ్లీ ఉద్యోగాల కోత!

**వాషింగ్టన్, అక్టోబరు 4:** ఐటి రంగంలో లేఆఫ్స్ పర్వానికి ఇంకా తెరపడే అవకాశాలు కనిపించడం లేదు. ముఖ్యంగా ప్రముఖ సోషల్ మీడియా సంస్థలు వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ మాతృసంస్థ మెటాలో మరోసారి ఉద్యోగాల కోత వార్త కలకలం రేపుతోంది. త్వరలోనే మరింత మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు తాజా నివేదికల ద్వారా తెలుస్తోంది. ముఖ్యంగా ఈ విడత తొలగింపుల్లో కంపెనీలోని చిప్ డెవలప్‌మెంట్ టీమ్‌పై ప్రభావం చూపుతుంది. గత నవంబర్ నుంచి 21వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించిన మెటా, ఈ సారి తన మెటావెర్స్ డివిజన్ నుంచి ఎంప్లాయిస్‌పై వేటు వేయనుంది. దీంతో ఆగ్మెంటెడ్, వర్చువల్ రియాలిటీ ఉత్పత్తుల సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ప్రభావితం చేయవచ్చు. ఒక నివేదిక




ప్రకారం, ఫేస్‌బుక్ ఎజైల్ సిలికాన్ టీమ్ లేదా ఫాస్ట్ టీంలో ఉద్యోగులను సాగనంపాలని భావిస్తోంది. కంపెనీ ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా బాధిత ఉద్యోగులకు సమాచారం అందిందనీ, దాదాపు 600 మంది ఉద్యోగుల తొలగింపుల ప్రక్రియ ఉంటుందని భావిస్తున్నారు. అయితే తొలగింపులపై మెటా ఎటువంటి అధికారిక ధృవీకరణ లేదు. కృతియ మేధస్సు పనిపై దృష్టికేంద్రీకరించిన మెటాలోని మరొక చిప్-మేకింగ్ యూనిట్ కష్టాల్లోపడింది. ఆ ప్రయత్నాలకు బాధ్యత వహించిన ఎగ్జిక్యూటివ్ ఇటీవల రాజీనామా చేశారు. కాగా మెటా ప్రస్తుతం క్వెస్ట్ వంటి మిశ్రమ రియాలిటీ హెడ్‌సెట్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ పరికరాలు ఏఐ వర్చువల్ అసిస్టెంట్ ద్వారా విడియోను ప్రసారం చేయగలవు మరియు ధరించిన వారితో కమ్యూనికేట్ చేయగలవని కంపెనీ తెలిపింది. కంపెనీ సాధారణ కళ్లద్దాలను పోలి ఉండే సరళమైన డిజైన్‌తో సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఎఆర్ గ్లాసెస్, స్మార్ట్‌వాచ్‌లపై పనిచేస్తోంది. గ్లోబల్ ఆర్థిక మాంద్య పరిస్థితులు, ఆదాయాల క్షీణత నేపథ్యంలో ఐటి సహా చాలా కంపెనీలు ఖర్చులను తగ్గించుకునే పనిలో పడ్డాయి.

# చక్కెర ధరలు పైపైకి!

**ముంబై, అక్టోబరు 4:** ఈ యేడాది ప్రజలకు నిత్యావసర సరుకులు ఒకదాని తర్వాత మరొకటి షాక్ ఇస్తోంది. ధరలు గరిష్టాలకు చేరుకుంటున్న వేళ కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగి ఎగుమతులపై ఆంక్షలు విధిస్తోంది. ఇప్పటికే బియ్యం, కూరగాయలు, టమాటా, పప్పు దినుసులు, జీలకర్ర, ఉల్లిపాయలు, వంటనూనెలు అంటూ వంటింటి సామాను ధరలు పైపైకి పోతున్నాయి. ఇప్పుడు పంచదార ధరలు కూడా చేదెక్కుతున్నాయి. ప్రస్తుత సీజన్‌లో చక్కెర ఉత్పత్తి తగ్గడంతో ధరలు భారీగానే ఉంటాయని అంచనా. ఇదే క్రమంలో అంతర్జాతీయ మార్కెట్‌లో చక్కెర ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో భారత్ తన చక్కెర ఎగుమతులను పెంచే



అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. దేశంలో చక్కెర ధరలను నియంత్రించడానికి ప్రభుత్వానికి మిగిలి ఉన్న ఏకైక సమర్థవంతమైన పరిష్కారం ఎగుమతులను తగ్గించడమేనని ప్రభుత్వానికి మిగిలి ఉన్న ఏకైక సమర్థవంతమైన పరిష్కారం ఎగుమతులను తగ్గించడమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఏప్రిల్-జులై మధ్య దేశీయ చక్కెర ధర కిలోకు రూ.36గా ఉండేదని ఇక్రా నివేదిక వెల్లడించింది. ఈ క్రమంలో పెరుగుతున్న డిమాండ్ కారణంగా చక్కెర ధరల్లో పెరుగుదల ఆగస్టు, సెప్టెంబరులో కనిపించింది. రానున్న రోజుల్లో ఇది మరింతగా పెరుగుతుందని ఇక్రా వెల్లడించింది. సెప్టెంబరు 15, 2023 వరకు దేశీయ చక్కెర ఉత్పత్తి దాదాపు 32.76మిలియన్ టన్నులుగా ఉంది. ఇది గత చక్కెర సీజన్ కంటే తక్కువ. మహారాష్ట్ర అసమాన వర్షపాతం కారణంగా చెరకు ఉత్పత్తి తగ్గడం ఉత్పత్తి తగ్గడానికి అసలు కారణం. దీంతో సగటు కిలో చక్కెర ధర రూ.35.6గాఉంది. ఈ క్రమంలో చక్కెర ధరలు వేగంగా పెరగకుండా ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని నిపుణులు చెబుతున్నారు. అందుకే గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ప్రభుత్వం ఎగుమతులను నియంత్రించడం ప్రారంభించింది.

# ఇన్వెస్టర్లను నిరాశపరిచిన లిస్టింగ్

**ముంబై, అక్టోబరు 4:** అప్‌డేటర్ సర్వీసెస్ ఐపిఒ బుధవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇది నిరాశాజనకమైన లిస్టింగ్ నమోదుచేసింది. బిఎస్‌ఇలో స్టాక్ డిస్కౌంట్ ధర రూ.299.90 వద్ద జాబితా చేయబడింది. అలాగే లిస్టింగ్ తర్వాత చాలా మంది ఇన్వెస్టర్లు షేర్లను విక్రయించేందుకు ఎగబడ్డారు. దీని కారణంగా ఇంట్రాడే ట్రేడింగ్‌సమయంలో స్టాక్ 5శాతం పడిపోయి రూ.285 వద్దకు పడిపోయింది. ఐపిఒ కోసం స్టాక్ ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.80 నుంచి రూ.300గా నిర్ణయించిన విషయం విదితమే. తాజా ఐపిఒ ద్వారా అప్‌డేటర్ సర్వీసెస్ మార్కెట్ల నుంచి రూ.640 కోట్లను సమీకరించింది. దీని కోసం 1.33 కోట్ల తాజా ఈక్విటీ షేర్లను సెప్టెంబరు 25-27 మధ్య కాలంలో కంపెనీ విక్రయించింది. ఈ క్రమంలో ఒక్కో లాట్‌లో 50 షేర్లు చొప్పున విక్రయించింది. అంటే ఒక్క లాట్ కొనాలనుకున్న ఇన్వెస్టర్లు కనీసం రూ.15వేల పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. అప్‌డేటర్ సర్వీసెస్ ఐపిఒ చివరి రోజున 2.96 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. రిటైల్ విభాగంలో 1.45 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్ కొనుగోలుదారుల విభాగంలో 4.50 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషన్ ఇన్వెస్టర్ల విభాగంలో 0.89రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. అలాగే ఐపిఒ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.288 కోట్లను సమీకరించింది. దేశంలోని ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ మార్కెట్‌లో రెండవ అతిపెద్ద ప్లేయర్‌గా కొనసాగుతోంది.




# ఆదిత్య పూరికి డెలాయిట్‌లో కీలక పదవి

**ముంబై, అక్టోబరు 4:** ప్రముఖ బ్యాంకర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మాజీ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ ఆదిత్య పూరికి ప్రముఖ ప్రొఫెషనల్ సర్వీసెస్ నెట్‌వర్క్ డెలాయిట్ కీలక పదవి ఇచ్చింది. కంపెనీ సీనియర్ సలహాదారుగా నియమించినట్లు ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా అగ్రశ్రేణి బిజినెస్ లీడర్లలో ఒకరిగా పేరుపొందిన ఆదిత్య పూరి 1994లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిఇఒగా నియమితులయ్యారు. సంస్థలో 26 సంవత్సరాల పాటు సేవలందించారు. 2020లో పదవీ విరమణ చేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రొఫెషనల్ సర్వీసెస్ సంస్థ అయిన డెలాయిట్‌లో చేరినందుకు సంతోషిస్తున్నానని ఆదిత్య పూరి పేర్కొన్నారు. విశేష అనుభవం, దూరదృష్టి గల ఆదిత్యపూరి నియామకంపై డెలాయిట్ సౌత్ ఏసియా సిఇఒ రోమల్ శెట్టి సంతోషం వ్యక్తం చేశారు. అంతకుముందు జూన్‌లో భారతి



ఎయిర్‌టెల్, సాఫ్ట్ బ్యాంకు ఇండియా మాజీ సిఇఒ మనోజ్ కోహ్లీని సీనియర్ సలహాదారుగా డెలాయిట్ నియమించుకుంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. ఏ దశలోనూ మార్కెట్లకు కొనుగోళ్ల అండ లభించలేదు. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు విక్రయాలు, బలహీన రూపాయి, అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు, కీలక స్టాక్స్‌లో అమ్మకాలు మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. మిడ్, స్మాల్ క్యాప్స్‌లోనూ అమ్మకాలు వెల్లువెత్తడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఉదయం సెన్సెక్స్ 65,330.65 వద్ద నష్టాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 64,878,77వద్ద కనిష్టానికిచేరింది. చివరికి సెన్సెక్స్ 286.06 పాయింట్లు క్షీణించి 65,226.04 వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 92.65పాయింట్లు క్షీణించి 19,436.10




పాయింట్ల వద్ద నిలిచింది. నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హిందుస్థాన్‌యూనిలీవర్, ఇన్ఫోసిస్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, భారతీఎయిర్‌టెల్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, టాటాస్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, జెఎస్ డబ్ల్యూ స్టీల్, మారుతి సుజుకి, ఎల్అండ్‌టి, సన్‌ఫార్మా, బజాజ్‌ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# కాగ్నిజెంట్ నిర్ణయంతో విప్రో షాక్..

**ముంబై, అక్టోబరు 4:** ప్రస్తుతంవిప్రోలో జరుగుతున్న పరిణామాలు భారత ఐటి రంగంలో చర్చనీయాంశంగా మారింది. అగ్ర నాయక స్థానాలు వరుసగా ఖాళీ కావడం, వారికే ఇతర కంపెనీలు గ్యాలం వేయడంపై డిస్కషన్స్ నడుస్తున్నాయి. రెండు దశాబ్దాలకు పైగా విప్రోను ముందుకు తీసుకెళ్లడంలో అనేక స్థాయిల్లో ఇటీవల రాజీనామా చేసిన సీనియర్ అధికారి జతిన్ దలాల్ పని చేశారు. అయితే సడన్‌గా తాను కంపెనీని వీడాలనుకుంటు న్నట్లు ఆయన చేసిన ప్రకటన బాంబు పేల్చింది. ప్రత్యర్థి టెక్ కంపెనీ కాగ్నిజెంట్‌లో చేరిక అటు




విప్రో యాజమాన్యంతో పాటు తోటి ఉద్యోగులను కూడా షాక్‌కి గురి చేసింది. అలాగే కాగ్నిజెంట్ జతిన్ దలాల్ కోసం యుఎస్‌లో నాన్-వర్కింగ్ వీసాను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న టెక్ దిగ్గజం కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ తన కొత్త చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా జతిన్ దలాల్‌ను ప్రకటించడం బ్రేకింగ్ న్యూస్ అయింది. ఇక్కడ అన్నింటి కంటే ముఖ్యంగా గమనించాల్సిన విషం ఆయనకు చెల్లిస్తున్న జీతంగురించి. అవును దలాల్ కొత్త కంపెనీలో తన పాత వేతనం కంటే దాదాపు 5రెట్లు అధిక వేతనాన్ని పొందుతున్నట్లు బయటకు రావడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిపోయింది. కాగ్నిజెంట్‌లో చేరిన జతిన్ దలాల్ వార్షిక మూల వేతనంగా 7,50,000 డాలర్లను పొందుతారు. ఇది విప్రో గతంలో అందించిన జీతం కంటే రెండింతలు ఎక్కువ. అలాగే దలాల్ వార్షిక ప్రాతిపదికన దాదాపు 52,00,000 డాలర్లు సంపాదించడానికి సిద్ధంగా ఉన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14